Pubilshed from Kadapa

PRGI NO : APTEL/25/A1220

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




కడప KADAPA | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 53 Issue No : 53 | గురువారం Thursday | డిసెంబర్ 18, 2025 18 December 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

# ప్రజలకు భయపడాలి..

## విమర్శలు చేస్తే భయపడం..



- ప్రజలకు వాస్తవాలు చెబుతాం
- పీపీపీ విధానంలోనే ప్రభుత్వ వైద్య కళాశాలలు నిర్మిస్తున్నాం
- ప్రభుత్వమే నిబంధనలు పెడుతుంది
- ప్రభుత్వమే నిర్దేశిస్తుంది
- పీపీపీ పద్ధతిన రోడ్ల నిర్మాణం చేపడితే ప్రైవేట్ రోడ్లు అవుతాయా?
- 5వ కలెక్టర్ల కాన్ఫరెన్సులో సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : భయమనేది దేనికి ఉండాలో దానికే ఉండాలని తప్పుచేస్తే ప్రజల్లో చులకన అవుతామో అన్న భయం ఉండాలి కానీ ఏదో ఒక రాజకీయ పార్టీ విమర్శలు చేస్తే రాష్ట్ర పునఃనిర్మాణంలో పురోగతి సాధించలేమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు పీపీపీ పద్దతిన నిర్మిస్తున్న మెడికల్ కాలేజీలపై జరుగుతున్న దుష్ప్రచారంపై సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టత ఇచ్చారు. పీపీపీ పద్దతిలో మెడికల్ కాలేజీలను నిర్మిస్తున్నా... అవి ప్రభుత్వ కాలేజీల పేరుతోనే నడుస్తాయని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. బుధవారం 5వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు మెడికల్ కాలేజీల నిర్మాణంపై స్పందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."పీపీపీ ద్వారా మెరుగ్గా సేవలు అందుతాయి. వైద్య కళాశాలలు ప్రైవేటు పరం చేసేశారని కొందరు మాట్లాడుతున్నారు.

2 పేజీలో..



వెనిజులాలోకి ప్రవేశించే చమురు ట్యాంకర్లను

## అడ్డుకుంటాం

### అమెరికా అధ్యక్షుడు ట్రంప్

వాషింగ్టన్ : వెనిజులాపై మరిన్ని ఆంక్షలను విధించేందుకు అమెరికా సిద్ధమైంది. వెనిజులాలోకి ప్రవేశించే 'అనుమతించబడిన అన్ని చమురు ట్యాంకర్ల'ను అడ్డుకుంటామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు.

2 పేజీలో..




10 స్కూళ్లకు

## బాంబు బెదిరింపులు

అహ్మదాబాద్ : గుజరాత్ రాజధాని అహ్మదాబాద్ నగరంలో పది పాఠశాలలకు బుధవారం బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. ఈరోజు మధ్యాహ్నం 1.11 సమయంలో స్కూళ్లను బాంబులతో పేల్చేస్తామని ఈరోజు ఉదయం 8.35 గంటల సమయంలో ఈ బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. దీంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. పాఠశాలల్ని క్షుణంగా తనిఖీ చేయగా.. ఎలాంటి బాంబులు లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

వివరాలు 2లో..



ప్రధాని నరేంద్ర మోదీకి అరుదైన

## గౌరవతం

### ఇథియోపియా దేశ అత్యున్నత పురస్కారం ప్రదానం

న్యూఢిల్లీ : భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఇథియోపియా దేశ అత్యున్నత పురస్కారం వరించింది. అదిస్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్‌లో మంగళవారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆ దేశ ప్రధాని డాక్టర్ అబి అహ్మద్ అలీ.. 'ది గ్రేట్ ఆనర్ ఆఫ్ నిషాన్ ఆఫ్ ఇథియోపియా' అవార్డుతో మోదీని సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ స్పందిస్తూ..

2 పేజీలో..

# అన్ని ఫైళ్లూ.. ఇక ఈ-ఫైళ్లే

- ఫిజికల్ ఫైళ్లకు స్వస్తి పలకండి
- అన్ని సేవలూ ఆన్‌లైన్‌లోనే అందించాలి
- మొదటి ప్రాధాన్యం మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్‌కే
- మనమిత్రపై ప్రజల్లో అవగాహన పెంచండి
- సర్టిఫికెట్ల ఫిజకల్ వెరిఫికేషన్ కూడా అవసరం లేదు
- బ్లాక్ చైన్ టెక్నాలజీతో డిజీ వెరిఫై చేసేయొచ్చు
- కలెక్టర్లకు ఐటీ, ఆర్టీజీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని సూచన



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : జిల్లాల్లోని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలోనూ ఇకపై ప్రతి ఫైలు కూడా ఈ-ఫైలుగానే నిర్వహించాలని, జనవరి 15వ తేదీ తర్వాత ప్రజలకు అన్ని సేవలు ఆన్ లైన్‌లోనే అందించనున్నామని ఈ దిశగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఐటీ, రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని సూచించారు. ఈ-ఆఫీసు, ఆర్టీజీ కార్యకలాపాలపైన ఆయన జిల్లా కలెక్టర్ల సదస్సులో పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేశారు. ప్రభుత్వంలో దాదాపుగా అన్ని ఫైళ్లు ఈ-ఫైలు రూపంలోనే నిర్వహిస్తున్నారని అయితే జిల్లాలో ఇప్పటికీ కొన్ని కార్యాలయాల్లో కొంతమంది ఫిజికల్ ఫైళ్లు నడుపుతున్నారని తెలిపారు.

2 పేజీలో..



హైదరాబాద్‌కు చేరుకున్న రాష్ట్రపతి

## ద్రౌపది ముర్ము

ప్రజాభూమి ప్రతినిధి, తెలంగాణ : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం హైదరాబాద్ కు చేరుకున్నారు. హకీంపేటలోని ఎయిర్‌ఫోర్స్ శిక్షణ కేంద్రానికి ప్రత్యేక విమానం ద్వారా చేరుకున్న ఆమెకు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క తదితరులు స్వాగతం పలికారు.

వివరాలు 2లో..



# మోడీ, అమిత్ షా రాజీనామా చేయాలి

### - ఖర్గే డిమాండ్

న్యూఢిల్లీ : నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా రాహుల్ గాంధీలపై ఇడి ఛార్జిషీటు దాఖలు చేసింది. ఈ ఛార్జిషీటును మంగళవారం ఢిల్లీ కోర్టు స్వీకరించడానికి నిరాకరించింది. ఈ విషయంపై కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే బిజెపిని తీవ్రంగా విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడీని, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాని తమ పదవులకు రాజీనామా చేయాలని బుధవారం ఆయన డిమాండ్ చేశారు. నేడు ఖర్గే మీడియాతో మాట్లాడుతూ.. 'గాంధీ కుటుంబాన్ని వేధించడమే నేషనల్ హెరాల్డ్ కేసు లక్ష్యం. కేవలం రాజకీయ ప్రతీకార దృక్పథంతోనే దీనిని దాఖలు చేశారు. కోర్టు తీసుకున్న ఈ నిర్ణయం నరేంద్ర మోడీ, అమిత్ షాలకు చెంపదెబ్బలాంటిది. భవిష్యత్తులో ప్రజలను వేధించబోమని పేర్కొంటూ వారు రాజీనామా చేయాలి' అని ఆయన డిమాండ్ చేశారు. అలాగే నేషనల్ హెరాల్డ్ కేసు ఓ తప్పుడు కేసుగా ఖర్గే అభివర్ణించారు. కేవలం రాజకీయ ప్రతీకారం, దురుద్దేశంతోనే ఈ కేసును కొనసాగించారని ఆయన ఆరోపించారు. 1938లో స్వాతంత్ర్య సమరయోధులు ఈ

- మిగతా 2లో..

దక్షిణ భారతదేశంలోనే నంబర్- 1 ఆసుపత్రిగా

# స్విమ్స్

- రూ.15 కోట్లకుపైగా అభివృద్ధి పనులకు శ్రీకారం
- సెంట్రల్ మెడికల్ గోడౌన్ ప్రారంభం వైద్య సరఫరాల్లో విప్లవం
- రోగుల సహాయకులకు ఊరట అదనపు అంతస్తులు అందుబాటులోకి
- ఒకే గొడుగు కింద అన్ని ల్యాబ్‌లు సెంట్రల్ ల్యాబ్ దిశగా అడుగులు
- త్వరలో అడ్వాన్స్ క్యాన్సర్ కేర్ సెంటర్, 350 పడకలు, ఐసీయూలు
- టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడు

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తుకర అమర్నాథ్ తిరుపతి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్)ను దక్షిణ భారతదేశంలోనే అత్యుత్తమ ఆసుపత్రిగా తీర్చిదిద్దే లక్ష్యంతో టీటీడీ విస్తృత స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు స్పష్టం చేశారు. స్విమ్స్ ప్రాంగణంలో సెంట్రల్ మెడికల్ గోడౌన్తో పాటు రోగుల సహాయకుల కోసం నిర్మించిన అదనపు అంతస్తులను అధికారికంగా ప్రారంభించారు.






వివరాలు 2లో..


హిడ్మా ఎన్‌కౌంటర్‌పై

# హైకోర్టులో పిల్

### పిల్ దాఖలు చేసిన జయ వింధ్యాల

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : మావోయిస్టు అగ్ర నేత హిడ్మా ఎన్‌కౌంటర్ సంచలనంగా మారింది. హిడ్మాతోపాటు ఇతరుల ఎన్‌కౌంటర్ పై పీపుల్స్ యూనిటి ఫర్ సివిల్ లిబర్టీస్ హ్యూమన్ రైట్స్ ఫోరం అధ్యక్షురాలు జయ వింధ్యాల హై కోర్టులో పీల్ దాఖలు చేశారు. ఈ ఘటనపై సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం సిట్టింగ్ జడ్జీతో లేదా ఒక ప్రత్యేక దర్యాప్తు బృందం ద్వారా నిష్పక్షపాత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

- మిగతా 2లో..



# అన్ని ఫైళ్లూ..ఇక ఈ-ఫైళ్లే

మొదటి పేజీ తరువాయి

ఈ విధానానికి ఇక పూర్తిగా స్వస్తి పలకాలని ఇకపై అన్ని ఫైళ్లూ ఈ ఫైళ్లుగానే నిర్వహించాలని సూచించారు. జనవరి 15వ తేదీ నుంచి ప్రజలకు ప్రభుత్వం అందించే సేవలన్నీ కూడా ఆన్‌లైన్‌లోనే అందించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ ఆన్‌లైన్‌లో అందించే సేవల్లో మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సేవలందించడమే మన మొదటి ప్రాధాన్యం కావాలన్నారు. తమ పనుల కోసం ప్రజలెవ్వరూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా అన్ని సేవలూ మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందిస్తున్నామన్నారు. మనమిత్రను ప్రజలు సమర్థవంతంగా వినియోగించుకుని సులభంగా సేవలు పొందేలా చూడాలని చెప్పారు. మనమిత్రపై ప్రజల్లో అవగాహన కల్పించి దీని వినియోగం పెంచేలా జిల్లాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఆయా శాఖల అధికారులు ఈ అవగాహన కార్యక్రమాల్లో స్వయంగా పాల్గొని ఆయా శాఖలకు సంబంధించి సేవలు వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఎంత సుభంగా పొందవచ్చో ప్రజలకు వివరించాలన్నారు. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్‌పై తమ తమ జిల్లాలో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలు ప్రభుత్వం ఇచ్చే అన్ని రకాల సర్టిఫికెట్లు సులభంగా పొందవచ్చని, ప్రభుత్వానికి పన్నులు, బిల్లుల చెల్లింపు వరకు



అన్నీ సులభంగా చేయొచ్చన్నారు.

**డిజీ వెరిఫై :** ప్రభుత్వం ప్రత్యేకించి డిజీ వెరిఫై అందుబాటులోకి తెచ్చిందని దీన్ని అన్ని శాఖల అధికారులు, జిల్లా కలెక్టర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డిజీ వెరిఫై ద్వారా ఇకపై సర్టిఫికెట్లను ఫిజికల్‌గా తనిఖీ చేయాల్సిన అవసరం ఎంతమాత్రం లేదని భాస్కర్ కాటంనేని చెప్పారు. ప్రభుత్వం జారీ చేసిన ప్రతి సర్టిఫికెట్‌ను బ్లాక్ చైన్ టెక్నాలజీతో తనిఖీ చేసి డిజీవెరిఫైలో పెట్టామన్నారు. ప్రజలైనా, అభ్యర్థులైన అప్‌లోడు చేసిన తమ సర్టిఫికెట్లను అధికారులు అప్పటికప్పుడే డిజీవెరిఫైలో బ్లాక్ చైన్ టెక్నాజలీలో సులభంగా తనిఖీ చేసుకోవచ్చని చెప్పారు. ప్రధానంగా ఏపీపీఎస్సీ, సంక్షేమ శాఖలు దీన్ని విస్తృతంగా ఉపయోగించుకోవచ్చని చెప్పారు. ప్రతి సారీ సర్టిఫికెట్ల కోసం అభ్యర్థులు, ప్రజలు ఎమ్మార్వో కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. కొన్ని పాత మార్కుల జాబితాలను కూడా ఇప్పుడు స్కాన్ చేసి డిజిటలీకరణ చేస్తున్నామని చెప్పారు.

**ఆర్థికేతర సమస్యలు పరిష్కరించాలి :** పీజీఆర్ ఎస్ ద్వారా వచ్చే అర్జీల్లో వ్యక్తిగతమైన అర్జీల్లో ఆర్థికేతమైన అర్జీలు, ఫిర్యాదులను తక్షణం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని జిల్లాల్లో ఈ తరహా అర్జీల పరిష్కారంలో కొంత జాప్యం జరుగుతోందని వాటిని కూడా పరిష్కరించే దిశగా కలెక్టర్లు దృష్టి సారించాలని కోరారు.

**డేటా లేక్ సిద్ధం :** ఆర్టీజీఎస్‌లో డేటా లేక్ సిద్ధంగా ఉందని, ప్రభుత్వంలో వివిధ శాఖలు తమ పనితీరు మరింత సులభతరం చేసుకోవడానికి వీలుగా ప్రస్తుతం తాము 98 యూస్ కేసెస్ రూపొందించే ప్రయత్నం జరుగుతోందన్నారు. జిల్లా కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో రోజువారి పాలనకు సంబంధించి పలు సమస్యలను ఎదుర్కొంటుంటారని క్షేత్రస్థాయిలో రోజువారీ పాలన మరింత సులభతరం చేసేలా ఎలాంటి యూస్ కేసెస్ అవసరమని భావిస్తున్నారో ఆర్టీజీఎస్‌కు తెలియజేస్తే తాము ఆ దిశగా ప్రయత్నాలు చేస్తామని చెప్పారు. అలాగే అవేర్ ను ఇప్పుడు రియల్ టైమ్‌లో లైవ్ లో ఉంచామని తెలిపారు. దీన్ని జిల్లా కలెక్టర్లు నిరంతరం పరిశీలించాలని, తమ తమ జిల్లాలో భూగర్భజలాల నుంచి నీటి లభ్యత, వాతావరణం మార్పులు, సాయిల్ హెల్త్, తదితర అన్ని విషయాలను ఎప్పటికప్పుడు తెలుసుకుని తదనుగుణంగా వ్యవహరించాలని కోరారు.

# దక్షిణ భారతదేశంలోనే నంబర్- 1 ఆసుపత్రిగా స్విమ్స్





**రూ.10.65 కోట్లతో సెంట్రల్ మెడికల్ గోడౌన్...**

ఈ సందరరేగా మీడియాతో మాట్లాడిన చైర్మన్ బి.ఆర్. నాయుడు, రూ.10.65 కోట్ల వ్యయంతో 37 వేల చదరపు అడుగుల విస్తీర?ంలో మూడు అంతస్తుల్లో సెంట్రల్ మెడికల్ గోడౌన్‌ను నిర్మించినట్టు తెలిపారు. ఈ గోడౌన్‌లోమెడికల్ స్టోర్లు, జనరల్ స్టోర్లు, కోల్డ్ స్టోరేజ్, ఆపరేషన్ థియేటర్ స్టోర్లు, కార్యాలయాలు, సమావేశ మందిరం వంటి అన్ని సౌకర్యాలు ఒకేచోట ఏర్పాటు చేయడం ద్వారా ఆసుపత్రి వైద్య సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేసినట్టు వివరించారు.



**రోగుల సహాయకులకు పెద్ద ఊరట...**

రోగులతో పాటు ఆసుపత్రికి వచ్చే సహాయకులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రూ.4 కోట్ల 40 లక్షల వ్యయంతో విశ్రాంతి భవనంలో 2వ, 3వ అదనపు అంతస్తులను నిర్మించినట్టు తెలిపారు. ఈ అంతస్తుల్లో ఒకేసారి 300 మంది రోగుల సహాయకులు వేచి ఉండేందుకు వీలుగా ఉచిత భోజనం వసతి సౌకర్యం మరుగుదొడ్లు, లిఫ్టులు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఇది స్విమ్స్ చరిత్రలోనే ఒక కీలక ముందడుగుగా అభివరి?ంచారు.

**స్విమ్స్‌లో మరింత విస్తృత అభివృద్ధి**

టీటీడీ ఆధ్వర్యంలో స్విమ్స్‌లో పలు భవనాల నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేసినట్టు చైర్మన్ వెల్లడించారు. వాటిలో భాగంగానే ఈ రెండు ప్రధాన భవనాలు పూర్తయ్యాయని తెలిపారు. ప్రస్తుతం స్విమ్స్ మెయిన్ బిల్డింగ్‌లో పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయని, అవి పూర్తయిన తర్వాత అన్ని ల్యాబ్‌లను ఒకేచోటకు తీసుకొచ్చి సెంట్రల్ ల్యాబ్ ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించారు. పద్మావతి ఆసుపత్రి ఎదుట ఉన్న మెడికల్ షాపును స్విమ్స్ ఆధ్వర్యంలోనే నిర్వహించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని, దీనివల్ల రోగులకు నాణ్యమైన ఔషధాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. టీటీడీ పరిధిలోని అన్ని ఆసుపత్రుల్లో రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని స్పష్టం చేశారు.

**త్వరలో క్యాన్సర్ కేర్ సెంటర్ సహా భారీ ప్రాజెక్టులు**

స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డాక్టర్ ఆర్వీ కుమార్ మాట్లాడుతూ,ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు టీటీడీ చైర్మన్ ఆధ్వర్యంలో స్విమ్స్‌లో విస్తృత అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. ఇప్పటికే విద్యార్థుల కోసం 150 గదులతో హాస్టల్ భవనాలు ప్రారంభించామని, రెండో దశలో సెంట్రల్ మెడికల్ గోడౌన్, రోగుల సహాయకుల అదనపు అంతస్తులు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. అతి త్వరలో స్టాఫ్ క్వార్టర్స్ సెంట్రల్ కిచన్ 350 అదనపు పడకలు 5 ఆపరేషన్ థియేటర్లు 5 ఐసీయూలతో కూడిన అడ్వాన్స్ క్యాన్సర్ కేర్ సెంటర్ ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు సదాశివరావు, శాంతారాం, నరేష్కుమార్, టీటీడీ జెఈవో వీరబ్రహ్మం, బర్డ్ డైరెక్టర్ డాక్టర్ జి. జగదీష్, చీఫ్ ఇంజినీర్ టీవీ సత్యనారాయణ, స్విమ్స్ ఇంజినీర్లు ప్రసాద్, పార్థసారథి, బాలాజీ, తిరుపతి మాజీ ఎమ్మెల్యే ఎం. సుగుణమ్మతో పాటు టీటీడీ, స్విమ్స్ ఉన్నత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హిడ్మా ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో పిల్

మొదటి పేజీ తరువాయి

జయ వింధ్యాల దాఖలు చేసిన పిటీషన్ విచారణ సందర్భంగా ఏపీ అడ్వకేట్ జనరల్ దమ్మాళపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు.

సుప్రీంకోర్టు తీర్పును ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం ముందు ఉంచారు. మెజిస్టీరియల్ విచారణపై పిటిషనర్ల కు అభ్యంతరం ఉంటే సెషన్స్ జడ్జ్ లేదా మెజిస్ట్రేట్‌ని ఆశ్రయించాలని పేర్కొన్నారు. నేరుగా హై కోర్టులో ప్రజాప్రయోజన వాజ్యం దాఖలు చేయడం కంటే, కింది కోర్టులో ఫిర్యాదు చేసి విచారణ కోరడం సరైన పక్రియ అని అయన అభిప్రాయపడ్డారు.

ఎన్‌కౌంటర్ జరిగిన తర్వాత చట్టబద్ధంగా జరగాల్సిన మెజిస్టీరియల్ విచారణ ఇప్పటికే మొదలైందని, దర్యాప్తు సంస్థలు నిబంధనల ప్రకారమే వ్యవహరిస్తున్నాయని ఏజీ కోర్టుకు తెలిపారు. ఇదిలా ఉంటే.. అడ్వకేట్ జనరల్ దమ్మాళపాటి శ్రీనివాస్ వాదనలను పరిగణలోకి తీసుకున్న హై కోర్టు ధర్మాసనం, ఈ విషయంలో మరింత లోతుగా అధ్యాయనం చేయాలని పిటీషనర్ తరుపు న్యాయవాదిని ఆదేశించడం గమనార్హం.

# ప్రజలకు బయపడాలి..

పీపీపీ పద్ధతిలో మెడికల్ కాలేజీలు నిర్మాణం చేపడుతున్నా... అవి ప్రభుత్వ కళాశాలల పేరుతోనే నడుస్తాయి. మెడికల్ కాలేజీల నిబంధనలు కూడా రాష్ట్ర ప్రభుత్వమే నిర్దేశిస్తుంది. 70 శాతం మందికి ఎన్టీఆర్ వైద్య సేవలు ఆయా కళాశాలల్లో అందుతాయి, సీట్లు కూడా పెరుతాయి. రూ.500 కోట్లతో రుషికొండ ప్యాలెస్ నిర్మించి డబ్బులు వృధా చేశారు. ఆ డబ్బు ఉంటే రెండు మెడికల్ కాలేజీలను నిర్మించుకునేవాళ్లం. రుషికొండ ప్యాలెస్ ఇప్పుడు ఓ వైట్ ఎలిఫెంట్‌గా మారింది. కేంద్ర ప్రభుత్వం కూడా పీపీపీ కింద ప్రాజెక్టులు చేపడుతోంది. విమర్శలు చేస్తే భయపడేది లేదు. వాస్తవాలన్నీ ప్రజలకు తెలియాలి. రోడ్లను పీపీపీ ద్వారానే నిర్మిస్తున్నారు. కానీ అవి ప్రైవేటు వ్యక్తులది అయిపోతాయా?"అని చంద్రబాబు ప్రశ్నించారు.



# సంపాదకీయం

## ఆందోళనకరంగా రూపాయి పతనం !



రోజురోజుకూ రూపాయి పతనం ఆందోళన కలిగిస్తోంది. అదేపనిగా దిగుమతులు పెంచుకోవడం, ఎగుమతులు తగ్గడం వంటి కారాణాలకు తోడు అంతర్జీతాయ పరిణామాల నేపథ్యంలో రూపాయి దిగజారుతోంది. ప్రపంచ మార్కెట్లో మన వస్తువుల ఉత్పత్తులు పెరిగితేనే మన విదేశీ మారక నిల్వలు పెరగడంతో పాటు, రూపాయి బలపడగలదు. అయితే గత దశాబ్దకాలంతో పోలిస్తే రూపాయి విలువ వందశాతం పడిపోయింది. ఇప్పడు డాలర్‌తో పోలిస్తే 91 రూపాయలకు చేరింది. ఇది మనకు గుదిబండగా మారినా పెద్దగా స్పందన రావడం లేదు. ఆర్థికవేత్తలు, ప్రభుత్వం దీనిపై సీరియస్‌గా దృష్టి సారించడం లేదా అన్న అనుమానాలు వస్తున్నాయి. ఫారెక్స్ మార్కెట్లో రూపాయి యధేచ్ఛగా దిగజారుతూనే ఉంది. మంగళవారం డాలర్ మారకంలో రూపాయి విలువ మరో 15 పైసలు క్షీణించి ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయి 90.93 వద్ద స్థిరపడింది. అంతకు ముందు ఇంట్రాడేలో 36 పైసలు క్షీణించి జీవితకాల కనిష్ఠ స్థాయి 91.14 వరకు కూడా దిగజారింది. కేవలం 10 ట్రేడింగ్ సెషన్లలోనే డాలర్ మారకం లో రూపాయి 90 నుంచి 91 స్థాయికి పడిపోయింది. కేవలం ఐదు సెషన్లలోనే 1 శాతం మేరకు నష్టపోయింది. డాలర్ బలహీనత, క్రూడాయిల్ ధరల తగ్గుదల సైతం రూపాయి పతనాన్ని నిలువరించలేకపోయాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 1.54 శాతం దిగజారి 59.63 డాలర్లకు దిగివచ్చింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ నెలలోనే రూపాయి 92 కన్నా దిగజారవచ్చని ఫారెక్స్ ట్రేడర్లు అంచనా వేస్తున్నారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందానికి భారత్ చేసిన కొత్త ప్రతిపాదనలను స్వీకరించేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అంగీకరించలేదన్న వార్తలు రూపాయి మారకాన్ని ప్రభావితం చేశాయని ఫారెక్స్ ట్రేడర్లంటున్నారు. సరికొత్త ప్రతిపాదనలను భారత్ ఖరారు చేసే వరకు డీల్ నిలిచిపోయినట్టే అన్న భయాలు సెంటిమెంట్‌ను దెబ్బతీశా యి. మరోపక్క రూపాయి పతనాన్ని నిలువరించేందుకు ఆర్‌బీఐ జోక్యం చేసుకోకపోవడం వల్ల విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు నిధులు ఉపసంహరించడం మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టయింది.ఇదిలా ఉండగా 2027 జూన్ నాటికి రూపాయి 92-94 స్థాయికి దిగజారవచ్చని యాక్సిస్ బ్యాంక్ చీఫ్ ఎకనామిస్ట్ నీలకంఠ్ మిశ్రా అంచనా వేస్తున్నారు. అయితే రూపాయి ఎంత దిగజారినా మనం భయపడాల్సిందేమీ లేదన్నది ఆయన అభిప్రాయంగా ఉంది. మనం 68,500-69,000 కోట్ల డాలర్ల భారీ విదేశీ మారకపు నిల్వలతో అత్యంత శక్తివంతంగా ఉన్నామని ఆయన అన్నారు. ఈ ఏడాది డిసెంబరు 3వ తేదీ వరకు రూపాయి విలువ 5.1 క్షీణించిందని కేంద్రమంత్రి పంకజ్ వెల్లడించారు. రూపాయి విలువ ఇంతగా పడిపోవడానికి వాణిజ్య లోటే కారణమని ప్రభుత్వం చెబుతోంది. రూపాయి నిరంతర పతనం అంశాన్ని కొందరు సభ్యులు రాజ్యసభలో ప్రస్తావించగా ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదురి ఈ ప్రకటన చేశారు. ఈ ఏడాది రూపాయి విలువను వాణిజ్య లోటు, అమెరికాతో వాణిజ్య ఒప్పందం ప్రభావితం చేశాయని మంత్రి చెప్పారు. రూపాయి విలువ క్షీణత వల్ల ఎగుమతి రంగం పోటీ సామర్థ్యం పెరుగుతుందని ఆయన అన్నారు. ఇదే సమయంలో దిగుమతుల విలువ పెరగవచ్చని కూడా ఆయన అంగీకరించారు. రూపాయి విలువను మార్కెట్ నిర్ణయిస్తుందని, దానికి ఎలాంటి లక్ష్యాన్ని నిర్దేశించలేదని మంత్రి స్పష్టం చేశారు. అయితే రూపాయి కదలికలను ఆర్‌బీఐ నిరంతరం ట్రాక్ చేస్తున్నదని, ఆటుపోట్లు తీవ్రంగా ఉంటే అవసరమైన మేరకు జోక్యం చేసుకుంటుందని ఆయన చెప్పారు. అయితే డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకపు విలువ మరింత క్షీణించే అవకాశం ఉందని, అయితే దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కొందరు వాదిస్తున్నారు. ఫార్వర్డ్స్ మార్కెట్‌లో ఆర్‌బీఐ జోక్యం వల్ల సమస్య వస్తోందని, ఇంతకు ముందు రూపాయిని ఒక స్థాయికి కట్టడి చేయడం ఒక తప్పిదమని పేర్కొన్నారు. గతంలో చేసిన తప్పిదాలు ఇప్పటికీ వెంటాడుతున్నాయని తెలిపారు. ఇకపోతే ఇటీవలి కాలంలో అమెరికా తనకు గిట్టని దేశాలపై డాలర్‌తో బాదుతోంది. రష్యా, ఇరాన్, వెనెజువెలా దేశాలపై ఆర్థిక ఆంక్షలు విధించింది. డాలర్లు చిక్కకుండా చేసి, వాటి వ్యాపారాన్ని దెబ్బతీసింది. ఆ దేశాలను ప్రపంచ వాణిజ్యం నుంచి బయటికి పంపడానికి ఇదంతా చేసింది. రేపు తమకూ ఇలాంటి పరిస్థితే తలెత్తితే ఎలాగని ఇతర దేశాల్లో ఆందోళనతో కూడిన అనుమానం మొదలైంది. ఫలితంగా, డాలర్ మీద ఆధారపడటం తగ్గించి కొత్త మార్గాల్లో వాణిజ్యం చేసే ప్రయత్నం ఊపందుకొంటోంది. రష్యా కూడా చైనా, భారత్, కొన్ని ఆఫ్రికన్ దేశాల కరెన్సీలు, రూబుళ్లలో వ్యాపారం చేస్తోంది. భారత్ 30 దేశాలతో రూపాయితో జమలు, చెల్లింపులకు ఖాతాలు తెరచింది. అయితే రష్యాకు భారత్ చేసే ఎగుమతులకన్నా దిగుమతులే ఎక్కువ కావడంతో మన రూపాయలు రష్యన్ బ్యాంకుల్లో పేరుకుపోతున్నాయి. రష్యా భారత్ నుంచి ఎక్కువ దిగుమతులు చేసుకుంటే అవి ఖర్చయ్యేవి. కాకపోతే, ఆ రూపాయలతో భారత్‌లో పెట్టుబడులు పెట్టే అవకాశం ఉండటంతో, ఆ దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. భారత్ ఇతర దేశాలతో రూపాయలు, స్థానిక కరెన్సీల్లో వ్యాపారం మొదలుపెట్టింది. సింగపూర్, యుఏఈ, నేపాల్, భూటాన్‌లలో యూపీఐ చెల్లింపులు ఊపందుకుంటున్నాయి. ఒక్కసారిగా డాలర్లకు దూరం జరిగితే చమురు, ఇతర దిగుమతుల ధరలు పెరిగిపోయి సామాన్యులు ద్రవ్యోల్బణం బారిన పడతారు. అందుకే డాలర్ ఆధిపత్యాన్ని క్రమక్రమంగా వదిలించుకోవాలని ప్రపంచ దేశాలు చూస్తున్నాయి.ఈ క్రమంలో భారత్ కూడా బలమైన వాణిజ్యం దిశగా అడుగులు వేయాల్సి ఉంది. అంతకుముందే రూపాయిని బలోపేతం చేసుకుంటే మంచిది. ప్రపంచంలో ఇప్పటికీ 47శాతం లావాదేవీలకు డాలర్లనే ఉపయోగిస్తున్నారు. అందుకని, మరికొంత కాలం డాలర్ ఆధిపత్యం కొనసాగవచ్చు. ఆ తరవాత కూడా డాలర్ స్థానాన్ని ఏ ఒక్కదేశ కరెన్సీ ఆక్రమించకపోవచ్చు. స్థానిక కరెన్సీలు, డిజిటల్ కరెన్సీలు, బంగారం వాడకం పెరగవచ్చు.

# మోడీ, అమిత్ షా రాజీనామా చేయాలి

(నేషనల్ హెరాల్డ్) పత్రికను ప్రారంభించారు. దీనిని బిజెపి ప్రభుత్వం ఇప్పుడు మనీలాండరింగ్ వంటి విషయాలతో ముడిపెట్టి అప్రతిష్టపాల్జేందుకు ప్రయత్నిస్తోంది. నిజం ఏమిటంటే ఈ కేసులో ఏమీ లేదు. అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ నాయకులను వేధించడమే బిజెపి ఈ కేసును ఒక సమస్యగా మార్చడానికి ప్రయత్నిస్తోంది అని ఖర్గే తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రస్తుత బిజెపి ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకోవడానికి ఇడి ద్వారా కేసుల్ని పెట్టిస్తుంది. కానీ ఢిల్లీ కోర్టు తీసుకున్న నిర్ణయంతో 'తీర్పు న్యాయానికి అనుకూలంగా వచ్చింది. సత్యం గెలిచింది. కోర్టు తీర్పును హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నామని ఖర్గే అన్నారు.

# హైదరాబాద్‌కు చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

18వ తేదీన నిలయంలో విశ్రాంతి తీసుకుంటారు. 19న రామోజీ ఫిల్మ్‌సిటీలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకు హాజరవుతారు. 20న గచ్చిబౌలిలో బ్రహ్మకుమారీస్ శాంతిసరోవర్ సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో రాష్ట్రపతి పాల్గొంటారు. 21న నిలయంలో నిర్వహించే పౌరుల భేటీ, ఎట్ హోం లో పాల్గొంటారు. 22న సాయంత్రం ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరుతారు.





# వెనిజులాలోకి ప్రవేశించే చమురు ట్యాంకర్లను అడ్డుకుంటాం


వెనిజులా మాదక ద్రవ్యాల అక్రమ రవాణా మరియు ఇతర నేరాలకు నిధులను సమకూర్చడానికి చమురును వినియోగిస్తోందని ఆరోపించారు. 'వెనిజులాలోకి మరియు బయటికి వెళ్లే అనుమతించబడిన అన్ని చమురు ట్యాంకర్లను పూర్తిగా బ్లాక్ చేయాల్సిందిగా ఆదేశిస్తున్నాను' అని ట్రంప్ తన సోషల్‌మీడియా ట్రూత్‌లో పేర్కొన్నారు. కరేబియన్‌లో సైన్యం మోహరింపు భారీగా పెరుగుతుందని అన్నారు. గతవారం వెనిజులా తీరంలో అమెరికా దళాలు ఒక చమురు ట్యాంకర్‌ను స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే.

# 10 స్కూళ్లకు బాంబు బెదిరింపులు



థాల్టేలోని జెబర్ స్కూల్, ఉద్గమ్ స్కూల్, గురుకుల్ రోడ్‌లోని మహారాజ అగ్రసేన్ స్కూల్, మకర్బాలోని డిఏవి ఇంటర్నేషనల్ స్కూల్, వస్త్రపూర్‌లోని నిర్మాణ్ స్కూల్, విజాల్‌పూర్‌లోని జైడల్ స్కూల్, అదలాజ్‌లోని డివైన్ స్కూల్, డివైన్ చైల్డ్ స్కూల్, కాలోల్‌లోని ఆవిష్కార్ స్కూల్, బోడక్దేవ్‌లోని అహ్మదాబాద్ ఇంటర్నేషనల్ స్కూల్, బోపాల్‌లోని న్యూ తులిప్ స్కూల్, డిపిఎస్‌లకు బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. కేవలం స్కూళ్లకే కాదు.. అదేవిధంగా సబర్మతి జైల్లో కూడా బాంబులు పేలుతాయని గుర్తుతెలియని వ్యక్తులు ఆ మెయిల్స్‌లో హెచ్చరించారు. అదేవిధంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా, గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోరు పేర్లను కూడా మెయిల్స్‌లో ప్రస్తావించినట్లు అధికారులు వెల్లడించారు.

# ప్రధాని నరేంద్ర మోదీకి అరుదైన గౌరవతం



భారతీయులందరి తరఫునా ఈ అవార్డు స్వీకరిస్తున్నానన్నారు. భారత్-ఇథియోపియా బంధాలను పటిష్ఠం చేసేందుకు సహకరించిన ఎందరో భారతీయులకు ఇది గుర్తింపు అభివర్ణించిన మోదీ.. ఆ దేశ ప్రధాని అబీ అహ్మద్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు. మోదీ.. తన తొలి ద్వైపాక్షిక పర్యటనలో భాగంగా ఇథియోపియా రాజధాని అదిస్ అబాబా చేరుకున్నారు. అంతకముందు.. విమానాశ్రయంలో ఆయనకు అబీ అహ్మద్ అలీ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇరు దేశాల ప్రధానుల మధ్య పరస్పర ప్రయోజనకర విస్తృత స్థాయి ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. థియోపియాకు వెళ్లడానికి ముందు జోర్డాన్ దేశంలో పర్యటించారు మోదీ. ఆ దేశ రాజధాని అమ్మాన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. రానున్న ఐదేళ్లలో భారత్-జోర్డాన్ ద్వైపాక్షిక వాణిజ్య బంధాన్ని రెట్టింపు చేసి 500 కోట్ల డాలర్ల స్థాయికి చేరుకునేలా ప్రయత్నం చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. భారతదేశ ఆర్థికాభివృద్ధిలో భాగస్వామ్యం వహించి లబ్ధి పొందాలని ఆ దేశ వాణిజ్య సంస్థలను కోరారు మోదీ. ఈ కార్యక్రమంలో ఆ దేశ యువరాజు హుసేన్ సహా వాణిజ్య, పరిశ్రమల శాఖల విభాగాధిపతులు పాల్గొన్నారు.

# పర్యాటక రంగంలో సరికొత్త అధ్యాయం

**అమరావతి ప్రజాభూమి ప్రతినిధి**

ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగాన్ని దేశీయంగా అగ్రస్థానంలో నిలబెట్టే దిశగా కూటమి ప్రభుత్వం మరో కీలక అడుగు

**అసోసియేషన్ ఆఫ్ డొమెస్టిక్ టూర్ ఆపరేటర్స్ ఆఫ్ ఇండియా(ఏడీటీవోఐ)తో పర్యాటక శాఖ ఎంవోయూ 2026 ఫిబ్రవరి 13, 14 తేదీల్లో విశాఖలో "ఏడీటీవోఐ నేషనల్ టూరిజం మార్ట్ 2025" నిర్వహణ**



**రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్**

వేసింది.అసోసియేషన్ ఆఫ్ డొమెస్టిక్ టూర్ ఆపరేటర్స్ ఆఫ్ ఇండియా (ADTOI) సహకారంతో 2026 ఫిబ్రవరి 13, 14 తేదీల్లో విశాఖపట్నం వేదికగా 'ఏడీటీవోఐ నేషనల్ టూరిజం మార్ట్ 2025' నిర్వహించనున్నట్లు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రకటించారు. బుధవారం వెలగపూడి సచివాలయం రెండవ బ్లాక్ లోని తన కార్యాలయంలో మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక శాఖ ఉన్నతాధికారుల సమక్షంలో ఏడీటీవోఐ ప్రతినిధులతో ఎంవోయూ (అవగాహన ఒప్పందం) కుదుర్చుకున్నారు. ఆంధ్రప్రదే శ్‌ను దేశీయ పర్యాటక రంగంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఎంవోయూ కుదుర్చుకున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ అద్భుత మైన తీరప్రాంతం, మెరుగైన మౌలిక వసతులు కలిగిన విశాఖ నగరం ఈ జాతీయ స్థాయి ఈవెంట్‌కు ఆతిథ్యం ఇవ్వడం గర్వకారణమన్నారు. రాష్ట్రంలోని కోస్ట ల్ టూరిజం, ఆధ్యాత్మిక క్షేత్రాలు, చారిత్రక కట్టడాలు, ఎకో-అడ్వెంచర్ టూరిజం, ఏజెన్సీ ప్రాంతాల పర్యాటకాన్ని జాతీయ స్థాయిలో ప్రదర్శించడానికి ఇది ఒక గొప్ప వేదికని పేర్కొన్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ మార్ట్‌లో దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ టూర్ ఆపరేటర్లు, హోటల్ యజమానులు, డెస్టినేషన్ ప్రమోటర్లు, పర్యాటక రంగ వాటాదారులు, ట్రావెల్ నిపుణులు పాల్గొంటారని తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే ఈ ఈవెంట్ బీ2బీ నెట్‌వర్కింగ్ సెషన్లు, గమ్యస్థానాల ప్రదర్శనలు, వ్యాపార సమావేశాలు, ప్యానెల్ చర్చలు, పర్యాటక ప్రాంతాల సందర్శన కార్యక్రమాల ద్వారా స్థానిక పర్యాటక వాటాదారులకు జాతీయ స్థాయిలో వ్యాపార సంబంధాలు ఏర్పడతాయని తాము భావిస్తు న్నట్లు మంత్రి దుర్గేష్ పేర్కొ న్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అపార మైన, వైవిధ్యభరితమైన పర్యాటక అవకాశాలను ప్రదర్శించడానికి ఇదొక అద్భుతమైన వేదికగా నిలుస్తుందని వెల్లడిం చారు. ఈ చొరవ వల్ల రాష్ట్రానికి పర్యాట కుల రాక పెరగడమే కాకుండా, స్థానికులకు ఉపాధి అవకాశాలు, దీర్ఘకాలిక వ్యాపార సంబంధాలు మెరుగుపడతాయని, జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుందని మంత్రి కందుల దుర్గేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ఆఫ్ డొమెస్టిక్ టూర్ ఆపరేటర్స్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు మాట్లాడుతూ.. దేశీయ పర్యాటకాన్ని బలోపేతం చేయడం, అంతగా ప్రాచుర్యం లేని పర్యాటక ప్రాంతాలను ప్రోత్సహించడం, వెలుగులోకి తీసుకురావడం, స్థానిక వర్గాలకు స్థిరమైన పర్యాటక వృద్ధి, ఉపాధి అవకాశాలను కల్పించడం తమ అసోసియేషన్ లక్ష్యమని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు పర్యాటక శాఖ కూడా బాధ్యతాయుతమైన, సమగ్రమైన పర్యాటక వృద్ధిని సాధించేందుకు జాతీయ సంఘాలతో కలిసి పనిచేస్తామని పునరుద్ఘాటించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి పనిచేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. విశాఖపట్నంలో జరగనున్న ఈ అసోసియేషన్ ఆఫ్ డొమెస్టిక్ టూర్ ఆపరేటర్స్ ఆఫ్ ఇండియా నేషనల్ టూరిజం మార్ట్ 2025 ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను భారతదేశంలోని అత్యంత డైనమిక్, భవిష్యత్ అవసరాలకు సిద్ధంగా ఉన్న పర్యాటక కేంద్రంగా మార్చడంలో ఒక మైలురాయిగా నిలుస్తుందనడంలో అతిశయోక్తి లేదు.కార్యక్రమంలో పర్యాటక శాఖ స్పెషల్ సెక్రటరీ అజయ్ జైన్, ఏపీటీఏ సీఈవో, ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి కాట, ఏపీటీఏ డిప్యూటీ సీఈవో శ్రీనివాస్, ఏపీ సృజనాత్మక సంస్కృతి సమితి చైర్ పర్సన్ తేజస్వి పొడపాటి, కమ్యూనికేషన్ ఆఫీసర్ పద్మారాణి, అసోసియేషన్ ఆఫ్ డొమెస్టిక్ టూర్ ఆపరేటర్స్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ వేద్ ఖన్నా, వైస్ ప్రెసిడెంట్ ఆశిష్, ట్రావెల్ మార్ట్ సీఈవో విజయ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## దోర్నాల ప్రభుత్వడిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ ఇంధన సంరక్షణ దినోత్సవ ఉత్సవం

పెద్ద దోర్నాల ప్రజాభూమి

పెద్ద దోర్నాల మండలం, దోర్నాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ ఇంధన సంరక్షణ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్ర మంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ శ్రీనివాసచార్యులు మాట్లాడుతూ ప్రతి సంవ త్సరం భారతదేశంలోజాతీయ ఇంధన సంరక్షణ దినోత్సవంను జరుపుకుంటారు. దినోత్సవం ద్వారా ప్రజల్లో ఇంధనాన్ని ఆదాచేయడం యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం ప్రధాన లక్ష్యం. ఇంధన వనరులు పరిమితమైనవి కావ డంతో వాటిని జాగ్రత్తగా ఉపయోగించడం మన బాధ్యతఅని అన్నారు.భౌతిక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ కె విజయబాబు మాట్లాడుతూ ఇంధనం మన దైనందిన జీవితంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. విద్యుత్,పెట్రోల్,డీజిల్, గ్యాస్ వంటి ఇంధన వనరులు లేకుండా మన జీవితం ఊహించలేము. అయితే వీటి అధిక వినియోగం వల్ల సహజ వనరులు తగ్గిపోతున్నాయి పర్యావరణ కాలుష్యం పెరుగుతోంది అన్నారు.అందుకే ఇంధన సంరక్షణ చాలా అవసరం అనివివరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని,విద్యార్థులు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

## వార్డు కమిటీలతో పార్టీ బలోపేతం

### వైకాపా పార్టీ బలోపేతమే చేయడమే మన కర్తవ్యం

### 27వవార్డులో అనుబంధ విభాగ కమిటీల సమావేశం

ప్రజాభూమి,పులివెందుల టౌన్

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 27వ వార్డు, నగరిగుట్ట లో అనుబంధ విభాగాల కోర్ కమిటీ సమావేశాన్ని వైకాపా నాయకుడు నాగ రాజు, ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హాఫీజ్, మాజీ చైర్మన్లు చిన్నప్ప, రసూల్,పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు కౌన్సిలర్ పార్నపల్లె కిషోర్, చంద్రమౌళి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీని నడిపిం చేది నాయకులు, కార్యకర్తలు అన్నారు. జరగబో యే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వ కుట్రలను తిప్పి కొడదామన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంపై ప్రజలుకు నమ్మకం పోయిందన్నారు. వైకాపా పార్టీ బలోపేతం చేయడం మన కర్తవ్యమన్నారు. 2029లో జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జగనన్న పాలనలో ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందన్నారు.వైసిపిపట్టణఅనుబంధాల కోర్ కమిటీ సమావేశాలు పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడమే లక్ష్మన్నారు. వైయస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి, వైయస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జరగబోయే ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నా రు. ప్రతి నాయకుడు, కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు.ప్రభుత్వ వైఫల్యాలను వార్డులోని ప్రజలకు వివరించాలన్నారు. 2.0 జగనన్న పాలనలో కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. అలాగే పదవులు కూడా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పద్మనాభ రెడ్డి, శ్రీరాములు, మోటా రాజశేఖర్ , సోషల్ మీడియా స్టేట్ జాయింట్ సెక్రటరీ విజయ్ కుమార్, కలందర్, వైకాపా నాయకులు , కార్యక ర్తలు , మహిళా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



**జాయింట్ కలెక్టర్ ఆదితి సింగ్ ఆధ్వర్యంలో ...**

## గర్భస్థపిండ లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టంపై సమీక్ష







ప్రజాభూమి, కడప సిటీ:

బుధవారం స్థానిక కలెక్టర్ ఆఫీస్లో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ఆధ్వర్యంలో గర్భస్థపిండ లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం జిల్లా స్థాయి కమిటీ మీటింగు నిర్వహించడం జరిగినది. ఈ సమావేశములో స్కాన్ సెంటర్ల లోని గైనకాలజిస్ట్ సేవలు, జిల్లా లో అమలవుతున్న లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టంపై చర్చిం చారు.జిల్లాలో అమలవుతున్న సెకండ్ ప్రైమ్ మినిస్టర్ అ బార్షన్స్ మీద సమీక్షించడం జరిగినది. జిల్లాలోని లోసెక్స్ రే షియో కలిగిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లతో చర్చించా రు. జిల్లాలోని 177 స్కానింగ్ సెంటర్స్ ను తరచూ ప్రోగ్రాం ఆ ఫీసర్స్ ద్వారా తనిఖీలు నిర్వహించాలని సూచనలు జారీ చేశారు. అనుమానిత స్కాన్ సెంటర్ల యందు డెకాయ్ ఆపరే షన్ ద్వారా డేకాయ్ చేయాల ని సూచించారు. పి సి పి ఎన్ డి టి ఆక్ట్ పైన అవగాహన పె ంచాలని తెలిపారు.పి సి పిఎన్ డి టి ఆక్ట్ పైన,ఏఆర్టి, సరోగసి చట్టం గురించి కూడా ప్రజలకి అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కుటుంబ న్యాయాధికారి ఎన్. శాంతి , ఇన్చార్జి డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఏ ఉమా మహే శ్వర కుమార్,డిసిహెచ్ఎస్ డా క్టర్ హిమ దేవి,డి సి హెచ్ జి జి హెచ్ ఆర్. ఎమ్. ఓ.డాక్టర్ లిల్లీ పుష్పా, ఐసిడిఎస్ సుభాష్, డాక్టర్ రేఖరావు స్త్రీవాది వ్యాధి నిపుణులు, డాక్టర్ ఖలీఫ్ పిడియాట్రీషియన్,డాక్టర్ శారద రే డియాలజిస్ట్,అడిషనల్ డి ఎం హెచ్వో డాక్టర్ రవి బాబు, ఎన్. హెచ్.ఎం.ప్రోగ్రామ్ ఆఫీసర్ డా క్టర్ ప్రవీణ్, డాక్టర్ గీత, జమ్మ లమడుగు డివిజన్ డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ,డాక్టర్ ఖాజా మోహన్,పులివెందుల డాక్టర్ వీర మల్లేష్,బద్వేల్ డి విజన్ డాక్టర్ వెంకట చంద్రారెడ్డి,గణాంక అధికారి రమేష్ రె డ్డి, డి పి హెచ్ ఎన్ ఓ శాంతి లత , డెమో భారతి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలలో బోరు వేస్తుండగా 100 అడుగుల దూరంలో ఉన్న ఆర్చి కింద నీరు .. ఆశ్చర్య పోయిన ప్రజలు





పెద్ద దోర్నాల ప్రజా భూమి

పెద్ద దోర్నాల మండలం, దోర్నాల ప్రభుత్వ వైద్యశాలలోరోగులకు, వైద్య సిబ్బందికి వాడుకునేందుకు నీరులేక అనేక ఇబ్బందులు పడుతున్నారు.ఈ విషయం తెలుసుకున్న శ్రీశైలం ఐటీడీఏ పీవో నిధులను మంజూరుచేసి దోర్నాల ప్రభుత్వ వైద్యశాల ప్రాంగణంలో బుధవారము 450 అడుగుల లోతు బోర్ వేశారు.బోర్ వేసుకుండగా 100 అడుగుల దూరంలో ఉన్న నటరాజ్ సెంటర్ ఆర్చిలో నీరు చిమ్మించి పైకి లేచి రోడ్డు పైన నీరు ప్రవహించినవి.

ఈ విషయం తెలుసుకున్న ప్రజలం దరూ గుంపులు గుంపులుగా చేరి తిలకించారు.ప్రభుత్వ ఆసు పత్రి ప్రాంగణంలో బోరు వేస్తే దోర్నాల నుండి శ్రీశైలం వెళ్లే ఆర్చి కింద నీరు రావడం ఏమిటి అని ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

## రంగనాథ స్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు ప్రారంభం

### గోదాదేవికి విశేష పూజలు

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ రంగ నాథ స్వామి ఆలయంలో బుధవారం ధనుర్మా స పూజలు ప్రారంభించారు.బుధవారం గోదాదేవికి ప్రత్యేక పూజలు అర్చకులుచే ఉదయాస్తమాన రంగనాథ స్వామి ఆలయంలో గోదాదేవికి అభిషే కాలు విశేష పూజలు ధూప దీప నైవేద్యాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో పురాతనమైన రంగనాథ స్వామి ఆలయం లో ప్రతి సంవత్సరం లాగే ధనుర్మాసంలో భక్తిశ్రద్ధ లతో విశేష పూజలు నిర్వహించడం జరుగుతుం దన్నారు.

భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గోదా దేవి కి రంగనాథునికి విశేష పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించు



కోవడం జరుగుతోందన్నారు. ఆలయ ప్రాంగణం లో భగవద్గీత పలు పురాణాలు ఆధ్యాత్మిక కథలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఎండోమెంట్ అధికారులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## దోర్నాల నూతన ఎస్ ఐ గా బాధ్యతలు స్వీకరించిన యస్.వెంకటరమణయ్య

పెద్దదోర్నాల ప్రజాభూమి




దోర్నాల నూతన సబ్ ఇన్‌స్పెక్టర్‌గా యస్.వెంకట రమణయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,దోర్నాల పరిధిలోశాంతి భద్రతల పరిరక్షణ,నేరాల నియంత్ర ణకు కట్టుదిట్టమైన చర్యలు చేపడతామని తెలిపారు.నల్లమల అటవీ ప్రాంతానికి అతి సమీపంలో ఉన్న దోర్నాల మండలంలో శాంతి భద్రతలకు ఎలాంటి భంగం కలగకుండా,ట్రాఫిక్‌కు ఎటువంటి విఘాతం కలగకుండాతగిన జాగ్రత్తలు తీసుకుంటామని అన్నారు. ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ, న్యాయసమ్మతమైన పోలీస్ సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని ఎస్సై ఎస్. వెంకట రమణయ్య కోరారు.

## జిల్లా, డివిజన్ స్థాయిలో త్రోబాల్ పోటీలలో దోర్నాల మహిళ ఉపాధ్యాయినులు విజేతలు





పెద్ద దోర్నాల ప్రజాభూమి

దోర్నాలమండలపరిధిలోనివివిధ పాఠశాలలోపని చేయుచున్నమహిళ ఉపాధ్యాయినులు మార్కాపురం డివిజన్ స్థాయి జరిగిన త్రోబాల్ పోటీల్లోఅద్భుతమైన ప్రతిభను కనబరిచి, ప్రథమ స్థానంలో నిలిచి, "కప్"కైవసం చేసుకుని, జిల్లా స్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికయ్యారని




దోర్నాల మండల విద్యాశాఖాధికారి బి.మస్తాన్ నాయక్,మండల ఎస్.జి.ఎఫ్ కోఆర్డినేటర్ పి.రామా నాయక్, హెచ్.రామా నాయక్ తెలిపారు. విజేతలుగా నిలిచిన మహిళ ఉపాధ్యాయినులు1పి.వి, రమణమ్మ,ఎల్ ఎఫ్ ఎల్, హెచ్ఎం దోర్నాల.2.కె.రత్న కుమారి, కెజిబివి.దోర్నాల. 3.ఎం.భవానీ బాయి. గురుకులం, దోర్నాల. 4.కె.ఎల్. ప్రియాంక, తిమ్మాపురం. 5.కె.కృష్ణ వేణి, మర్రి పాలెం. 6.ఆర్.మేరీ బాయి, దోర్నాల7,బి, రమణమ్మ,ఆర్.సి.కోట. 8.ఎం.అనంత లక్ష్మి, దోర్నాల.9. జి.సువర్ణ,ఆర్.సి. కోట.10. జి.అపర్ణ,పి.ఇ.టి. కె.జి.బి.వి. 11.ఎం.రోజా పుష్ప, కె.జి.బి.వి. 12.బి.లక్ష్మి బాయి , కె.జి.బి.వి.13, విహెచ్ రమాదేవి గురుకులం దోర్నాల. 14.ఎం.కె. మహాదేవి,జి.హెచ్.ఎస్ -దోర్నాల.15.డి.సుష్మ బాయి,పిడి, ఆర్.సి.కోట.మార్కాపురం డివిజన్ స్థాయి త్రోబాల్ పోటీలు జడ్.పి.హెచ్.ఎస్ (బాయ్స్) మార్కాపురం క్రీడా ప్రాంగణం నందు ఈ నెల డిసెంబర్ 15,16.వతేదీన త్రో బాల్ పోటీల్లోపాల్గొని ప్రథమ స్థానం సాధించి,డివిజన్ విజేతలుగానిలిచారని తెలిపారు. జిల్లా స్థాయి పోటీల వేదికమహిళా ఉపాధ్యాయ త్రోబాల్ పోటీలనుఈ నెల 21,22 వ.తేదీలలో ప్రకాశం జిల్లా ఒంగోలు నందు జరగనున్న పోటీల్లో దోర్నాల మండలం జట్టు ప్రాతినిధ్యం వహించనున్నారు అని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దోర్నాల మండల విద్యాశాఖ అధికారి బి. మస్తాన్ నాయక్ మాట్లాడుతూక్రీడలు మానసిక వికాసానికి,శరీర దారుఢ్యానికి దోహదపడతాయని అన్నారు. క్రీడా స్ఫూర్తి తోఆడి జిల్లా స్థాయిలో రాణించి,మన మండలానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలోఎంఈఓ1 బి.మస్తాన్ నాయక్ ఎంఈఓ-2 కొండలరావు ప్రధానోపాధ్యాయులు,పి. మోహంతు నాయక్ (జెడ్. పి. హెచ్ ఎస్ -ఆర్ సి .కోట), ప్రోత్సహించిన వ్యాయామ ఉపాధ్యాయులు పి.రామా నాయక్,హెచ్.రామా నాయక్,పి.తులసీ నాయక్,ఉపాధ్యాయులు పాల్గొని,విజేతలుగా నిలిచిన ఉపాధ్యాయ క్రీడాకారిణులకు,శిక్షణ ఇచ్చిన వ్యాయామోపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

## ఇరుముడితో శబరిమలకు వెళుతున్న బిజెపి మాజీమండల అధ్యక్షులు బొచ్చు కోటిరెడ్డిస్వామి





పెద్ద దోర్నాల ప్రజాభూమి

పెద్దారవీడు మండలం, మద్దెలకట్ట గ్రామానికి చెందిన పెద్దారవీడు మండలం బిజెపి మాజీ అధ్యక్షులు బొచ్చు. కోటిరెడ్డి అయ్యప్ప మాల ధరించి నియమ నిష్ఠలతో 43 రోజులు అయ్యప్ప స్వామి దీక్ష లోఉంది. ప్రతిరోజు అయ్య ప్పస్వామికి పూజలు చేసుకొని,భక్తిశ్రద్ధలతోపూజలు చేసి43 రోజులుఅయ్యప్ప స్వామిదీక్ష చేసుకొని బుధవారం ఇరు ముడి కట్టుకొని బొచ్చు.కోటిరెడ్డిస్వామితో విష్ణువర్ధన్ రెడ్డి స్వాములు శబరిమలకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో గురు స్వా ములు, అయ్యప్ప స్వాములు బంధు మిత్రులు స్నేహితులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపురం, జమ్మిదోర్నాల గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



పెద్ద దోర్నాల ప్రజా భూమి

పెద్ద దోర్నాలమండలం తిమ్మాపురం, జమ్మి దోర్నాల గ్రామాలలో వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలోపోలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం జరిగింది.ఈకార్యక్రమం లోమండల వ్యవసాయఅధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూగ్రామాలలో రైతులు సాగు చేసిన కంది, మొక్కజొన్న పంటలను సందర్శించి రైతులకు కంది పంట ప్రస్తుతం పూత,పిందె దశ లోసస్య రక్షణ చెర్యలు మొదటి దశ లో క్లోరైఫీరిఫోస్ 2.5ఎంఎల్ వేప నూనె 5 ఎంల్ లీటర్ నీటికి రెండవ దశ లో నావల్యూరోన్1ఎంల్ వేపానూనె 5 ఎంఎల్ కలిపి పిచికారీ చేయాలనీ రైతులకు తెలిపారు. మొక్కజొన్న పంట ప్రస్తుతం30 రోజు ల దశలోఉంది,ప్రస్తుతం మొక్కజొన్న పంటలోకత్తెర పురుగు నివారణకు ఏమమేక్టిన్బెంజ్యేట్ 0.4 గ్రాములు లేక స్పినోసాడ్ 45% ఎస్సీ 0.3 ఎంల్ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలనీ రైతులకు తెలియజేసారు.రబీ 2025 కింద సాగు చేసిన పంటలను రైతులు తప్పనిసరిగాఈపంట నమోదు చేసుకోవాలని తెలిపారు.ఈకార్యక్రమం లో వి ఏ ఏ రవి కుమార్ విహెచ్ఎ షిరీష,ఏపీసీన్ ఫ్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదు

### ప్రయాణికుల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం



**ప్రజాభూమి ప్రతినిధి – ఆగిరిపల్లి**

ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, పరిమితికి మించి ప్రయాణికులను ఆటోల్లో ఎక్కించరాదని ఆగిరిపల్లి ఎస్సై శుభశేఖర్ ఆటో డ్రైవర్లకు స్పష్టం చేశారు. వాహన లైసెన్స్, ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ వంటి పత్రాలను ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని సూచించారు. ఆగిరిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు, రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శుభశే ఖర్ మాట్లాడుతూ అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల జరిగే ప్రమాదాలను వివరించారు. ప్రయాణికుల భద్రతే ప్రధాన లక్ష్యమని, నిర్దేశిత స్టాప్‌లలోనే ఆటోలు ఆపా లని, రోడ్డుపై క్రమశిక్షణ పాటిస్తే ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. ట్రాఫిక్ నియమాల అమలులో పోలీసులకు ఆటో డ్రైవ ర్లు పూర్తి సహకారం అందించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై శుభశేఖర్ హెచ్చరించారు.



## పల్లె జీవనానికి బలమైన పునాది

### కలెక్టర్ చదలవాడ నాగరాణి నాయకత్వంలో పశ్చిమ గోదావరిలో వినూత్న గ్రామీణ ప్రగతి

**ప్రజాభూమి ప్రతినిధి – భీమవరం**

పల్లె ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వం, రైతులకు గిట్టుబాటు ధర, మహిళలకు స్వావలంబనుఈ మూడు లక్ష్యాలను సమన్వయంగా సాధించే దిశగా పశ్చిమ గోదావరి జిల్లా ముందంజలో నిలుస్తోంది. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్పష్టమైన ద ృష్టి, కఠినమైన పర్యవేక్షణతో అమలవుతున్న కార్యక్రమాలు గ్రామీణాభివ ృద్ధికి దిశానిర్దేశం చేస్తున్నాయి. ప్రజల అవసరాలను ప్రత్యక్షంగా తెలుసుకుని విధానాలను రూపకల్పన చేయడమే ఈ విజయాలకు మూలమని అధికారులు చెబుతున్నారు.

**సహజ సాగుకు గిట్టుబాటు ధర – సహజ ఆహార విక్రయ కేంద్రాలు**

సహజ వ్యవసాయం చేపడుతున్న రైతులు మార్కెట్ ధరల హెచ్చుతగ్గులతో నష్టపోతున్న పరిస్థితిలో సహజ ఆహార విక్రయ కేంద్రాలు వారికి భరోసాగా మారాయి. పలకోడేరు, ఉండి, అత్తిలి, తాడేపల్లి గూడెం మండలాల్లో గ్రామ సంస్థలు, మండల సమాఖ్యల ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ కేంద్రాలు రైతులకు కనీస మద్దతు ధరను నిర్ధారిస్తున్నాయి. ప్రతిరోజూ రసాయన రహిత కూరగాయలు ప్రజలకు అందుబాటులోకి వస్తుండగా, మహిళలకు ఉపాధి కలుగుతోంది. ఈ వ్యవస్థను క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్వయంగా సమీక్షలు నిర్వహిస్తూ సూచనలు ఇస్తున్నారని అధికారులు తెలిపారు.

**మహిళా పారిశ్రామికతకు మధుర స్వరూపం – చోకో టేల్స్**

తాడేపల్లిగూడెం మండల సమాఖ్య ఆధ్వర్యంలో ప్రారంభమైన చోకో టేల్స్ చాక్లెట్ తయారీ కేంద్రం మహిళా శక్తికి నిలువెత్తు నిదర్శనంగా మారింది. స్థానిక కోకో గింజలతో, పూర్తిగా శిక్షణ పొందిన స్వయం సహాయక సంఘాల మహిళలే ఈ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. తయారీ నుంచి ప్యాకింగ్ వరకూ అన్ని దశల్లో మహిళలే ముందుంటున్నారు. ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార పరిశ్రమల పథకం కింద రుణం పొందడంలోనూ, మార్కెట్ అనుసంధానంలోనూ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తీసుకున్న ప్రత్యేక చొరవే ఈ యూనిట్ విజయంలో



కీలకంగా మారిందని మహిళలు పేర్కొంటున్నారు.

**గుర్రపుడెక్క నుంచి ఉపాధి – పర్యావరణ హిత మార్గం**

కాలువలు, చెరువులను ఆక్రమించి వ్యవసాయానికి ఆటంకంగా మారిన (గుర్రపుడెక్క) జలకుంభి సమస్యను పశ్చిమ గోదావరిలో అవకాశంగా మలిచారు. రసాయనాల వాడకం లేకుండా జలకుంభిని తొలగించి, దాన్ని సేంద్రియ ఎరువుగా మార్చే కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు ఉపాధి సృష్టి జరుగుతోంది. గ్రామ సంస్థలకు మంచి ఆదాయం లభించడమే కాకుండా మహిళలకు స్థిర వేతనంఅందుతోంది. ఈ కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా విస్తరించాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో అమలు వేగం పుంజుకుంది.

**నిరంతర సమన్వయం, పర్యవేక్షణ, ప్రోత్సాహమే విజయానికి సూత్రం**

రైతు, మహిళ, ప్రక ృతిఈ మూడింటి మధ్య సమతుల్యత సాధించాలన్న సంకల్పంతో జిల్లా యం త్రాంగాన్ని సమన్వయపరుస్తూ కలెక్టర్ చదలవాడ నాగరాణి ముందుకు తీసుకెళ్తున్నారు. క్షేత్రస్థాయి పర్యటనలు, నిరంతర సమీక్షలు, స్పష్టమైన లక్ష్యాలతో ఆమె పని చేయడం వల్లే పశ్చిమ గోదావరి జిల్లా రాష్ట్రానికి మార్గదర్శక జిల్లాగా ఎదుగుతోందని రాష్ట్రస్థాయి అధికారులు అభిప్రాయపడుతున్నారు. పల్లెల్లో పెరుగుతున్న ఆత్మవిశ్వాసం, ఆదాయ భరోసా, పచ్చని ప్రక ృతి ఇవన్నీ కలెక్టర్ చదలవాడ నాగరాణినాయకత్వానికి ప్రత్యక్ష ఫలితాలుగా నిలుస్తున్నాయి.

## హీల్ ఫౌండేషన్‌లో ఆర్‌బీఎస్‌కే సేవల పరిశీలన




**ప్రజాభూమి ప్రతినిధి – ఆగిరిపల్లి**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అమృతం జాన్, ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పద్మావతి, ఆర్‌బీఎస్‌కే ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నరేంద్ర కృష్ణ, సగ్గూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సంధ్య తోటపల్లి గ్రామంలోని హీల్ ఫౌండేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బాల స్వస్థ్య కార్యక్రమం ద్వారా దృష్టిలోపాలు ఉన్న అవసరమైన విద్యార్థులకు ఉచితంగా 180 కళ్లద్దాలు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ప్రాంగణం, ప్రథమ చికిత్స కేంద్రం, కంటి వైద్యశాల, దంత వైద్యశాల, కృత్రిమ అవయవాల కేంద్రాలను పరిశీలించారు. అలాగే పారిశుధ్య పరిస్థితులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ద్వారా హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహిస్తున్న అంశాలను ధృవీకరించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యతను కూడా తనిఖీ చేశారు.

## ఘనంగా పెన్షనర్స్ డే వేడుకలు



**ప్రజాభూమిప్రతినిధి – ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి మండల పరిధిలోని విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులు బుధవారం పెన్షనర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఆగిరిపల్లి మండల విద్యాధికారులు –1,2 హేబేలు ఆనంద్ కుమార్, అధ్యక్షతన, ఆగిరిపల్లి బస్టాండ్ సమీపంలోని మెయిన్ స్కూల్లో ఆగిరిపల్లి మండల పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముందుగా పెన్షనర్స్ పితామహుడు డీకే నక్రా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీనియర్ ఉపాధ్యాయులు జూలూరు చంద్రమౌళీశ్వరరావు, మూర్తి మాస్టారు, వెంకటస్వామి, హేబేలు ఆనంద్ కుమార్, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సిహెచ్ సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ డీకే నక్రా కృషి వల్లే విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం ఏర్పడిందని, ఇది వారి జీవనాధారంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. హేబేలు ఆనంద్ కుమార్ లు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల సలహాలు, సూచనలు సమాజానికి, నేటితరం విద్యార్థులకు ఎంతో అవసరమని, వారి అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైద్య సేవలపై సమగ్ర పరిశీలన




**ప్రజాభూమి ప్రతినిధి – ఆగిరిపల్లి**

ఏలూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అమృతం బుధవారం సగ్గూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ అందుతున్న వైద్య సేవలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్‌సిహెచ్ పోర్టల్‌లో నమోదైన గర్భిణులు, మాతృశిశు ఆరోగ్య వివరాలు, ఫార్మసీలో మందుల లభ్యత మరియు పంపిణీ విధానం, సిబ్బంది హాజరు రిజిస్టర్లు తదితర అంశాలను పరిశీలించారు. అలాగే ప్రసూతి గది, రోగుల వార్డు, ప్రయోగశాల, వివిధ రికార్డులు, పారిశుధ్య నిర్వహణ తీరును పరిశీలించి తగిన సూచనలు చేశారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు నిరంతరంగా అందించాలన్న లక్ష్యంతో సేవల మెరుగుదలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను డాక్టర్ మంజుల దేవి, డాక్టర్ సంధ్యా ప్రియ, వైద్య సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.

## అగ్ని ప్రమాద బాధిత చిన్నారికి వైద్యశాఖ చిరుద్యోగి ఆర్థిక సహాయం



**ప్రజాభూమి – బుట్టాయగూడెం**

చలి కాగుతూ అగ్ని ప్రమాదానికి గురైన బాధిత చిన్నారికి హెల్త్ అసిస్టెంట్ ఆర్థిక సహాయం అందించారు. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. బుట్టాయగూడెం మండలం అంతర్వేదిగూడెం కు చెందిన రెండవ తరగతి చదువుతున్న విద్యార్థి కొమరం తన్వి(8) ఆదివారం చలి మంట దగ్గర అగ్ని ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో తన్వి శరీరంలో చాలా భాగం తీవ్ర గాయాల పాల య్యింది. బాధితురాలు తన్విని తండ్రి పుల్లారావు జంగారెడ్డిగూ డెం సాయిసూర్తే హాస్పిటల్‌లో వైద్య నిమిత్తం చేర్పించారు. ఈ క్రమంలో జీలుగుమిల్లి మండలం ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యుడు, హెల్త్ అసిస్టెంట్ కూరం ప్రసాద్ రూ. 5000 తోపాటు స్నేహితుల ద్వారా సేకరించిన రూ.10000 మొత్తం 15 వేల రూపాయలను చిన్నారి తన్వి వైద్య ఖర్చుల నిమిత్తం ఆసుపత్రిలో బుధవారం బాధిత కుటుంబానికి అందించారు. ఈ సందరేగా ప్రసాద్ మాట్లాడుతూ పేద కుటుంబానికి చెందిన తన్వివైద్యచికిత్సకు ఆర్థికంగా తోడ్పడవలసిందిగా పిలుపునిచ్చారు.

## డేటా సెంటర్ ప్రాజెక్టుల్లో ఎఫ్ డీఐ లకు ప్రోత్సాహం : ఎంపీ పుట్టా మహేష్ కుమార్



**ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా**

డేటా సెంటర్ ప్రాజెక్టుల్లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను (ఎఫ్డిఐ) కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి జితిన్ ప్రసాద చెప్పారు. భారత దేశంలో డేటా సెంటర్ ప్రాజెక్టులలో విదేశీ పెట్టుబడుల వివరాలు కోరుతూ ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు లోక్ సభలో కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. కేంద్రంలో ఎన్ డి ఏ ప్రభుత్వం వచ్చిన తర్వాత పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలను అమలుచేస్తున్నామని చెప్పిన కేంద్ర మంత్రి , ఇందులో భాగంగానే 11 అక్టోబర్ 2022 న గెజిట్ నోటిఫికేషన్ 13/1/2017– ఐ ఎన్ ఎఫ్ జారీ చేయటం జరిగిందన్నారు. దీని ద్వారా డేటా సెంటర్లను మౌలిక సదుపాయాల ఉప రంగాల హార్మోనైజేషన్ మాస్టర్ జాబితాలో చేర్చడం జరిగిందన్నారు. భారతదేశం ఆకర్షణీయమైన మరియు పెట్టుబడుదారులకు అనుకూలమైన గమ్యస్థానంగా ఉండేలా చూసుకోవడానికి ప్రభుత్వం ఎఫ్డిఐ విధానాన్ని నిరంతరం సమీక్షిస్తుందని, ఇందుకోసం పరిశ్రమల ప్రతినిధులు, వివిధ సంఘాల సంస్థల ప్రతినిధులతో విస్తృత సంప్రదింపులు జరుపుతూ వెళుతున్నామని కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద వెల్లడించారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ.. డేటా సెంటర్ ప్రాజెక్టుల్లోకి ఎఫ్ డి ఐ ల ప్రవాహాన్ని ప్రభావితం చేసే పన్ను సంబంధిత అనుమతులు, పర్యావరణ ఆమోదాలు వంటి కీలకమైన విధానపరమైన విషయాల్లో అడ్డంకులు లేకుండా చూడాలని కోరారు.

## విజ్ఞానంతోనే వికసించు జగత్తు

### పెదపాడు హై స్కూల్ హెచ్ఎం పి.వెంకటేశ్వరరావు

**ప్రజాభూమి ప్రతినిధి – పెదపాడు**

శాస్త్ర సాంకేతిక రంగాల్లో మరిన్ని నూతన ఆవిష్కరణలు జరిగే విధంగా విద్యార్థులకు సైన్స్ సబ్జెక్టు ను బోధించాలని పెదపాడు హైస్కూలు హెచ్ ఎం పి వెంకటేశ్వరరావు అన్నారు. పెదపాడు పి ఎం కాకరాల చంద్రశేఖర రావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మండల స్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహించారు. సైన్స్ ఫెయిర్ ప్రారంభించిన అనంతరం హెచ్ ఎం.వెంకటేశ్వరావు మాట్లాడుతూ సైన్సు, టెక్నాలజీ ,ఇన్నోవేషన్స్ ద్వారా దేశ పురోగతికి అందరు కృషి చేయాలి అన్నారు. సైన్స్ సబ్జెక్టు పట్ల విద్యార్థులు ఆసక్తి పెరగాలంటే కృత్యాధార బోధనకు సైన్స్ టీచర్లు ప్రాముఖ్యత ఇవ్వాలన్నారు. తద్వారా మరింత ఎక్కువ మంది శాస్త్రవేత్తలు తయారై భారతదేశాన్ని ఉన్నత శిఖరాలకు చేర్చే అవకాశం ఉంటుందన్నారు. మండల స్థాయి సైన్స్ ఫెయిర్ లో జడ్పీహెచ్ స్కూలు పెదపాడు, సత్యవోలు, పాత ముప్పర్రు, కలపర్రు, వట్లూరు, వీరమ్మ కుంట, అప్పనవీడు, వట్లూరు ఏ పి ఎస్ డబ్ల్యూ ఆర్ జె సి పాఠశాలల విద్యార్థులు, గైడ్ ఉపాధ్యాయులు తయారుచేసిన సైన్స్ బోధనోపకరణాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాత ముప్పర్రు జెడ్ పి హెచ్ ఎస్ హెచ్ ఎం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. మండల స్థాయిలో ఏర్పాటు చేసిన విద్య వైజ్ఞానిక ప్రదర్శన పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని సైన్స్ ప్రాజెక్టులను ఆసక్తిగా తిలకించారు.



## ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్లు కలిగి ఉండాలి : జీలుగుమిల్లి ఎస్సై క్రాంతి కుమార్



**ప్రజాభూమి ప్రతినిధి – జీలుగుమిల్లి**

జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్ సమీపంలో ఎస్సై వి. క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందరేగా హెల్మెట్ల వినియోగంపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంలో హెల్మెట్ కీలక పాత్ర పోషిస్తుందని ఎస్సై తెలిపారు. ప్రతి ద్విచక్ర వాహనారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ లేకుండా వాహనం నడపడం ప్రమాదకరమని హెచ్చరించారు. వాహనానికి సంబంధించిన పత్రాలు, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని చెప్పారు. ఇన్సూరెన్స్ లేని వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

## అరుదైన శస్త్రచికిత్సకు ఉపాధ్యాయుల ఆర్థిక సహాయం



**ప్రజాభూమిప్రతినిధి – ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సిఆర్పీగా పని చేస్తున్న షేక్ బాజీ కుమార్తెకు అవసరమైన అరుదైన శస్త్రచికిత్స నిమిత్తం 1,44,500 రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆగిరిపల్లి యుటిఎఫ్ నాయకులు సమకూర్చి మండల విద్యాశాఖ అధికారి సిలారపు హేబేలు ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా ఇంత పెద్ద మొత్తాన్ని దాతృత్వంగా అందించిన మండలంలోని ఉపాధ్యాయులు, యూనిట్ నాయకులను మండల విద్యాశాఖ అధికారి అభినందించారు. అదే విధంగా సిఆర్పీ షేక్ బాజీ తమకు అండగా నిలిచిన ప్రతి ఉపాధ్యాయునికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## 20న పాలకొల్లులో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు

### కళ్యాణోత్సవ కమిటీ అధ్యక్షులు కృష్ణవర్మ



**ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు**

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు ఆర్ఆర్ రైస్ మిల్ పెన్మత్సం రోడ్డు ప్రాంగణంలో ఈనెల 20వ తేదీన టిటిడి దేవస్థానం కల్యాణోత్సవ విగ్రహాలతో జరిగే శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం మహోత్సవం మరియు 21వ తేదీన అన్నవరం సత్యదేవుని విగ్రహాలతో ఉచిత సామూహిక సత్యదేవుని వ్రతాలు కార్యక్రమాలను భక్తులంతా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఉభయ గోదావరి జిల్లాల గోవింద మాల కళ్యాణోత్సవ కమిటీ అధ్యక్షులు కలిదిండి కృష్ణవర్మ కోరారు. ఈ మేరకు ఆయన పాలకొల్లు లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. పెద్ద తిరుపతి, అన్నవరం పండితులతో ఎంతో వైభవంగా జరిగే కల్యాణ మహోత్సవం, అనంతరం తిరుపతి లడ్డూలు, వ్రతాలు అనంతరం సత్యదేవుని ప్రసాదం, అన్న సమారాధన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు మంత్రి నిమ్మల రామానాయుడు, టీటీడీ పాలక మండల్ సభ్యులు అక్కిన మునుకోటేశ్వరరావు సహకారం అందిస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో మేడికొండ శ్రీనివాస్, కటారి నాగేంద్ర కుమార్, యాదవ్ రెడ్డి సత్యం, బీరక ప్రసాద్, కుంపట్ల నాగ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకొల్లు మున్సిపాలిటీకి స్పెషల్ గ్రేడ్ గుర్తింపు : ఆర్డీఓ దాసిరాజు

**ప్రజభూమి ప్రతి నిధి – పాలకొల్లు**

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మున్సిపాలిటీ కి గ్రేడ్ వన్ మున్సిపాలిటీ నుంచి స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా గుర్తింపు లభించినట్లు ఆర్డీవో దాసిరాజు తెలిపారు. విలీన గ్రామాల విషయమై ఆర్డీవో దాసిరాజు మాట్లాడుతూ వాటి విషయం కోర్ట్ పరిధిలో లో ఉందని కోర్టు నిర్ణయం మేరకు నిర్ణయాలు ఉంటాయని తెలిపారు.పాలకొల్లు మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దీనివల్ల నిధులు బాగా పెరిగి మౌలిక సౌకర్యాలు పెరిగి ప్రజలకు సేవలు బాగా అందుతాయి అని ఆయన తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామమోహన్ మాట్లాడుతూ 105 సంవత్సరాల చరిత్ర గల పాలకొల్లు



మున్సిపాలిటీ 60 సంవత్సరాల తర్వాత ప్రత్యేక మున్సిపాలిటీగా గుర్తింపు వచ్చిందని ఇందుకు కారణం మంత్రి రామానాయుడు కృషి అని తెలిపారు. జనసేన నేత బోనం వెంకట నరసయ్య( చినబాబు) మాట్లాడుతూ పాలకొల్లు మున్సిపాలిటీ ప్రత్యేక మున్సిపాలిటీగా గుర్తింపు తెచ్చేందుకు కృషి చేసిన మంత్రి రామానాయుడుకు ఈ సందర్భంగా జనసేన తరపున కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ నాయకుడు కొల్లి కొండ ప్రసాద్ మాట్లాడుతూ పాలకొల్లు మున్సిపాలిటీకి కు ప్రత్యేక గుర్తింపు లభించడం శుభ పరిణామం అని అందుకు మంత్రి రామానాయుడు కు బీజేపీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. టిడిపి నాయకుడు జీవి మాట్లాడుతూ పాలకొల్లు మున్సిపాలిటీ కి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన ఘనతదంతా మంత్రి రామానాయుడుకే చెందుతుందని తెలిపారు. ఈ సమావేశంలో కమిషనర్ బి విజయ సారధి, క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ మీసాల రామచంద్రరావు (రాము), కనకదుర్గ దేవస్థానం చైర్మన్ తులా రామలింగేశ్వరరావు, డిఈ రాజ్ కుమార్, వల్లభ శ్రీనివాస్, మొహమ్మద్ జానీ, సేదుగం సురేంద్ర,ముప్పిరి సత్యనారాయణ, మందాది అవినాష్, అల్లం తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ....

# ధాన్యం సేకరణ అత్యంత పారదర్శకంగా జరుగుతుంది

**జె.సి.టి.నిశాంతి.**



**ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం**

ఖరీఫ్ 2025బి26 సీజన్లో గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ద్వారా డిసెంబర్ 17వ తేదీ వరకు కోనసీమ జిల్లాలో 56,827 మంది రైతుల నుండి రూ 665 కోట్ల విలువగల 2, 80 683 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ. నిశాంతి తెలి పారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు పాత్రికేయుల సమావేశం నిర్వహించి జిల్లాలో అత్యంత పారదర్శకంగా జవాబు దారీతనంతో ధాన్యం సేకరిస్తూ రైతులకు కనీస గిట్టుబాటు ధరలు కల్పించడం జరుగుతోందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం మూడు న్నర లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరణ లక్ష్యంగా నిర్దేశించిందని ఇప్పటికే 2,80,683 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తయినట్లు వెల్లడించారు.ఇప్పటివరకు సుమారు 6503 కోట్లు 55,486 మంది రైతులకు ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా ధాన్యం సొమ్ములు చెల్లించడం జరిగిందన్నారు. దాదాపుగా 98.5% నిధులు 24 గంటల లోపే చెల్లించడం జరిగిందన్నారు. మిగిలిన ధాన్యం సొమ్ములను నేడు తదుపరి బ్యాంక్ బ్యాచ్ నందు ప్రాసెస్ చేయడం జరిగిందన్నారు. రైతు సోదరులకు మద్దతు ధర అందించడం కొరకు ఎంతో నిబద్ధతతో కూడిన పటిష్ట ఏర్పాట్లు చేయడం జరిగిందని సుమారు 96 లక్షల గోనెసంచులను, 2,282 జిపిఎస్ కోఆర్డి నేటర్స్ తో ధాన్యం రవాణా కూడిన వాహనాలను, అదేవిధంగా 5,430 టార్పాలిన్లు రైతులకు ధాన్యం భద్రపరిచేందుకు ఉచితంగా అందిస్తున్నామన్నారు. వీటిని రైతులు సద్వినియోగం చేసుకుని ధాన్యానికి భద్రత కల్పిస్తూ గిట్టుబాటు ధరలు పొందా లని ఆమె ఆకాంక్షించారు. ధాన్యం రవాణా పట్టుబడి ఖర్చులను రైతులు భరించినట్లయితే నేరుగా ప్రభుత్వం వారి బ్యాంక్ ఖాతాలకు ఆయా చార్జీలను చెల్లిస్తుందన్నారు.ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని రైతులు విక్రయించడంలో ఎటువంటి ఇబ్బందులు ఉత్పన్నమైన జిల్లా కార్యా లయమునందు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబ ర్ 83094 32487, మరియు 94416 92275 సంప్రదించి ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు మేరకు 24 గంటల లోపే నాణ్యతకు తగ్గ మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. జిల్లావ్యాప్తంగా 204 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని రైతులు యొక్క సౌక ర్యాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆమె కోరారు. ఎట్టి పరిస్థితులలోనూ దళారులను ఆశ్రయించి మద్దతు ధర కన్నా తక్కువ ధరకు పండించిన ధాన్యాన్ని విక్రయించి నష్టపోవద్దని ఆమె స్పష్టం చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం సేకరణ కేంద్రాల ద్వారా మీ యొక్క ధాన్యాన్ని విక్రయించుకుని వ్యవసాయాన్ని లాభసా టిగా మార్చుకోవాలన్నారు. ప్రతి మండలంలోని రైతు సేవా కేంద్రాలకు ధాన్యం కొనుగోలుకు టార్గెట్లు ఇవ్వడం జరిగిందని కొన్నిచోట్ల టార్గెట్ కు తగ్గట్టుగా ధాన్యం ఉత్పత్తులు లేని పక్షంలో డిమాండ్ ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలకు లక్ష్యాలను సర్దుబాటు చేయడం జరుగుతోందన్నారు. జిల్లాలో రైతుల సౌకర్యార్థం రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా టార్పాలిన్లు ఉచితంగా అందించే ఏర్పాటు చేయడం జరిగిందని ఈ యొక్క ఏర్పా ట్లను రాష్ట్ర స్థాయి అధికారులు ఎంతో ప్రశం సించారన్నారనీ ఈ యొక్క విధానాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసేందుకు ఈ యొక్క నమూనాలు ఆదర్శంగా తీసుకున్నారన్నారు భవన పీనలైజేషన్ స్కీం (బి పి ఎస్) విధానం గూర్చి విస్తృత ప్రచారం చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని అమ్ముడా వైస్ చైర్మన్ జిల్లా జాయింట్ కలెక్టర్ టి. నిషాంతి అన్నారు. అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోని గ్రామ పంచాయతీల్లో అనధికారికంగా నిర్మించిన భవనాలను బిల్డింగ్ పీనలై జేషన్ స్కీమ్ (బీపీఎస్) ద్వారా క్రమబద్ధీరించుకునే దిశగా ఆ భవన యాజమా నులకు అవగాహన కల్పించాలని పంచాయతీ కార్య దర్శులకు సూచించడం జరిగిందన్నారు. బీపీఎస్ - 2025 స్కీము గ్రామ పంచా యతీల్లో అర్హులైన వారు సద్వి నియోగం చేసుకునేలా పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. బీపీఎస్ తో పాటు లే అవుట్ రెగ్యు లేషన్ స్కీమ్ అమలులో ఉందన్న అవగాహన కల్పించాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఓపెన్ స్పేస్ ఖరీదులో మిన హాయింపు పొందవచ్చని ఆమె సూచించారు. గతంలో భవన నిర్మాణ ప్లాన్ లేకుండా నిర్మించిన గృహాల యాజ మాన్యాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ యొక్క అంశాన్ని కూడా విస్తృత ప్రచారం గావించి భవన ఫినలైజేషన్ స్కీము ఇతర పథకాలు సద్వినియోగం చేసుకునేలా పాత్రికేయులకు విన్నవించారు ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరా ల అధికారి అడపా ఉదయ భాస్కర్, జిల్లా మేనేజర్ పౌరసరఫరాల విభాగం పి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మందపల్లి శ్రీ మందేశ్వర స్వామి ఆలయ క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

కొత్తపేట - కోనసీమలో ప్రసిద్ధ దివ్య క్షేత్రంగా పేరుగాంచిన మందపల్లి శ్రీ మందేశ్వర (శనీశ్వర) స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ప్రచురించిన 2026 సంవత్సర క్యాలెండర్ను బుధవారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాలకమండలి సభ్యులతో కలిసి వాడపాలెం ఎమ్మెల్యే కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మందపల్లి శ్రీ మందేశ్వర స్వామి ఆలయం రాష్ట్రవ్యాప్తంగా భక్తుల విశేష ఆదరణ పొందిన పవిత్ర క్షేత్రమని, శనివారం, అమావాస్యలు, శని త్రయోదశి వంటి ప్రత్యేక రోజుల్లో లక్షలాది భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు వస్తారని పేర్కొన్నారు. ఆలయ క్యాలెండర్ ద్వారా భక్తులకు పండుగలు, ఉత్సవాల వివరాలు సులభంగా తెలియజేయడంతో పాటు, ఆలయ మహిమ మరింత విస్తృతంగా ప్రచారం అవుతుందన్నారు. అలాగే ఆలయ అనువంశిక ధర్మకర్త, గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి రాజు ని మందపల్లి ఆలయానికి ఆహ్వానించి, చరిత్రలో నిలిచిపోయేలా ఘనమైన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని గ్రామస్తులకు, ఆలయ అధికారులకు సూచించారు. ఇటువంటి కార్యక్రమాలు ఆలయ అభివృద్ధితో పాటు భక్తుల విశ్వాసాన్ని మరింత బలపరుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో సురేష్, చింతం కృష్ణ, ధరణాల రామకృష్ణ, సిద్ధంశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంతి ఉద్యోగులు సమాజాన్ని లోతుగా అర్థం చేసుకున్న మేధావులు

**-ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ**



**ప్రజా భూమి ప్రతినిధి-ప్రత్తిపాడు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రత్తిపాడు యూనిట్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయంలో పెన్షనర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా ముఖ్య అతిథిగా హాజరై పలువురు విశ్రాంత ఉద్యోగులను బుధవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విశ్రాంత ఉద్యోగులు సమాజాన్ని లోతుగా అర్థం చేసుకున్న మేధావులని పేర్కొన్నారు. ఉద్యోగ జీవితం ఎన్నో ఒత్తిడులు, సమస్యలతో కూడుకున్నదని, వాటిని దాటి ఈ స్థాయికి చేరుకోవడం గొప్ప విషయమని అభినందించారు. ప్రభుత్వ పెన్షన్ ద్వారా కనీస ఆర్థిక భరోసా లభించడం అద ృష్టమని తెలిపారు. రిటైర్మెంట్ అనంతరం జీవితాన్ని ఆనందంగా గడపాలని, అనవసరమైన ఒత్తిడిని వదిలి మనవళ్లతో సమయం గడపాలని సూచించారు. పెన్షనర్ల కోసం ఒక సామాజిక భవనం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చివరగావిశ్రాంతి ఉద్యోగులు అందరికీ పెన్షనర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.

రావులపాలెం మండలంలో

## బాలకార్మికుల గుర్తింపు కోసం ప్రత్యేక తనిఖీలు

**ముగ్గురు బాలకార్మికులను గుర్తించి యాజమానుల పై కేసులు నమోదు.**

**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**



రావులపాలెం - రావులపాలెం మండలంలో బాలకార్మికులను గుర్తించుటకు బుధవారం ప్రత్యేకబృందం పర్యటించింది. అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మనోజ్ పర్యవేక్షణలో ఈ తనిఖీలు నిర్వహించబడ్డాయి. ఈ బృందంలో పోలీస్ డిపార్ట్మెంట్, విద్యాశాఖ అధికారులు, అలెర్ట్ ఎన్జీవో నుంచి జిల్లా కోఆర్డినేటర్ శీల శ్రీను తో పాటు ఇతర సభ్యులు పాల్గొన్నారు. మండల పరిధిలోని వివిధ వర్గాల దుకాణాలు, వాణిజ్య సంస్థలు, కార్యాలయాలను సందర్శించి 18 సంవత్సరాల లోపు వయస్సు కల బాలకార్మికులు ఉన్నారా అనే అంశంపై విస్తృతంగా పరిశీలించారు. తనిఖీల సందర్భంగా యజమానులకు బాలకార్మిక నిషేధ చట్టంపై అవగాహన కల్పించి, చట్టాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని అధికారులు సూచించారు.

18 సంవత్సరాలు పూర్తికాకుండా ఎవరినీ పనిలోకి అనుమతించరాదని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మనోజ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా యజమానులు చట్టం అమలుకు సహకరించేందుకు అంగీకరించారు. తనిఖీల్లో ముగ్గురు ని బాలకార్మికులుగా గుర్తించడంతో సంబంధిత యజమానులపై కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి తనిఖీలు కొనసాగిస్తామని, బాలల హక్కుల పరిరక్షణకు కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

## 40 సం.లుగా గుడిసెల్లో నివసిస్తున్న మామిడికుదురు యానాదులకు ఇళ్ళపట్టాల మంజూరుకు ప్రయత్నం

**-ఎమ్మెల్యే దేవ వరప్రసాద్**

**ప్రజాభూమి ప్రతినిధి-మామిడికుదురు**

మామిడికుదురు మండలం మామిడికుదురు గ్రామంలో గత 40 సం.లుగా ఒక ఎకరా స్మశాన స్థలాన్ని ఆక్రమించుకొని, గుడిసెల్లో నివసిస్తున్న 29 మంది యానాదులకు పట్టాలు మంజూరు చేయలేదు. దానివలన కరెంటు లేదు, రోడ్లు లేవు, పక్క ఇళ్ల నిర్మాణం జరగలేదు. సర్వేనెం. 95, మామిడికుదురు గ్రామం ఒక ఎకరా స్మశానం భూమిని ఆక్రమించుకొని గుడిసె లలో నివసిస్తున్న యానాదుల పరిస్థితి 40 సంవత్సరాలు గడిచినా మారలేదు. సుమారు 5 ఎకరాల భూమి స్మశానం కోసం గ్రామ అవసరాలకు సరిపడ ఉండగా, కేవలం అభ్యంత రకరమైన ఆక్రమణ అనే కారణంతో రెవిన్యూ యంత్రాంగం వారి ఆక్రమణను క్రమబద్ధీకరిం చలేదు, పట్టాలు మంజూరు చేయలేదు. ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ జిల్లా సమీక్షలో మాట్లాడుతూ ప్రత్యేకంగా జిల్లా కలెక్టరుని ఈ ఆక్రమణను క్రమబద్ధీకరించాలని కోరారు. ప్రభుత్వానికి ప్రతిపా దనలు పంపాలని, తద్వారా పట్టాలు ఇవ్వాలని కోరారు. దీనితో జిల్లా యంత్రాంగం స్పందించి, ప్రభుత్వ అనుమతితో పట్టాలు మంజూరు చెయ్యాలని ప్రతిపాదిస్తున్నందుకు జిల్లా యంత్రాం గాన్ని ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అభినందించడం జరిగింది.

## విశ్రాంతి ఉద్యోగుల ఆధ్వర్యంలో ఏలేశ్వరంలో ఘనంగా పెన్షన్స్ డే

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం**



జాతీయ పెన్సిడెన్స్ డేని వివరిస్తూ ఆనాడు ధర్మ స్వరూప్ నఖర సుప్రీంకోర్టులో వేసిన రిట్ పిటేషన్ ద్వారా పెన్షన్ అనేది ఉద్యోగి హక్కుఅని 1982 సంవత్సరం డిసెంబర్ 17వ తేదీన ఇచ్చిన తీర్పు వెలువడి నాటి నుండి ప్రతి సంవత్సరం పెన్షన్స్ డే జరుపుకుంటున్నట్లు విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వి. రామచంద్రరావు కార్యదర్శి ఏవి ప్రసాద్ సలహా కమిటీ సభ్యులు సీనియర్లు అయినా జహరిద్దీన్,వి. ఎస్.అస్మాన్లు నఖరా గూర్చి వెల్లడించారు. బుధవారం స్థానిక విశ్రాంతి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో జరిగిన పెన్షన్స్ డే కార్యక్రమానికి సంఘం అధ్యక్షుడు వి. రామచంద్రావు అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సందరేగా రామచంద్రరావు మాట్లాడుతూ 1982 డిసెంబర్ 17వ తేదీన ఆనాటి సుప్రీంకోర్టు తీర్పుతో దేశమంతా డిసెంబర్ 17వ తేదీని పెన్షన్స్ డేగా విశ్రాంతి ఉద్యోగులు ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న కోశాధికారి తాతారావు ఇబ్రహీం ఖాన్లు సంఘము యొక్క ఐక్యత గురించి వివరించారు. సంఘం మాజీ కార్యదర్శి జోగురాజు మాట్లాడుతూ పెన్షన్స్ అడిషనల్ కౌంటర్ సప్లిన్స్ గూర్చి వివరంగా తోటి ఉద్యోగులకు అర్థం అయ్యే రీతిలో వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పెన్షనర్స్ సానా వెంకటేశ్వరరరావు, వేమరుపాక నారాయణరావు కుటుంబ పెన్షన్ దారులైన ఆర్ భూషణమ్మ వై సుశీల లను ఈ సందరేగా సన్మానించారు. అనంతరం విశ్రాంతి ఉద్యోగులంతా తేనేటివిందు సేవించి జనగణమన గేయంతో కార్యక్రమాన్ని ముగించారు.

## అగ్ని ప్రమాదాల గురించి ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలి

**అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ పి. సూర్యనారాయణ**

**కోతుల గుట్ట ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బందికి అవగాహన**



**ప్రజాభూమి ప్రతినిధి కూనవరం**

అగ్ని ప్రమాదాలపై బుధవారం నాడు మండలంలోని కోతుల గుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్య సిబ్బందికి ఫైర్ స్టేషన్ సిబ్బంది అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాద కేంద్రం అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ పి సూర్యనారాయణ మాట్లాడుతూ ఆకస్మికంగా సంభవించే ప్రమాదాలు పట్ల అప్రమత్తంగా ఉండి ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు,అగ్ని ప్రమాదాలు వివిధ రకాలుగా జరిగే సమయంలో మనం ఎలా స్పందించి ఆ మంటున్న ఆర్పాలనే విషయం తెలుసుకొని ముందుకు వెళ్లాలన్నారు,ముఖ్యంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అలాగే సర్వ సాధారణంగా జరిగే ప్రమాదాలు గమనించి వాటిని నివారించే విధంగా చూడాలన్నారు,ఆసుపత్రుల్లో ఫైర్ కి సంబంధించిన అన్ని రకాల సౌకర్యాలు ఉంచుకోవాలని తెలియజేశారు,గ్యాస్ ప్రమాదాలు జరిగే సమయంలో కూడా మనం ఆ మంటలు అర్పేందుకు దైర్యం తో ముందుకు వెళ్లి ఆ ప్రమాదాన్ని అరికట్టాలని సూచించారు,ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ లీడింగ్ ఫైర్ మాన్ ఎస్ రాంబాబు, సిహెచ్ రమేష్ బాబు, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ సీ,తేజ, వైద్య సిబ్బంది తుష్టి జోగారావు ప్రసాద్,జీవన్ ఎం దుర్గమ్మ,రవితేజ, తులసి, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరంలో ఈ నెల 20న భగత్ సింగ్,చారు మజుందార్ విగ్రహాల ఆవిష్కరణ

**-సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ ఆర్గనైజింగ్ రాష్ట్ర కార్యదర్శి కొసిరెడ్డి గణేష్**

**ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం**




డిసెంబర్ 20 వ తేది శనివారం ఏలేశ్వరంలో సిపిఐ (ఎంఎల్ )వినోద్ మిశ్రా పార్టీ ఆధ్వర్యంలో జరగనున్న షహీద్ భగత్ సింగ్,కామ్రేడ్ చారు మజుందార్ విగ్రహాల ఆవిష్కరణ మహోత్సవానికి భారీ సంఖ్యలో ప్రజానీకం హాజరై విజయవంతం చేయాలని సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కొసిరెడ్డి గణేశ్వరరావు బుధవారం ప్రజలకు విజ్ఞప్తి చేసారు .ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం కోసం ఉరికంబాన్ని ముద్దాడినషహీద్, భగత్ సింగ్ల తోపాటు గా భూమికోసం,భుక్తి కోసం, విముక్తి కోసం అమరుడైన కామ్రేడ్ చారు మజుందార్ విగ్రహాల ఆవిష్కరణకు మేలుకో ఆంధ్ర ప్రదేశ్ కో కన్వీనర్ రమేష్ పట్నాయక్, ఏపీ,ఒరిస్సా ఆదివాసి గిరిజన సంఘం అధ్యక్షులు చండా భూషణం ముఖ్య అతిథులుగా విచ్చేయనున్నారని కొసిరెడ్డి గణేష్ తెలిపారు.ఈ కార్యక్రమం శనివారం ఉదయం 10 గంటలకు ఏలేశ్వరం ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి పలు రకాల గిరిజన నృత్యాలు,వివిధ రకాల సాంస ృతిక కార్యక్రమాలతో భారీ ర్యాలీగా వినోద్ మిశ్రా నగర్ కి చేరికొ ని,ఆ మహనీయుల విగ్రహావిష్కరణ జరిగిన అనంతరం చారు మజుందార్ భవనంలో జరిగే మహాసభ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా నియోజ కవర్గంలో ఏలేశ్వరం నుండి జడ్డంగి అన్నవరం వరకు ఉన్న గిరిజన రహదారి సమస్యతో పాటు ఏలేశ్వరం రూరల్, నగర పంచాయతీలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమం చేపడతామని కొసిరెడ్డి గణేష్ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు గంటేడి నాగమణి,కందుల వరలక్ష్మి,మసిరపు రాజారావు, కం దుల కృపా ప్రసాద్,పలపా సుందరి,కందుల క్రాంతి కుమార్,అనకాపల్లి సూర్య కుమారి,కందుల సునీత,ఎలమర్తి మణి,గుర్రం రాజేశ్వరి,పచ్చిమల్ల సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు ఉచిత దంత వైద్య శిబిరం

**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**

తాళ్లపూడి లో గల శ్రీ సాయి స్ఫూర్తి హాస్పిటల్ నందు పిల్లల విభాగం కు సంభందించి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి ఎ.డి నామా గోపాల్, సి.ఈ.ఓ జి.విజయరాజు, ఎల్. సుధీర్ లు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18, 19, 20 తేదీలలో దంత వైద్య, కంటి వైద్య విబాగాలు, చిన్న పిల్లలు ఎదుర్కొనే అనారోగ్యాలకు సంభందించిన వివిధ వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వ హిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు. పరీక్షలు ఆనంతరం మందులు కూడా ఉచితంగా అందిస్తామన్నారు.

# గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో ముందడుగు

- కూటమి అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పరుగులు పెడుతుంది.
- ఆత్రేయపురం మండలంలో రూ.1.17కోట్లతో తలపెట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.







**ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట**

ఆత్రేయపురం - ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో అభివృద్ధి పరుగులు పెడుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. బుధవారం ఆయన ఆత్రేయపురం మండలంలోని పలు గ్రామాల్లో రూ.1.17కోట్లతో తలపెట్టిన అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా మెర్లపాలెంలో జల జీవన్ మిషన్ నిధులు రూ.23.60లక్షలతో తలపెట్టిన ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించారు. అనంతరం ఆత్రేయపురంలో ఏపీఎస్ఎస్ నిధులు రూ.53 లక్షలతో నిర్మించనున్న మండల విద్యాశాఖ అధికారి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం వద్దిపర్రు గ్రామంలో ప్రధాన మంత్రి గ్రామీణ యోజన నిధులు రూ.20లక్షలతో తలపెట్టిన సీసీ డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తదుపరి బొబ్బర్లంకలో రూ.20.50 లక్షల జలజీవన్ మిషన్ నిధులతో తలపెట్టిన ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్), కాయల జగన్నాధం, ముళ్ళపూడి భాస్కరరావు, కుసంపూడి రామకృష్ణంరాజు, సర్పంచ్ లు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధర్మవరంలో దివ్యాంగుల సమస్యలపై అవగాహన సదస్సు

### దివ్యాంగుల సమస్యలపై అవగాహన సదస్సులో పాల్గొన్న -హరీష్ బాబు

ప్రజా భూమి, ధర్మవరం



దివ్యాంగుల సమస్యల పరిష్కారం, హక్కులపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ధర్మవరం పట్టణం ఎన్ జీ ఓ హెూమ్ లో సక్షమ్ ధర్మవరం శాఖ శ్రీ సత్యసాయి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్యాంగుల సమస్యలపై అవగాహన సదస్సు బుధవారం విజయవంతంగా జరిగింది. ఈ



కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. హరీష్ బాబు మాట్లాడుతూ.. దివ్యాంగులు సమాజంలో గౌరవంగా, స్వావలంబనతో జీవించేలా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యంగా దివ్యాంగుల పెన్షన్లు, వైద్య సహాయం, ఉపాధి అవకాశాలు, గుర్తింపు కార్డులు, రవాణా సౌకర్యాలు వంటి అంశాల్లో పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అందుబాటులో ఉన్నదని, అర్హులైన ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేలా తాము సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సక్షమ్ ధర్మవరం శాఖ ప్రతినిధులు, దివ్యాంగ సంఘాల నాయకులు, స్థానిక నాయకులు మరియు పలువురు దివ్యాంగులు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళన వాల్ పోస్టర్ ఆవిష్కరించిన చిలకం మధుసూదన్ రెడ్డి

ప్రజా భూమి, ధర్మవరం



ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల నందు ఈనెల 21వ తేదీన హిందూ సమ్మేళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ వివేక్ కుళ్లాయప్ప పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో డాక్టర్ వివేక్ కుళ్లాయప్ప హిందూ సమ్మేళనం కార్యక్రమానికి జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ను అతిథిగా ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. అనంతరం హిందూ సమ్మేళనానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను చిలకం చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ సమ్మేళనానికి కులాలకు, వర్ణాలకు అతీతంగా పిల్లలు, పెద్దలు కుటుంబ సమేతంగా రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్త వివేకానంద, 36వ వార్డు జనసేన పార్టీ ఇంచార్జ్ కోటిరెడ్డి రాజారెడ్డి పాల్గొన్నారు.

## విద్యానగర్ లో వార్డు పర్యటన



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలో విద్యానగర్ ప్రాంతంలో మున్సిపల్ చైర్మన్ డిఈ. రమేష్ కుమార్ వార్డు పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు. రహదారులు, కాలువల నిర్మాణం చేపడతామని చెప్పారు. వార్డులో ఉన్న ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వార్డు ప్రజలకు నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో త్వరలో విడుదల కానున్న రూ. 92 కోట్లతో వార్డుల అభివృద్ధి దిశకు తీసుకెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు హనుమంతు, మొదా శివ, వాసు చౌదరి, మారుతి, సచివాలయం సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## కానిస్టేబుళ్లకు స్టైఫండ్ పెంపుపై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హర్షం

ప్రజాభూమి, అనంతపురం ప్రతినిధి



అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ బుధవారం తన కార్యాలయంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కానిస్టేబుళ్ల నియామక ప్రక్రియ పూర్తి చేయడం అలాగే స్టైఫండ్ మూడింతలు పెంచడం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆయన ఒక ప్రకటన ద్వారా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో కానిస్టేబుళ్ల నియామక ప్రక్రియను పెండింగ్ లో పెట్టిపోయారన్నారు. ఇప్పటికే లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కానిస్టేబుళ్ల నియామక ప్రక్రియను కూడా వేగవంతంగా పూర్తి చేశారన్నారు. తాజాగా 5,757 మందికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, హెూం మంత్రి అనితలు నియామక పత్రాలు అందించారన్నారు. అంతేకాకుండా కానిస్టేబుళ్లకు ప్రస్తుతం ఉన్న రూ. 4,500 స్టైఫండ్ ను రూ. 12,500కు పెంచడం హర్షించదగ్గ విషయమన్నారు. దీనిపై పోలీస్ శాఖ మొత్తం సంతోషం వ్యక్తం చేస్తోందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకే తమ కూటమి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని, ఈ విషయంలో ఎలాంటి రాజీపడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. పోలీసుల గౌరవాన్ని పెంచే తమ ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

## వేణురెడ్డిని కలిసిన శిరివరం పంచాయతీ నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం నియోజకవర్గ వైకాపా నేత గుడ్డంపల్లి వేణు రెడ్డిని బుధవారం లేపాక్షి మండలం శిరివరం పంచాయతీ తిరుమల దేవరపల్లి వైకాపా నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ పరిస్థితి గురించి చర్చించారు. అనం తరం వేణు రెడ్డి మాట్లాడుతూ, నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో వ్యవహరించి పార్టీ పురోభివృద్ధికి కృషి చేయాలన్నారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో వైకాపా అభ్యర్థుల విజయం కోసం శక్తివంచనలేకుండా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు మల్లన్న, భాస్కర్, కృష్ణారెడ్డి, సంజీవన్న, సుధాకర్ ,నాగరాజు, బాలకృష్ణ, కొండారెడ్డి, తిప్పన్న, క్రిష్టప్ప, ఆవులప్ప, అశోక్, సురేష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# కొండచుట్టు మండపాన్ని కూల్చకండి

## ఆర్డీవో కార్యాలయానికి, జాతీయ రహదారి పీడీకి వినతి

ప్రజాభూమిప్రతినిధి - నగరి



కొండచుట్టు మండపాన్ని కాపాడాలంటూ ప్రజాప్రతినిధులు బుధవారం ఆర్డీవో కార్యాలయంలో డీఏవో శివకుమార్‌కు వినతిపత్రం అందించారు. వారు వినతి పత్రంలో ఇలా పేర్కొన్నారు. మండపం ఉన్న ప్రాంతంలో రోడ్డు వెడల్పుకు తగిన స్థలం ఆ ప్రాంతంలో ఉన్నందున అక్కడ రోడ్డు ఏర్పాటుచేసుకోవాలన్నారు. ప్రాచీన కట్టడాలు స్మారక చిహ్నాలని మండపాన్ని వదలిపెట్టి ఎదురుగా అవసరమైన స్థలం ఉన్నందున అక్కడ రోడ్డును అధికారులు ఏర్పాటుచేసుకునేలా చెయ్యాలని కోరారు. ఆరు శతాబ్దాలుగా చరిత్రను గుర్తుచేసే కట్టడాన్ని కూల్చివేయడం మంచిది కాదన్నారు. అది 21 మంది దేవతలు ఘననాథుని సాక్షిగా కొలువుదీరే ప్రాంతమని నగరి ప్రజల సెంటిమెంటని దానిని కాపాడుకోవాలన్నారు. మండపం తొలగిస్తే నియోజకవర్గానికి అరిష్టం ఏర్పడే అవకాశం కూడా ఉందని ప్రజలు భావిస్తున్నారన్నారు. పలు రాష్ట్రాల నుంచి వచ్చి ఉత్సవాలు వీక్షించడం, మండపంలోని వినాయకుని దర్శించుకోవడం అనాదిగా వస్తున్న ఆచారమన్నారు. ఈ ఉత్సవాల్లో కలుసుకునేందుకు నియోజకవర్గం నుంచే కాకుండా తిరుపతి జిల్లా నారాయణవనం నుంచి, తమిళనాడు ఆలయాల నుంచి దేవతలు ఊరేగింపుగా చేరుకుంటారన్నారు. ఈ ఉత్సవాలను నిర్వహించేందుకే ఆరు శతాబ్దాల క్రితం సాళువ రాజులు మండపం నిర్మించి వినాయకుని ప్రతిష్ఠించినట్లు చరిత్ర చెబుతోందన్నారు. వారి కాలం తరువాత కార్వేటినగరం జమీందార్లు, ఆపై పాళేగార్లు ఈ మండపాన్ని పరిరక్షిస్తూ వస్తున్నారన్నారు. ఇలా పలువురు కొన్ని వందల యేళ్లుగా మండపాన్ని పరిరక్షిస్తూ దాని విశిష్ఠతను కాపాడుకుంటూ వస్తున్నారన్నారు. అలా కాపాడుకుంటూ వచ్చిన చారిత్రక చిహ్నాన్ని ప్రస్తుతం రోడ్డు వెడల్పులో తొలగించడం అంటే పూర్వీకులు కాపాడిన చరిత్రను కాపాడుకోవటంలో నగరి నియోజకవర్గ ప్రజలందరూ విఫలమైనట్లే అన్నారు. ఇంతటి ప్రాచుర్యం కలిగి గత చరిత్రకు సాక్ష్యంగా ఉన్న ఈ మండపం తొలగిం పుకు వచ్చే నెల 20వ తేదీ వరకు గడువు ఇచ్చినట్లు ప్రకటించారని ఇది రానున్న ఏడాదికి మాత్రమే ఉత్సవాలు జరుపుకునేందుకు గడువు ఇచ్చినట్లు తెలుస్తోందన్నారు. ప్రజలు ఈ అంశాన్ని జీర్ణించుకోలే కపోతున్నారు. తమవద్దకు వచ్చి ఆందోళన వ్యక్తం చేశారన్నారు. వారి తరపున తాము వినతులు సమర్పిస్తున్నామన్నారు. కనుక చారిత్రక విశిష్ఠతను కాపాడటం అందరి బాధ్యతని భావించి మండపానికి ఎదురుగా రోడ్డుకు అవసరమైనంత స్థలం ఉన్నందున మండపానికి ఎలాంటి హానీ జరగకుండా రోడ్డును నిర్మించుకోవాలని కోరారు. పూర్వీకుల విశిష్ఠ నిర్మాణాలను కాపాడుకోవాల్సి బాధ్యత కూడా వారి వారసులుగా మాపై ఉందన్నదే మా అభీష్టమని విన్నవించుకున్నారు.

**జాతీయ రహదారి అధికారులకు పోస్టల్ ద్వారా వినతి**

జాతీయ రహదారి ప్రాజెక్టు డైరెక్టర్ రవీంద్రరావుకు ప్రజల అభీష్టం మేరకు మండపాన్ని కూల్చరాదంటూ ప్రజాప్రతిదులు మున్సిపల్ ఛైర్మన్ పీజీ నీలమేఘం, వైస్‌చైర్మన్ వెంకటరత్నం, ఎంపీపీ భార్గవి, వైస్‌ఎంపీపీ కన్నియప్ప, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కోఆప్షన్ సభ్యులు రిజిష్టర్ పోస్టుజిద్వారా వినతులను సమర్పించారు.

# బిపీఎస్, ఎల్ఆర్ఎస్ పై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

- క్రమబద్ధీకరణపై ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలి
- నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఐదుగురు ప్లానింగ్ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు
- టౌన్ ప్లానింగ్ రీజనల్ డైరెక్టర్ సంజీవ్ కుమారన్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా తీసుకొచ్చిన బిపీఎస్, ఎల్ఆర్ఎస్ లో పట్ల ఎవరూ నిర్లక్ష్యంగా వ్యవహరించినా కఠిన చర్యలు తీసుకొంటామని టౌన్ ప్లానింగ్ రీజనల్ డైరెక్టర్ సంజీవ్ కుమారన్ హెచ్చరించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయ సమీపంలో ఉన్న టిటిడి కళ్యాణమంటపంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునతో కలిసి టౌన్ ప్లానింగ్ అధికారులు, స్పందితో పాటు ఎల్.టి.పి. లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూపురం పురపాలక సంఘంతో పాటు మడకశిరా, పెనుకొండ, పుట్టపర్తి, ధర్మవరం, కదిరి పురపాలక సంఘాల అధికారులతో ఆయా పురపాలక సంఘాల వారీగా సమీక్షించారు. హిందూపురం పురపాలక సంఘంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన 5 మంది ప్లానింగ్ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులను జారీ చేయాలని ఎసిపి చంద్రమ్మకు అదేశించారు. అనంతరం సంజీవ్ కుమారన్ మాట్లాడుతూ, పురపాలక సంఘాల్లో అనుమతి లేని భవనాలు, అదనపు అంతస్తులు, అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చాలని ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు భవనాల యజమానులు 1985 జనవరి 1 నుంచి 2025 అగస్టు 31 వరకు నిర్మించిన అనుమతి లేని, నిబంధనలకు విరుద్ధమైన భవనాలను క్రమబద్ధీకరించుకోవచ్చన్నారు. అదే విధంగా అక్రమ లేఅవుట్ లను క్రమబద్ధీకరించుకోవడానికి ఎల్ఆర్ఎస్ పథకం తీసుకు రావడం జరిగిందని తెలిపారు. ఈ రెండు పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు పోవాల్సిన బాధ్యత ప్లానింగ్ కార్యదర్శులతో పాటు ఎల్.టి.పి.లపై ఉందన్నారు. ఒక సచివాలయ పరిధిలో 300 నుంచి 400 వరకు గృహాలు ఉంటాయని, క్షేత్రస్థాయిలో పని చేస్తున్న ప్లానింగ్ కార్యదర్శులు ప్రతి ఇంటిని పరిశీలన చేసి, ఇంటి నిర్మాణాలకు అనుమతులు తీసుకున్నారా, తీసుకొని ఉంటే నిర్మాణం నిబంధనలు అతిక్రమించారా అన్న విషయాలను సమగ్రంగా పరిశీలన చేయాలన్నారు. నిబంధనలు అతిక్రమించి నిర్మాణాలు చేసిన వాటితో పాటు అనుమతులు లేని భవనాలను గుర్తించి. వారందరూ బిపీఎస్ ద్వారా అనుమతులు తీసుకొనే విధంగా అవగాహన కల్పించాలన్నారు. అప్పటికీ వినక పోతే ఆ భవనాలను కూల్చాడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం చాలా కఠినంగా వ్యహరిస్తున్నదన్నారు. అదే విధంగా అనుమతులేని లేఅవుట్లను గుర్తించి. లేఅవుట్ వేసిన వారితో చర్చించి ఎస్ఆర్ఎస్ పథకం ద్వారా అనుమతులు పొందే విధంగా చూడాలన్నారు. అనుమతులు పొందని వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ఆయా పురపాలక సంఘాల్లో అక్రమ భవనాలతో పాటు లే అవుట్లు సక్రమం కావాలన్నారు. ఇందులో ఎవరూ నిర్లక్ష్యంగా వ్యవహరించినా వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. దీనిపై ప్రతి రోజు సెల్ కాన్ఫిరెన్స్ ద్వారా సమీక్షలు నిర్వహిస్తామని, వారి వారి పరిధిలో ప్రతి రోజు ప్రగతి ఉండాలన్నారు. ఈ సమావేశంలో ఎసిపిలో సునీల్ రాజ్,చంద్రమ్మ, ధర్మరాజు, టిపిఓలు అబ్దుల్ సత్తార్, అలివేలమ్మ, సాయి ప్రసాద్ తో పాటు టౌన్ అధికారులు, ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# "అల్లూరికి అండగా నిలిచిన ఫజులుల్లా ఖాన్ – షేక్ మదీనా" పుస్తకావిష్కరణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణం లోని డీఎస్పీ కార్యాలయంలో బుధవారం పట్టణ డీఎస్పీ మహేష్ అధ్యక్షతన భారతీయ తెలుగు సాహిత్య అకాడమీ అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు కల్లూరు ఉమర్ ఫారూఖ్ ఖాన్ ఆధ్వర్యంలో రచయిత సయ్యద్ నసీర్ అహ్మద్ రచించిన 'అల్లూరికి అండగా నిలిచిన ఫజులుల్లా ఖాన్ – షేక్ మదీనా" పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సీఐ రాజగోపాల్ నాయుడు, రూరల్ సర్కిల్ సిఐ జనార్ధన్, కవులు, రచయితలు రాజశేఖర్ రెడ్డి, ఏటిగడ్డ అశ్వర్థనారాయణ, గంగాధర్, మౌలానా సాజిద్, మౌలానా ఇర్ఫాన్, మౌలానా ఉబేదుల్లా, హుసేన్, జామియా మసీదు వైస్ ముతవల్లీ ఫారూఖ్., అబూ హురైరా మసీదు ముతవల్లీ అన్సార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటిష్ బానిస సంకెళ్లు ఛేదించడానికి పోరాడిన అల్లూరి సీతారామరాజు కు ఫజులుల్లా ఖాన్ వెన్నుదన్నుగా నిలిచారని కొనియాడారు. అల్లూరి సీతారామరాజు కు ఫదులుల్లా ఖాన్ అండగాని నిలిచారన్నారు. సీతారామరాజుకు వెన్నుదన్ను గా నిలిచి స్వాతంత్ర్య ఉద్యమం లో సహకరించిన పోలవరం డిప్యూటీ కలెక్టర్ అల్లూరికి అండగా నిలిచిన ఫజులుల్లా ఖాన్ గురించి ఈ పుస్తకం మానవీయ సందేశాన్ని, మత సామరస్య సందేశాన్ని దేశభక్తి సందేశాన్ని అందించారని తెలిపారు. ఫజులుల్లా ఖాన్ జ్ఞాపకార్థం ఫజులుల్లా బాద్ గా ఊరి పేరును ప్రజలు పెట్టారని, ఫజులుల్లా ఖాన్ సుబ్రహ్మణ్యేశ్వర ఆలయాన్ని నిర్మించి ఆలయ బాగోగులు, ఆలయ నిర్వహణ కు తన 15 ఎకరాల భూమిని దానం చేయడం మత సామరస్యానికి నిదర్శనంగా నిలుస్తోందని తెలిపారు. పుస్తకావిష్కరణ అనంతరం మత సామరస్యం పరమత సహనం గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన కవులు, రచయితలు పాల్గొన్నారు.

# 19న జిల్లా సాధన ర్యాలీని జయప్రదం చేయాలి

### -ప్రజాసంఘాల మద్దతు కూడగట్టుకుంటున్న నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్




హిందూపురం జిల్లా సాధన సమితి, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన తలపెట్టిన వారి ప్రదర్శనకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇచ్చి జయప్రదం చేయాలని జిల్లా సాధన సమితి నాయకులు కోరారు. 19వ తేదీ శుక్రవారం అమరజీవి పొట్టి శ్రీరాములు సర్కిల్ నుండి గురునాథ్ సర్కిల్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా బుధవారం జిల్లా సాధన సమితి అధ్యక్షులు ఇందాద్ ఆధ్వర్యంలో నాయకులు శ్రీరాములు, బాలాజీ మనోహర్, ఉమర్ ఫారూఖ్ ఖాన్ తదితరులు ప్రజా సంఘాలు, రాజకీయ నాయకులను కలిసి మద్దతు కూడా కట్టారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులను కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం తెలపాలని కోరారు. జామియా మసీద్ కమిటీ ముతవల్లి అస్లాం ఖాన్, సభ్యులు మెంబర్స్ ఇందాద్, అస్లాం, బాబా, రెహ్మాన్, కురుబ సంఘం అధ్యక్షులు, కమిటీ సభ్యులు గంగాధర్, లక్ష్మీనారాయణ, నాయీబ్రాహ్మణ సంఘం నరసింహమూర్తి, రమేష్, నాగేంద్ర, సుబ్బరాయుడు తదితరులు కలిశారు. ఈ సదర్భంగా ఆయా నాయకులు మాట్లాడుతూ, హిందూపురం ప్రజల చిరకాల కోరిక వాంఛ జిల్లా ఏర్పాటు కావడమని, ఇప్పుడు పోరాడక పోతే ఎప్పుడు జిల్లా రాదని, ఇప్పుడు కలిసి కట్టుగా పోరాడి సాధిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాధన సమితి నాయకులు జమీల్, బాబావలి, అమానుల్లా, కదిరిష్, నూర్ మొహమ్మద్, అతిక్ నరసింహమూర్తి, రమణ, భరత్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరంలో విశ్రాంత ఉద్యోగుల దినోత్సవం ఘనంగా నిర్వహణ

### -విశ్రాంత ఉద్యోగుల సేవలు అమూల్యమైనవి -హరీష్ బాబు

### -విశ్రాంత ఉద్యోగుల అనుభవం సమాజానికి మార్గదర్శకం.. హరీష్ బాబు





ప్రజా భూమి, ధర్మవరం

ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ధర్మవరం శాఖ ఆధ్వర్యంలో విశ్రాంత ఉద్యోగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ధర్మవరం పట్టణంలోని ఎన్జీఓ హెూమ్స్‌లో సీనియర్ విశ్రాంత ఉద్యోగులకు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు హాజరై మాట్లాడుతూ.. ప్రభుత్వ వ్యవస్థ బలోపేతానికి విశ్రాంత ఉద్యోగులు చేసిన సేవలు అమూల్యమైనవని అన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం కూడా సమాజానికి దిశానిర్దేశం చేసే అనుభవం, విజ్ఞానం విశ్రాంత ఉద్యోగులకే సొంతమని పేర్కొన్నారు. యువతకు వారు ఆదర్శప్రాయులని, వారి సూచనలు, సలహాలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయని హరీష్ బాబు అన్నారు. ఈ సందర్భంగా సుదీర్ఘ కాలం ప్రభుత్వ సేవలో నిబద్ధతతో పనిచేసి ప్రజలకు సేవలందించిన విశ్రాంత ఉద్యోగులను స్మరించుకుంటూ, వారి సేవలను కొనియాడుతూ సన్మానాలు అందజేశారు. అలాగే విశ్రాంత ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. భవిష్యత్తులో కూడా విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు, సభ్యులు, సీనియర్ ఉద్యోగులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

# సరిహద్దులు దాటిన శ్రమ- వ్యవస్థల మధ్య నలిగిన వలసదారుడు...

- అభ్యుదయ వేదిక జిల్లా ఉపాధ్యక్షులు కుప్పం వాసుదేవా చారి
- అంతర్జాతీయ వలసదారుల దినోత్సవం సందర్భంగా విమర్శనాత్మక వ్యాసం



ప్రజా భూమి తొండూరు:
ప్రపంచం గ్లోబలైజేషన్ అంటూ గర్వంగా మాట్లాడుకుంటోంది. మూలధనం సరిహద్దులు దాటుతుంది, వస్తువులు దేశాలు దాటుతాయి, సేవలు ఖండాలు దాటుతాయి. కానీ అదే ప్రపంచం, జీవనావసరాల కోసం సరిహద్దులు దాటే మనిషిని మాత్రం అనుమానంగా చూస్తోంది. ఇదే వలసదారుడి విషాదం, ఇదే వ్యవస్థల ద్వంద్వ వైఖరి.

**వలస – వ్యక్తిగత జనిర్ణయం కాదు, పాలన వైఫల్యం**

వలసను చాలాసార్లు వ్యక్తిగత ఎంపికగా చూపిస్తారు. కానీ వాస్తవానికి అది ప్రభుత్వాల పాలనా వైఫల్యానికి ఫలితం. గ్రామీణ ఉపాధి కల్పించడంలో విఫలం, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడంలో నిర్లక్ష్యం, విద్య–ఉపాధి మధ్య సమన్వయ లోపం – ఇవన్నీ ప్రజలను తమ నేల విడిచిపెట్టి వలస బాట పట్టేలా చేస్తున్నాయి. వలసదారుడు తప్పు కాదుబీ వలసకు నెట్టే పరిస్థితులే ప్రశ్నించాల్సినవి.

**అభివృద్ధి పేరుతో శ్రమ దోపిడీ**

నగరాల అభివృద్ధి కథనాల్లో వలసదారుడి పేరు ఉండదు. ఆకాశహర్మ్యాలు, మెట్రోలు, రహదారులు, పరిశ్రమలు – ఇవన్నీ వలసదారుల చెమటతో నిర్మితమైనవే. తక్కువ వేతనం, భద్రతల లేమి, సంఘటితంగా మాట్లాడే హక్కు లేకపోవడం – ఇదంతా 'అభివృద్ధి అవసరం' అంటూ న్యాయీకరించబడుతోంది. ఇది అభివృద్ధి కాదుబీ ఇది వ్యవస్థబద్ధమైన శ్రమ దోపిడీ.

**చట్టాల నీడలో హక్కుల హీనత**

కాగితాలపై కార్మిక చట్టాలు ఉన్నాయి. అంతర్జాతీయ ఒప్పందాలు ఉన్నాయి. కానీ వలసదారుడి జీవితంలో అవి అమలుకావు. పని గంటలు, వేతన భద్రత, నివాస హక్కు, ఆరోగ్య సంరక్షణ %–% అన్నీ యజమాని దయపై ఆధారపడుతున్నాయి. చట్టం ఉందని చెప్పుకోవడం తప్ప, అది వలసదారుడి పక్షాన నిలబడటం లేదు.

**భయమే పాలన సాధనం**

వలసదారుడిని నియంత్రించే ప్రధాన ఆయుధం భయం. "మాట్లాడితే పని పోతుంది" "ఎదిరిస్తే దేశం విడిచిపోవాలి" ఈ భయాన్ని వ్యవస్థే పెంచుతోంది. హక్కుల కోసం గొంతెత్తే వలసదారుడు 'అవాంఛనీయుడు'గా ముద్ర వేయబడుతున్నాడు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమైన పరిస్థితి.

**సంస్కృతుల కలయిక కాదు, రాజకీయ లక్ష్యం**

వలసను కొన్ని రాజకీయ శక్తులు భయంగా చిత్రీకరిస్తున్నాయి. ఉద్యోగాలు పోతాయంటూ, భద్రత ముప్పంటూ, వలసదారులపై నిందలు మోపుతున్నాయి. నిజానికి వలసదారులు సమస్య కాదుబీ సమాన వనరుల పంపిణీ లోపమే అసలు సమస్య. వలసదారుడిని బలిపశువుగా మార్చి, అసలైన ప్రశ్నల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడం రాజకీయ లాభం కోసం జరుగుతోంది.

**మానవ హక్కుల వరీక్షగా వలస**

అంతర్జాతీయ వలసదారుల దినోత్సవం ఒక ప్రశ్నపత్రం. రాష్ట్రం తన పౌరులను గౌరవంతో బతకనివ్వగలుగుతోందా? అభివృద్ధి మోడల్ మానవ కేంద్రితమా? లేక మూలధన కేంద్రితమా? వలసదారుడిని హక్కులున్న పౌరుడిగా చూస్తున్నామా, లేక అవసరమైనంత వరకే వాడుకునే శ్రమగా చూస్తున్నామా? సరిహద్దులు దేశాలకు ఉండొచ్చు. కానీ న్యాయానికి ఉండకూడదు. వలసదారుడి హక్కులు కాపాడబడే వరకు, ఈ ప్రపంచ అభివృద్ధి కథనం అసంపూర్ణమే.

# దేశం సుభిక్షంగా ఉండాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

## ఘనంగా వైఎస్ షర్మిల రెడ్డి 51 జన్మదిన వేడుకలు - కేక్ కట్ చేసిన నియోజకవర్గ ఇన్చార్జ్

ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి 51 వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఘనం గా నిర్వహించారు. ముందుగా వైయస్ షర్మిల చిత్రపటానికి పాలాభిషేకం చేసి, అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఆయన రక్తదానం చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వైఎస్ షర్మిల రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బలపడుతుందన్నారు. జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు పోటీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామ న్నారు.





ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి నడిచిన అడుగుజాడలలో నడిచిన షర్మిలారెడ్డి అడుగుజాడలలో మేము కూడా నడుస్తున్నామన్నా రు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అధికారంలోకొస్తే ప్రజలకు మేలు జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శివ కళ్యాణ్ రెడ్డి, పులివెందుల పట్టణ అధ్యక్షుడు బోనాల ఖాదర్, పట్టణ మహిళా అధ్యక్షురాలు విజయ, ఉపాధ్యక్షుడు చంద్రబాబు, వేముల అధ్యక్షులు వెంకటేష్ బాబు, రాష్ట్ర మైనారిటీ సెక్రటరీ మాబు, జిల్లా జాయింట్ సెక్రటరీ సాయి కు మార్ రెడ్డి, పులివెందుల ముస్లిం మైనార్టీ సెక్రటరీ అబ్దుల్ సమ్మద్, వైద్య సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యురేనియం ప్రభావిత గ్రామాల సమస్యలపై పార్లమెంటులో ధ్వజమెత్తిన ఎంపి అవినాష్ రెడ్డి

## త్యాగాలు చేసిన రైతుల సమస్యలను పట్టించుకోని యురేనియం సంస్థ

ప్రజాభూమి,పులివెందుల
యురేనియం కార్పొరేషన్ తన నియోజకవర్గంలో రైతులకు ఉన్న సమస్యలపై వ్యవహరిస్తున్న తీరుపై ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పార్లమెంట్ లో గళమెత్తారు. దేశంలోనే అత్యధిక యురేనియం నిల్వలు నా పార్లమెంటు నియోజకవర్గం కడపలోనే ఉన్నాయని,గత 18 సంవత్సరాలుగా నా నియోజక వర్గంలోని తుమ్మలపల్లిలో యురేనియం కార్పొరేష న్ మైనింగ్, ప్రాసెసింగ్ ప్లాంటు నిర్వహిస్తోందన్నారు. జాతీయ అవసరాల నిమిత్తం ఆరు గ్రామాలకు చెందిన మా ప్రజలు తమ భూములను ఇచ్చారని, యురేనియం వల్ల తీవ్రమైన రేడియేషన్ సమస్యలు వస్తాయన్న ప్రచారం ఉన్నా వాళ్లు తమ భూముల ను అందించి త్యాగాలు చేశారన్నారు. కానీ యురేనియం కార్పొరేషన్ అక్కడి ప్రజలపై ఎటువంటి గౌరవం చూపడం లేదన్నారు. త్యాగం చేసిన రైతులను పట్టించుకునే నాథుడే కరువ



య్యారన్నారు వారి సమస్యలు, ఫిర్యాదుల పట్ల ఎటువంటి చిత్తశుద్ధి చూపడం లేదని,టెయిలింగ్ పాండ్‌లోకి ప్రమాదకరమైన రసాయనాలు పంపుతున్నారని సంబంధిత మంత్రి దృష్టికి తీసుకొచ్చానని ఆయన తెలిపారు. టెయిలింగ్ పాండ్ ఉన్న కొట్టాల గ్రామాన్ని ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇచ్చి వేరే చోటికి షిఫ్ట్ చేయాలని మంత్రి విన్నవించానని,అంతేకాకుండా భూసేకరణ, భూములు ఇచ్చిన వారికి ఉద్యోగాలు ఇచ్చే అంశంలో ఇంకా సమస్యలు అలానే ఉన్నాయని ఆయన తెలిపారు. అక్కడ వారి ఆరోగ్య సమస్యల ను కూడా లెక్కచేయకుండా భూములిచ్చిన రైతులు, ప్రజల త్యాగాలను దృష్టిలో ఉంచుకుని సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా ప్రభు త్వం చర్యలు తీసుకోవాలి అని కోరారు.

# సమానత్వానికి ప్రతిజ్ఞ - నినాదమా? నిజమా?

**వైస్సార్సీపీ కడప జిల్లా ఉపాధ్యక్షుడు డి వి శశికాంత్ రెడ్డి - మైనారిటీ హక్కుల దినోత్సవం**

ప్రజా భూమి తొండూరు:
భారతదేశం విభిన్నతకు ప్రతీకగా చెప్పబడుతుంది. మతాలు, భాషలు, సంస్కృతుల సమ్మేళనమే దేశ బలమని తరచూ గర్వంగా పలుకుతాం. కానీ ఈ గర్వోక్తుల వెనుక ఉన్న వాస్తవం ఏమిటి? మైనారిటీ వర్గాలకు రాజ్యాంగం హామీ ఇచ్చిన హక్కులు నిజంగా అమలవుతున్నాయా అనే ప్రశ్నకు సమాధానం ఇంకా అస్పష్టంగానే ఉంది. ప్రతి సంవత్సరం డిసెంబర్ 18న మైనారిటీ హక్కుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. 1992లో ఐక్యరాజ్యసమితి ప్రకటించిన మైనారిటీల హక్కుల ప్రకటనకు గుర్తుగా ఈ దినం ఏర్పడింది. అయితే ఈ దినోత్సవం మనకు ఆత్మసంతృప్తినే మిగుల్చుతోందా? లేక ఆత్మపరిశీలనకు దారితీస్తుందా? అన్నదే అసలు ప్రశ్న. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 15, 29, 30లు మైనారిటీలకు సమానత్వం, వివక్ష నిషేధం, విద్యా–సాంస్కృతిక స్వేచ్ఛలను హామీ ఇస్తాయి. కానీ రాజ్యాంగ పుటల్లో ఉన్న హక్కులు, జీవన వాస్తవాల్లో కనిపించకపోతే అవి కేవలం సూత్రాలుగానే మిగిలిపోతాయి. విద్య, ఉపాధి, ఆరోగ్యం, భద్రత వంటి కీలక రంగాల్లో మైనారిటీ వర్గాలు ఇప్పటికీ వెనుకబాటుతనాన్ని ఎదుర్కొంటున్నాయి. సామాజిక వివక్ష, మతపరమైన అపోహలు, రాజకీయ ధ్రువీకరణ వంటి అంశాలు మైనారిటీల భద్రతను ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయి. హక్కుల




పరిరక్షణ పేరుతో రూపొందే విధానాలు కాగితాలకే పరిమితమవుతున్నాయా అనే సందేహం బలపడుతోంది. సంక్షేమ పథకాలు ఉన్నా, అవి చేరాల్సిన వారికి చేరుతున్నాయా అన్న ప్రశ్నకు స్పష్టమైన జవాబు లేదు. ముఖ్యంగా, మైనారిటీ హక్కులను "ప్రత్యేక సౌకర్యాలు"గా చిత్రీకరించే ధోరణి ప్రమాదకరం. అవి ప్రత్యేక హక్కులు కాదుబీ సమాన అవకాశాల కోసం అవసరమైన సాధనాలు మాత్రమే. ఒక వర్గం అభివృద్ధి చెందితే దేశం బలహీనపడదుబీ ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది అనే సత్యాన్ని మనం విస్మరిస్తున్నాం."విభిన్నతలో ఏకత్వం" అనే నినాదం పుస్తకాలకే పరిమితమైతే ప్రయోజనం లేదు. అది విధానాల్లో, పాలనలో, ప్రజల ఆలోచనల్లో ప్రతిబింబించాలి. మైనారిటీ హక్కులను గౌరవించడం అంటే రాజ్యాంగాన్ని గౌరవించడమేబీ మానవ గౌరవాన్ని కాపాడటమే. అందువల్ల మైనారిటీ హక్కుల దినం మనకు పండుగ కాదు – ఒక ప్రశ్న. మన ప్రజాస్వామ్యం ఎంతవరకు సమానత్వాన్ని ఆచరిస్తోంది?మన సమాజం ఎంతవరకు భయరహితంగా జీవించే వాతావరణాన్ని కల్పిస్తోంది? ఈ ప్రశ్నలకు నిజాయితీగా సమాధానం చెప్పగలిగినప్పుడే మైనారిటీ హక్కుల దినానికి అర్థం వస్తుంది. అప్పటివరకు ఇది ఒక గుర్తు చేసే రోజు మాత్రమే – మార్పు వచ్చిన రోజు కాదు.

# విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ధ్వంసం..కాపర్ వైరు చోరీ

ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణ పల్లి గ్రామం సమీపంలోని తోటలో ట్రాన్స్ఫార్మర్ ధ్వంసం చేసి దాంట్లో ఉన్న కాపర్ వైర్ ఎత్తుకెళ్లిన సంఘటన చోటుచేసుకుంది. రైతు కొమ్మ రఘునాథ్ రెడ్డి తోటలో బుధవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తు లు ట్రాన్స్ఫార్మర్ పగలగొట్టి దాంట్లో ఉన్న కాపరు వైరు, ఆయిల్ ను ఎత్తుకెళ్లినట్లు రైతు తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు రైతు తెలిపారు. కాపర్ వైర్ దొంగలు మరలా విరుచుకుపడుతుండడంతో రైతులు భయభ్రాంతులకు గురవుతున్నారు. చోరీలపై గట్టిగా ఉంచి వారిని అదుపులోకి తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



# పెన్షన్ సౌలభ్యాల చెల్లింపులో ప్రభుత్వ తీరు సరికాదు

## -ఎస్టీయు నాయకుడు పి.రమణారెడ్డి



ప్రజాభూమి పోరుమామిళ్ల :
పదవీ విరమణ చెందిన ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక ప్రయోజనాల చెల్లింపుల విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు తీవ్ర ఆక్షేపణీయమని ఎస్టీయు నాయకుడు పి.రమణారెడ్డి పేర్కొన్నారు. కలసపాడులో రమణారెడ్డి మాట్లాడుతూ ముప్పై, నలభై సంవత్సరాలు ఉద్యోగ, ఉపాధ్యాయులుగా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రభుత్వ పథకాలను, కార్యక్రమాలను,లక్ష్యాలను ప్రజలకు చేరువ చేయడంలో విశేష సేవలు అందించి,పదవీ విరమణ చేసిన వారికి అన్ని రకాల ఆర్థిక ప్రయోజనాలను అందించి సగౌరవంగా ఇంటికి సాగనంపాల్సిన బాధ్యతను ప్రభుత్వం విస్మరించిందన్నారు. పదవీ విరమణ చెందిన తరువాత రావాల్సిన గ్రాట్యూటి, హాఫ్ పే లీవ్ ఎన్ క్యాష్మెంట్,జడ్పీపిఎఫ్, ఏపీజిఎల్ఐ ఫైనల్ పేమెంట్స్ చెల్లింపులు సంవత్సరాల తరబడి, నెలల తరబడి పెండింగ్ లో పెట్టడం ఎంతవరకు సబబో ఆలోచించాలన్నారు.పదవీ విరమణ చెందిన తరువాత వచ్చే మొత్తంతో ఏదైనా కుటుంబ అవసరాలు లేదా పిల్లల పెళ్లిళ్లు చేయాలనుకునే వారి కలలను ప్రభుత్వం కల్లలు చేస్తుందన్నారు. పెన్షనర్స్ దినోత్సవం రోజైనా ప్రభుత్వం స్పందించి,పెన్షనర్స్ ఆర్థిక ప్రయోజనాల చెల్లింపులో చొరవ తీసుకుని చెల్లింపులు జరిపేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇలా సంవత్సరాల తరబడి చెల్లింపులు చేయకపోతే పెన్షనర్లు నడిరోడ్డున పడి దయనీయ పరిస్థితుల్లో బ్రతుకులు వెళ్లదీయవలసి వస్తుందన్నారు. పదవీవిరమణ చెందిన రోజే అన్ని రకాల ఆర్థిక ప్రయోజనాలతో పాటు పెన్షన్ మంజూరయ్యేలా ఒక నిర్దిష్ట కార్యాచరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# జాతీయ ఉపాధి హామీ పథకం నిర్మూలించాలని కుట్ర చేస్తూ, గాంధీ పేరును కూడా తొలగించడం దుర్మార్గం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి అన్వర్



ప్రజాభూమి పోరుమామిళ్ల :
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పూర్తిగా నిర్వీర్యం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తూ, ఈ పథకం నుంచి గాంధీ పేరును తొలగించడం దుర్మార్గమని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి అన్వర్ ఆక్షేపణ చేశారు. యూపీఏ హయాంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించి భారతదేశంలో వెనుకబడిన ప్రాంతాలకు మరియు ఎలాంటి నైపుణ్యం లేని కూలీలకు వెసులుబాటు అయ్యే విధంగా భారతదేశంలోనే చట్టబద్ధత కలిగిన ఏకైక పథకమైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ను నిర్వీర్యం చేసే దానికి మోడీ ప్రభుత్వం కంకణం కట్టుకుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఈ ప్రభుత్వ ఈ పథకానికి 90 శాతం కేంద్రం నిధులు కేటాయిస్తే కేవలం 10 శాతం మాత్రమే రాష్ట్రాలు భరించే విధంగా రూపకల్పన చేశారని ఆయన గుర్తు చేశారు. కానీ ఇప్పుడు 60 శాతం కేంద్రం 40 శాతం రాష్ట్రాలపై పెనుబారం మోపుతూ కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసే దానికి కుట్ర చేస్తుందని ఆయన అన్నారు. ప్రపంచం గర్వించదగ్గ నాయకుడు మన జాతిపిత, మహాత్మా గాంధీ పేరును కూడా తొలగించి, స్వాతంత్ర సమరయోధులు జాతీయ నాయకుల చరిత్రను చెరిపివేయాలని కుళ్లు కుతంత్రాలతో బిజెపి, ఆర్ఎస్ఎస్ వ్యవహరిస్తున్నాయని దీనికి మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ పథకం పని దినాలను 120 రోజులకు పెంచి దినసరి కూలీ పెంచకుండా ప్రజల్ని మభ్యపెడుతున్నారని ఆయన ఆక్షేపించారు. ఈ పథకం గతంలో ఏవిధంగా ఉందో అదే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వాటాలను మరియు మహాత్మా గాంధీ పేరును కొనసాగించి రోజువారి కూలి పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.

# రిమ్స్ హాస్పిటల్ ను విజిట్ చేసిన వైసిపి స్టేట్ డాక్టర్స్ వింగ్ సెక్రెటరీ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి

ప్రజాభూమి పోరుమామిళ్ల :
కడప రిమ్స్ హాస్పిటల్ ని వైసీపీ స్టేట్ డాక్టర్స్ వింగ్ సెక్రటరీ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, వైసిపి డిస్టిక్ డాక్టర్స్ వింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ నాగార్జునరెడ్డి సందర్శించారు. హాస్పిటల్లో వలు వార్డులను పర్యటించి పేషెంట్స్ తో మాట్లాడి అక్కడ వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కడప వైసీపీ పార్టీ కార్యాలయం లో ప్రెస్ మీట్ నిర్వహిం చారు. డాక్టర్ కళ్యాణ్ మాట్లాడుతూ వైయస్ రాజ శేఖర్ రెడ్డి స్థాపించిన రిమ్స్ వైద్య కళాశాల జిల్లా ప్రజలకు ఎంతో ఉపయో గకరమని కొనియాడారు. ఆరోగ్యశ్రీ వైద్య సేవలు మెరుగుపరిచి పెండింగ్లో ఉన్న బకాయిలు చెల్లించాలని కోరారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయడం సరికాదన్నారు. ఇందులో భాగంగా కోటి సంతకాలు కార్యక్రమం ద్వారా గవర్నర్ కి వైయస్ జగన్ సంతకాలు సేకరించిన పుస్తకాలు అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సతీష్, డాక్టర్ పవన్ పలువురు వైద్యులు పాల్గొన్నారు.




# హరిహర పుత్రునికి విశేష పూజలు

## ప్రత్యేక అలంకారంలో అయ్యప్ప స్వామి

ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు కోతి సమాధి సమీపంలో కొలువై ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామికి విశేష పూజలు నిర్వహించారు. బుధవా రం ఉదయాస్తమాన ఆలయ ప్రధాన అర్చకులు సాయి, మధు, గురుస్వామి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకం, సహస్రనామార్చన, బిల్వార్చన,అష్టోత్ర శతనామా వళి తదితర పూజ కైంకర్యాల అనంతరం అయ్యప్ప స్వామి ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహ కులు గురుస్వామి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో కార్తీక మాసం , 365 రోజులలో ప్రతి నిత్యము బుధవార రోజులలో స్వామివారికి విశేష పూజలు ధూప దీప నైవేద్యా లు భక్తుల సహాయ సహకారాలతో భక్తిశ్రద్ధలతో నిర్వహించడంగ జరుగుతోందన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసా దాలను అయ్యప్ప స్వాములకు భక్తులకు అందజే శారు .ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సేవకుడు భూపతి మోహన్ సాయి

- చిన్న తనం నుండే సేవా కార్యక్రమాలపై దృష్టి పెట్టిన భూపతి మోహన్ సాయి
- బి.టేక్ పూర్తి చేసి చెన్నై బస్ లో సాఫ్ట్ వేరే జాబ్ చేస్తున్న మోహన్ సాయి
- 2021 లో చెన్నై లో ఆన్ బిన్ సువడుగల్ సంస్థను స్థాపించిన మోహన్ సాయి
- తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మూడు రాష్ట్రల్లో సేవా కార్యక్రమాలు చేస్తున్న మోహన్ సాయి
- జాబ్ మేళా కార్యక్రమాలు, బ్లెడ్ క్యాంప్ లు, పేదలకు వైద్య సేవలు, పేద విద్యార్థులకు చేయూత
- దుప్పట్లు, బట్టలు పంపిణి, విద్యా సామాగ్రి, అనేక కార్యక్రమాలు
- ఉత్తమ సేవకుడు అవార్డులు అందుకొన్న భూపతి మోహన్ సాయి
- కోట పిపీఎఫ్ తో ఆన్ బిన్ సువడుగల్ సంస్థ కలిసి సేవా కార్యక్రమాలు
- చలికాలంలో వృద్ధులు, బిక్షాటన చేసే వారికి దుప్పట్లు, బ్రేడ్, అరటి పండ్లు పంపిణీ





ప్రజాభూమి ప్రతినిధి – కోట

తిరుపతి జిల్లా కోట మండలం విద్యానగర్, కొత్త పాళెం రోడ్డు ప్రాంతానికి చెందిన రిటైర్డ్ హెూమియో పతి కాంపౌండర్ భూపతి పోలయ్య, వాణి దంపతులు మధ్య తరగతి కుటుంబానికి చెందిన వారు. ఈ దంపతులకు పెద్ద కుమార్తె భార్గవి తేజ, రెండో కుమారుడు భూపతి మోహన్ సాయి ఇతను చిన్న తనం నుండి చదువుతో పాటు సేవా కార్యక్రమాల పై మక్కువ పెంచుకున్నారు. మోహన్ సాయి బిటేక్ పూర్తి చేసుకొని చెన్నై లో సాఫ్ట్ వేరే ఉద్యోగంలో చేరారు. కానీ సేవా కార్యక్రమాలు మక్కువ ఉన్న మోహన్ సాయి చెన్నైలో 2021లో ఆన్ బిన్ సువడుగల్ సంస్థను స్థాపించి అతి తక్కువ కాలంలో ప్రజా సేవకుడుగా గుర్తింపు పొందారు. కోవిడ్ సమయంలో అలుపెరుగని పోరాటం, సేవలు చేశారు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మూడు రాష్ట్రల్లో మోహన్ సాయి సేవలు అందిస్తున్నారు. ఈయన సేవలకు తమిళనాడు డీ.జీ.పి నుండి ఎంపీ లు, ఎమ్మెల్యేలు, మేయర్లు, పెద్ద పెద్ద స్వచ్ఛంద సంస్థల నుండి ఎన్నో ఉత్తమ సేవా అవార్డులు అందుకోన్నారు. నిరంతరం సేవా కార్యక్రమాలు చేస్తూ ఆపదలో ఆపద్భాందవుడు అయ్యారు.

**నిరుపేదలకు దుప్పట్లు, నిత్యావసరాల పంపిణీ**

తిరుపతి జిల్లా కోట మండలం విద్యానగర్‌లో రోడ్ల పక్కన బస్సు స్టేషన్‌లో తలదాచుకుంటున్న నిరు పేదలకు మంగళవారం దుప్పట్లు, బ్రేడ్, అరటి పండ్లు, వాటర్ బాటిల్లు ఇతర సామగ్రిని పంపిణీ చేశారు. చెన్నై, గూడూరు, నాయుడుపేట, సూళ్లూరుపేట, కోట, హైదరాబాద్ వంటి పట్టణాల్లో రాత్రి వేళల్లో దుప్పట్లు, టూత్‌పేస్ట, బ్రష్, సబ్బులు, పాదరక్షలు, బిస్కెట్ ప్యాకెట్లు మోహన్ సాయి పంపిణీ చేశారు.

**ఆపదలో ఆదుకుంటున్న ఆపద్బాంధవుడు..మోహన్ సాయి**

ఆపదలో ఉన్న బడుగు బలహీన వర్గాల పేద ప్రజలు ఆదుకుంటున్న ఆపద్బాంధవుడు భూపతి మోహన్ సాయి, దళిత బహుజన ఉద్యమాల్లో మోహన్ సాయి కీలక పాత్ర పోషిస్తూ తనకంటూ ఒక్క గుర్తింపు పొందారు. ఇటీవల జరిగిన బహుజన ఐక్యవేదిక సభ ఇప్పుడు గూడూరు నియోజకవర్గం ను నెల్లూరులో కలపాలి లేదా గూడూరును జిల్లా చేయాలనీ ఉద్యమంలో మోహన్ సాయి క్రియశీలక పాత్ర పోషిస్తున్నారు.



**నిస్వార్థ నాయకుడు, నిరంతర ప్రజా సేవకుడు మోహన్ సాయి**

నిరంతర ప్రజా సేవకుడు నిస్వార్థ నాయకుడు భూపతి మోహన్ సాయి అని బహుజన ఐక్య వేదిక నాయుకులు అన్నారు. కోట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో వృద్ధులకు, కాలువ కట్టలు, రోడ్ల ప్రక్కన ఉన్న బిక్షటన చేసే వారికి బిర్యానీ ప్యాకెట్స్, ఆహార పదార్థాలు అందిచడమే కాకుండా దుప్పట్లు, బట్టలు అందిస్తున్న మోహన్ సాయి సేవలు స్ఫూర్తి దాయకం అన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయుకులు మాట్లాడుతూ.. నిస్వార్థ ప్రజా సేవకు నిలువెత్తు నిదర్శనం మోహన్ సాయి అని కొనియాడారు. ఆయన చేసిన ప్రజలు గుర్తు పెట్టుకుంటారని అన్నారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్క రిని ఆదుకోవడం మోహన్ సాయి నైజం అని తెలిపారు. సంస్థ జాబ్ మేళాలు నిర్వహించి ఎంతో మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పించిన ఘనత మోహన్ సాయిది అన్నారు.

**పిపిఎఫ్‌తో ద్పాటుకు కృతజ్ఞతలు – మోహన్ సాయి**

మా సంస్థ ఆన్ బిన్ సువడుగల్ కు పీపుల్స్ ప్రొటెక్షన్ ఫౌండేషన్ తోడ్పాటుగా ఉంటూ మంగళవారం రాత్రి కోట, విద్యానగర్ ప్రాంతంలో రోడ్డు మీద నివసిస్తున్న నిరుపేద వృద్ధులు మరియు యాచకులుకు దుప్పట్లు, బ్రెడ్ మరియు ఫ్రూట్స్, వాటర్ బాటిల్ పంపిణీ కార్యక్రమంలో విజయవంతం కావడానికి కృషి చేసి తోడుగా ఉన్న పిపిఎఫ్ చైర్మన్ ప్రజా బంధం ఎడిటర్ అండ్ పబ్లిషర్ మీజూరు మల్లికార్జునరావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ.. బహుజన ఐక్య వేదిక నాయుకులు పాల.మల్లికార్జున, పనబాక హేమంత్, కుదురు.కోటేశ్వరరావులకు మోహన్ సాయి కృతజ్ఞతలు తెలిపారు...

# యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే శిక్షణ



ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండలంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో స్త్రీ శక్తి భవనము నందు రాష్ట్ర ప్రభుత్వ యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ప్రణాళిక ప్రకారం మండలాలలో ఉన్నటువంటి సచివాలయ సిబ్బందితో శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే యొక్క ముఖ్య ఉద్దేశం గ్రామాల్లో ఉన్నటువంటి ప్రజల స్థితిగతులు మరియు పార దర్శకత ప్రభుత్వ దృష్టికి మరియు అవలంబించే ప్రభుత్వ పథకాలకు సానుకూలమయిన నిర్ణయాలను నివేదించే ప్రక్రియ జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో సాయి ప్రసాద్ మాట్లాడుతూ.. గ్రామాల్లో ఉన్నటువంటి ప్రజల ఎక్యురసీ స్థితిగతుల విషయాలను ప్రతి ఒక్క సిబ్బంది క్షుణ్ణంగా డేటా ద్వారా ప్రభుత్వంకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉన్నది అని దాని ద్వారా కుటుంబ ఆదాయ వనరులు అభివృద్ధి పరిచే అవకాశాలు ప్రభుత్వాలకు అనుకూలంగా మారుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ ఎంపీడీవో ప్రతిభరాణి, వాకాడు వన్ వెల్ఫేర్ అసిస్టెంట్ దయాకర్ విచ్చేసిన సిబ్బందితో శిక్షణత కార్యక్రమం జరపడం జరిగింది...





# విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల్ లెవెల్ సైన్స్ ఫెయిర్ కార్యక్రమం



ప్రజాభూమి ప్రతినిధి కేవీబీ పురం

కె. వి. బి. పురం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మండల విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో మండల్ లెవెల్ సైన్స్ ఫెయిర్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిధిలో గల 10 ఉన్నత పాఠశాల లకు సంబంధించిన 30 ఎగ్జిబిట్ రావడం జరిగింది. ఇందులో ఇండిజువల్ ఎగ్జిట్ నందు మొదటి స్థానం– ఏ పీ మోడల్ స్కూల్ కేవీబీ పురం,రెండవ స్థానం జడ్పీ హైస్కూల్ కోనూరు. గ్రూప్ ఎగ్జిబిట్ నందు మొదటి స్థానం ఏపీ మోడల్ స్కూల్ కె. వి. బి పురం, రెండు స్థానం–జడ్పీ హైస్కూల్ ఆరె, మూడు స్థానం –జడ్పీ హైస్కూల్ అంజూరు, నాలుగవ స్థానం –కేజీబీవీ పాఠశాలలో నిలవడం జరిగింది. పై ఎగ్జిబిట్ ను జిల్లాస్థాయి 20వ తేదీన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాయుడుపేట లో జరగబోవు కార్యక్రమములో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు లక్ష్మీపతి, రవికుమార్, సి ర్ సి హెచ్ ఎం. సురేష్, సైన్స్ ఉపాధ్యాయులు, సి ఆర్ పి లు పాల్గొన్నారు.



# ఘనంగా వైస్ షర్మిలా రెడ్డి జన్మదిన వేడుకలు-తలపా దామోదరం రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా.దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిళా రెడ్డి జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి స్వీట్స్ పంచుకొని ఘనంగా జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. తలపా. దామోదరం రెడ్డి మాట్లాడుతూ.. వైయస్ షర్మిలా రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో పూర్వ వైభవం సంతరించుకుందని రాష్ట్రంలో ప్రజా సమస్యల పై నిత్యం పోరాడుతూ ప్రజల్లో మమేకమై కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు నూతన ఉత్సాహాన్ని ధైర్యాన్ని నింపుతూ కాంగ్రెస్ పార్టీని ముందుకు నడుపుతున్నటువంటి గొప్ప నాయకురాలు వైఎస్ షర్మిల రెడ్డిని, మాట ఇస్తే తప్పని కుటుంబం వైయస్ కుటుంబమని, పోరాటాలకు స్ఫూర్తి వైయస్ షర్మిల రెడ్డిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, మునికృష్ణయ్య, మహేష్, అరవింద్, నాగరాజు, అరుణ్, చరణ్, మునిరాజ, ప్రవీణ్, గురుసాయి, తరుణ్, అతిథి, సంజయ్, రామ, విజయ్ తదితరులు పాల్గొన్నారు...



# పేద విద్యార్థులకు విద్యా సామాగ్రి వితరణ

## దర్శన్ జ్యూవెలరీ - మమత జ్యూవెలరీ వారి ఆధ్వర్యంలో



ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలోని వెస్ట్ వరత్తూరు గ్రామ పరిధిలో గల మండల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు శ్రీకాళహస్తికి చెందిన దర్శన్ జ్యువలరీ, మమత జ్యువలరీ, అధినేతలు 10,000/– రూపాయలు విలువైన నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, ఎరేసర్లు, బిస్కెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మొదటి మండల విద్యాశాఖ అధికారి రవీంద్రనాథ్ మాట్లాడుతూ.. విద్యార్థుల విద్యాభివృద్ధికి దోహదపడే విధంగా దాతలు చేసిన సేవను అభినందించారు. విద్యార్థులకు అందించిన విద్యా సామగ్రిని సద్వినియోగపరుచుకోని కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అనిల్ జైన్ కుటుంబ సభ్యులు, మండల విద్యాశాఖాధికారి రవీంద్రనాథ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సి.హేమంత్ కుమార్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కె.రవి కుమార్, వై.ఎస్.వి.లక్ష్మీ, సమన్వయ వనరుల ఉపాధ్యాయురాలు ఈశ్వరమ్మ, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు...

# జాతీయ మొబైల్ పర్యవేక్షణ వ్యవస్థ హాజరులో 100% పారదర్శకత పాటించాలి-డ్వామా పథక సంచాలకులు సి.వి. శ్రీనివాస ప్రసాద్





ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలం పల్లమాల గ్రామ పంచాయతీలో జరుగుతున్న వరవ కాలువ పనులను డ్వామా పథక సంచాలకులు సి.వి.శ్రీనివాస ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ శ్రామికులతో మాట్లాడుతూ.. ఎన్.యం.యం.ఎస్ హాజరు విధానంలో 100 శాతం పారదర్శకత పాటించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. పనుల నిర్వహణలో 10 మంది శ్రామికులు ఒక గ్రూప్‌గా ఏర్పడి ముగ్గురు గడ్డపార పని, ముగ్గురు పారతో బుట్ట గిన్నెలకు మట్టి పోయడం, నలుగురు బుట్ట గిన్నెలలో మట్టిని మోసే విధంగా సమన్వయంతో పని చేస్తున్న తీరును ఆయన ప్రశంసించారు. శ్రామికులు రోజు వారీ కొలతల ప్రకారం పని చేసి 307 రూపాయలు రోజు వారీ వేతనం. వారానికి 1842, రూపాయలు, 100 రోజులకు 30,700 రూపాయలు వరకు ఆదాయం పొందుతూ తమ కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగు పరుచుకోవచ్చని వివరించారు.

**ప్రతి పంచాయతీలో ఫారం ఫాండ్ల త్రవ్వకానికి రైతులను ప్రోత్సహించాలి**

మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలో కనీసం 25 ఫారం ఫాండ్లు త్రవ్వేలా రైతులను మోటివేషన్ చేయాలని అధికారులకు సూచించారు. దీని ద్వారా భూగర్భ జలాల పెంపు, సాగు నీటి లభ్యత పెరుగుతుందని తెలిపారు.

**ఎన్.యం.యం.ఎన్ హాజరులో కఠిన పర్యవేక్షణ**

ఉపాధి హామీ కూలీలు నష్టపోకుండా వారి శ్రమకు పూర్తి న్యాయం చేయాలనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్.యం.యం.ఎస్ వ్యవస్థను పటిష్టంగా అమలు చేస్తున్నాయని చెప్పారు. గ్రామ స్థాయిలో తీసిన శ్రామికుల ఫోటోలను మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులు వెరిఫికేషన్ చేసి తప్పులు చేసిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు.

**ఉపాధి హామీ ద్వారా పండ్ల, పూల తోటల పెంపకం**

రైతులు ఉపాధి హామీ పథకం ద్వారా నిమ్మ, జీడి మామిడి, మామిడి, బత్తాయి, నాటు జామ, తైవాన్ జామ,సపోటా, కొబ్బరి, సీతాఫలం, దానిమ్మ, జామున్, నేరేడు, చింత, ఆపిల్ బేర్, డ్రాగన్ ఫ్రూట్ వంటి పండ్ల తోటలు, గులాబీ రోజా, మల్లెలు, మునగ వంటి పూల తోటలు ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. ఈ తోటల పెంపకానికి సస్యరక్షణ, అంతర పంటలు, ఎరువులు, సాగు ఖర్చు, వాచ్ అండ్ వార్డ్, మెటీరియల్ బిల్లుల కింద మూడు సంవత్సరాల పాటు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తామని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ వెంకటరత్నమ్మ, అదనపు కార్యక్రమాధికారులు డి.చంద్రశేఖర్ రాజు, ఏ.దేవరి, టెక్నికల్ అసిస్టెంట్లు మధుసూధన్, రవీంద్రుడు, ఉపాధి హామీ శ్రామికులు తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా పెన్షనర్స్ డే వేడుకలు




ప్రజాభూమిప్రతినిధి – నగరి

పట్టణ పరిధిలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో బుధవారం పెన్షనర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం నుంచే వివిధ ప్రాంతాల్లోని విశ్రాంత ఉద్యోగులు అధిక సంఖ్యలో భవనం వద్దకు చేరుకున్నారు. యువకుల్లా సభాస్థలిని ముస్తాబు చేసుకున్నారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జయచంద్రుడు, గౌరవ అధ్యక్షులు ఓ.బాలసుబ్రమణ్యం, ప్రధాన కార్యదర్శి లక్ష్మీపతి పెన్షనర్స్‌డే ప్రాముఖ్యతను తెలుపుతూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి అతిథిగా జిల్లా ట్రెజరీ అధికారి రామచంద్ర మాట్లాడుతూ లైఫ్‌సర్టిఫికేట్లు తీసివ్వడంలోను, పెన్షన్ సంబంధిత సమస్యలు పరిష్కరించుకోవడంలోను పెన్షనర్ల సంఘం తమకంటూ ప్రత్యేకతను చాటుకుంటోందన్నారు. విశ్రాంత సభ్యులు అందరూ ఒక్కటిగా చేరి ఒక భవనాన్ని నిర్మించుకొని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం గర్వించదగ్గ అంశమన్నారు. పదవీ విరమణచేసి 15 సంవత్సరాలు నిండిన పెన్షనర్లు భక్తవత్సలం, జయచంద్రుడు, పద్మావతమ్మ, విశ్వనాథ ఆచారి, మోహన్‌రావు, షణ్ముగం, రాజామణి, మునిరత్నం, శశికళ, మురళిప్రసాద్, పెరుమాళ్, ఆరుముగం, జాయిస్‌క్రిష్టియానా, సాయిప్రసాద్, సుబ్రమణ్యంలను విశ్రాంత ఉద్యోగులు పూల దండలతోను, దుస్సాలువలతోను సన్మానించి వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ భవన స్థలదాత సరస్వతి రాజగోపాల్‌రాజు, జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి గురురాజారావు, ఎంఈవో శ్రీదేవి, పెన్షనర్స్ అసోసియేషన్ అసోసియేట్ అధ్యక్షులు ఎంఎ జయరామ్, టిఎస్ రామూర్తి రెడ్డి, కోశాధికారిగా కె.జయరామ్, ఉపాధ్యక్షులు శ్రీహరి, నీలకంఠారెడ్డి, మురళీధర్, కైలాసం, కార్యదర్శులు నారాయణరాజు, లక్ష్మీకాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా పోటీలను ఏర్పాటు చేసిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల




ప్రజాభూమి ప్రతినిధి – ఏర్పేడు

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం ఏర్పేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బుధవారము నాడు జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వ్యాస రచన మరియు వక్తృత్వ పోటీలను నిర్వహించడమైనది. మండల విద్యాశాఖాధికారి దయాకర్ మాట్లాడుతూ..వినియోగదారుల హక్కులను గూర్చి విద్యార్తులకు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారిణి ప్రేమలత, ప్రధానోపాధ్యాయులు మునిలక్ష్మి, ఏర్పేడు మండలం నందలి సాంఘిక శాస్త్ర ఉపాధ్యములు మరియు విద్యార్థులు పాల్గొన్నారు...

# ఏర్పేడు మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహణ



ప్రజాభూమి ప్రతినిధి – ఏర్పేడు

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం ఏర్పేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బుధవారం తేదీన మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ను మండల విద్యాశాఖాధికారులు ప్రేమలత, దయాకర్ నిర్వహించారు.



మండల విద్యాశాఖాధికారి దయాకర్ మాట్లాడుతూ..విద్యార్థుల సృజనాత్మకతకు సైన్స్ ఎగ్జిబిషన్ దోహద పడుతుందని విద్యార్థుల వినూత్న ఆవిష్కరణలకు సైన్స్ పట్ల ఆసక్తిని పంపొందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ముని లక్ష్మీ, మరియు ఏర్పేడు మండలము నందలి సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు...

# డిజైనింగ్ లోపాలతో నిండుతున్న రైల్వే అండర్ బ్రిడ్జులు

## -శాశ్వత పరిష్కారం కోరిన ఎంపీ గురుమూర్తి

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి





తిరుపతి పార్లమెంట్ పరిధిలోని రైల్వే అండర్ బ్రిడ్జుల వద్ద వర్షాకాలంలో తలెత్తుతున్న సమస్యల గూర్చి తిరుపతి ఎంపీ గురుమూర్తి పార్లమెంటులో ప్రస్తావించారు. చిన్నపాటి వర్షాలకే కొన్ని అండర్ బ్రిడ్జుల వద్ద నీరు నిలవడంతో ప్రయాణికులకు అసౌకర్యంగా మారడంతో పాటు ప్రమాదాలు జరుగుతున్న విషయాన్ని కేంద్ర ప్రభుత్వానికి దృష్టికి తీసుకెళ్లారు. ఈ ప్రశ్నకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ సమాదనం ఇచ్చారు. దేశ వ్యాప్తంగా రైల్వే అండర్ బ్రిడ్జులు, సబ్‌వేలలో నీరు నిలిచిపోకుండా డ్రైనేజ్ వ్యవస్థలు, నీటి మళ్లింపు మార్గాలు, క్రాస్ డ్రైన్లు, జాయింట్ సీలింగ్, ఎంట్రీ వద్ద హంప్‌లు, కవర్ల షెడ్‌లు, అత్యవసర పంపింగ్ ఏర్పాట్లు వంటి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అసాధారణ వర్షపాతం సమయంలో ట్రాఫిక్ నిలిపివేయడం హెచ్చరిక బోర్డులు, గేటు బారియర్లు, వాచ్‌మన్‌ల నియామకం వంటి భద్రతా చర్యలు అమలులో ఉన్నాయని పేర్కొన్నారు. తిరుపతి లోక్‌సభ నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 43 రైల్వే అండర్ బ్రిడ్జులు ఉన్నాయని గత వర్షాకాలంలో గూడూరు, రేణిగుంట సెక్షన్ లో చెర్లోపల్లి, కాపుగున్నేరి, రాచగున్నేరి లోని మూడు అండర్ బ్రిడ్జుల వద్ద నీరు నిలిచి సమస్య వచ్చిందని దానిని పంపింగ్ ద్వారా పరిష్కరించినట్లు సమాధానంలో పేర్కొన్నారు. తిరుపతి నియోజకవర్గంలో రూ.208 కోట్ల వ్యయంతో 6 చోట్ల రైల్వే ఓవర్, అండర్ బ్రిడ్జులు నిర్మించేందుకు అనుమతులు ఇచ్చినట్లు తెలియజేశారు. మొత్తంగా సమస్య ఉందని ప్రభుత్వం గుర్తించిందని, తాత్కాలిక చర్యలతో పాటు శాశ్వత పరిష్కారాల దిశగా పనులు జరుగుతున్నాయని మంత్రి తన సమాదనంలో తెలియజేశారు. డిజైన్ లోపాల పై ప్రత్యేక చర్యలు తీసుకునేందుకు నిర్ణయించినట్లు స్పష్టమైన వివరాలు ఇవ్వలేదు. స్థానిక మున్సిపల్ సంస్థలతో సమన్వయంతో సమగ్ర డ్రైనేజ్ పరిష్కారాలపై పని చేస్తున్నామని మాత్రమే తెలిపారు. ఈ అంశం పై ఎంపీ గురుమూర్తి స్పందిస్తూ రైల్వే అండర్ బ్రిడ్జులలో వర్షాకాలం నీరు నిలవడం ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నపాటి వర్షం పడినా కూడా కొన్ని అండర్ బ్రిడ్జులు నీటితో నిండిపోవడం చూస్తుంటే స్పష్టమైన డిజైన్ లోపాలు, సమగ్ర డ్రైనేజ్ ప్రణాళిక లేకపోవడాన్ని సూచిస్తుందని ఆయన పేర్కొన్నారు. తాత్కాలిక పంపింగ్ ఏర్పాట్లకే పరిమితం కాకుండా శాశ్వత పరిష్కారాలు తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్తగా నిర్మిస్తున్న అండర్ బ్రిడ్జులలో సరైన డ్రైనేజ్ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని ఇప్పటికే ఉన్న అండర్ బ్రిడ్జులలో డిజైన్ ఆడిట్ నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ చర్యలు తీసుకోవాలని ఎంపీ గురుమూర్తి కోరారు...

# రైతు సంఘం జిల్లా ప్రధమ మహాసభను జయప్రదం చేయండి

## -రాష్ట్రఉపాధ్యక్షుడు ఎ.రామానాయుడు పిలుపు

ప్రజాభూమిప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్



ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తిరుపతి జిల్లా ప్రధమ మహాసభ ఈనెల 29వ తేదీన శ్రీకాళహస్తి పట్టణంలో ఘనంగా జరుగుతుందని ఈ మహాసభలో జిల్లాలో ఉన్నటువంటి రైతుల పాల్గొని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ.రామానాయుడు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలతో పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం కనీస సహాయ సహకారాలు కూడా అందించకపోవడం శోచనీయమన్నారు. రైతులు పండించినటువంటి పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు నష్టాలలో కూరుకు పోతున్నారన్నారు అప్పుల బాధలతో ఆత్మహత్యలు చేసుకునేటటువంటి పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉందన్నారు రాష్ట్రంలో గత 20 సంవత్సరాల కాలంలో సుమారు మూడు లక్షల మందికి పైగా రైతుల ఆత్మహత్య చేసుకుని బలవన్ మరణాలు పొందారన్నారు. ఈ చావులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కారణమన్నారు నకిలీ విత్తనాలతో రైతాంగం నష్టపోతుందని వెంటనే ప్రభుత్వం నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతన్న ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం తిరుపతి జిల్లా కోకన్వీనర్ సుధాకర్ రెడ్డి, సిపిఐ శ్రీకాళహస్తి నియోజకవర్గపాల్గొన్నారు.జనమాల గురవయ్య, సత్యవేడు నియోజకవర్గ కార్యదర్శి చిన్ని రాజ్, మునస్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# హాస్టల్‌లను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలి

- విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి
- పదవ తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించాలి
- జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి సవిత

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి



తిరుపతిలోని పద్మావతి గృహంలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి భరత్ కుమార్ రెడ్డి మరియు ఇతర బీసీ వెల్ఫేర్ అధికారులతో రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవిత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ..జిల్లాలోని బీసీ హాస్టల్‌లను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. హాస్టల్‌లలో నివసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన ఫుడ్ మెనూ ప్రకారం నాణ్యమైన, శుభ్రమైన భోజనం తప్పనిసరిగా అందించాలని స్పష్టం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత పై ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థుల పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వచ్చే పరీక్ష ఫలితాల్లో పదవ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు, వార్డెన్లు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. హాస్టల్ పరిసరాల్లో పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, వసతి ఏర్పాట్లు, భోజన నాణ్యతపై తరచూ తనిఖీలు నిర్వహించాలని ఏవైనా లోపాలు కనిపిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రి సవిత ఆదేశించారు.


**ఆప్కోలో సేల్స్ పెంచాలి – మంత్రి సవిత**

ఆప్కో ఉత్పత్తుల విక్రయాలను గణనీయంగా పెంచే దిశగా అధికారులు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి శ్రీమతి సవిత సూచించారు. తిరుపతిలో ఆప్కో అధికారి రమేష్‌తో నిర్వహించిన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా ఆప్కో ఉత్పత్తుల డిజైన్లను ఆధునీకీకరించడంతో పాటు, యువతను ఆకర్షించే కొత్త మోడల్స్ రూపొందించాలని సూచించారు. ఆన్‌లైన్ మార్కెటింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ-కామర్స్ ప్లాట్‌ఫాంల ద్వారా ఆప్కో ఉత్పత్తులను రాష్ట్రంతో పాటు దేశ వ్యాప్తంగా వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి సూచించారు. కొన్నిచోట్ల ఆప్కో షాపులు శిథిలావస్థకు చేరుకున్నాయని వెంటనే ఆయా షాపులను మరమ్మతులు చేసి ఆకర్షణీయంగా ఆధునీకరించాలని అధికారులకు సూచించారు.

**లేపాక్షి ఎంపోరియం సేల్స్ పెంపుపై మంత్రి సవిత సమీక్ష**

లేపాక్షి ఎంపోరియం సేల్స్ గణనీయంగా పెంచే దిశగా సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని మంత్రి సవిత లేపాక్షి మేనేజర్ తిరుమల బీపీ వెంకటేషన్ తో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం ఉన్న అమ్మకాల పరిస్థితి పై సమీక్షించారు. మంత్రి సవిత మాట్లాడుతూ..ఆంధ్రప్రదేశ్ హస్తకళలకు దేశ వ్యాప్తంగా మంచి పేరు ఉంది. లేపాక్షి ఎంపోరియం ద్వారా కళాకారుల ఉత్పత్తులకు సరైన మార్కెట్ కల్పించాలి. డిజిటల్ మార్కెటింగ్, ఆన్‌లైన్ సేల్స్, పర్యాటక ప్రాంతాల్లో ప్రత్యేక ప్రచారం నిర్వహించి అమ్మకాలు పెంచాలి అని సూచించారు. కొత్త డిజైన్‌లతో ఉత్పత్తులు అందుబాటులోకి తీసుకురావాలి. పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో డిస్కౌంట్ ఆఫర్లు ఇవ్వాలని యువతను ఆకర్షించే విధంగా షోరూమ్ లేఅవుట్ మెరుగుపరచాలని అధికారులకు ఆదేశించిన మంత్రి సవిత.

# జాతీయ కాపు సంఘం - బలిజ నాయకుల ఆధ్వర్యంలో ట్రస్ట్ బోర్డు సభ్యులకు ఘన సన్మానం



ప్రజాభూమిప్రతినిధి – నగరి

జాతీయ కాపు సంఘం బలిజ నాయకుల ఆధ్వర్యంలో శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం బోర్డు సభ్యులుగా పదవులు పొందిన కోలా విశాలాక్షి ఆనంద్, దండి రాఘవయ్య రాయల్,పగడాల మురళి రాయల్ లను శ్రీకాళహస్తిలో బుధవారం ఘనంగా శాలువాలు కప్పి. పూల మాలలు వేసి, సత్కార సన్మానం చేశారు.ఈ సందర్భంగా బలిజ సంఘం నాయకులు మాట్లాడుతూ భవిష్యత్తులో వీరందరూ ఉన్నతమైన పదవులు అధిరోహించాలని కోరారు. ఈ నూతన ట్రస్ట్ బోర్డు కమిటీలో బలిజ సామాజిక వర్గానికి చెందిన వారికి ట్రస్ట్ బోర్డులో సభ్యులుగా అవకాశం ఇవ్వడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ట్రస్ట్ బోర్డు సభ్యులను అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో జాతీయ కాపు సంఘం జాతీయ ప్రచార కార్యదర్శి పి. గోపి రాయల్, నగరి నియోజకవర్గ జాతీయ కాపు సంఘం అధ్యక్షులు ఎం.వి బాబు ,సంఘ నాయకులు కేఏ మనీ ,ఎంపీ కదిరివేలు , జి.అయ్యప్ప , జి. దివాకర్ , శ్రీకాళహస్తి బోర్డు సభ్యులుగా నూతనంగా ఎంపికైన ముగ్గురికి ఘనంగా సత్కార సన్మానం చేశారు.

# వికృతమాల 200 మీటర్ల సిసి రోడ్లను భూమి పూజ ప్రారంభించిన బొజ్జల బృందమ్మ

ప్రజాభూమి ప్రతినిధి – ఏర్పేడు





తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం వికృతమాల పంచాయితీలో 200 మీటర్ల సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన బొజ్జల బృందమ్మ, ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ ఛైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు మరియు మండల తెలుగు యువత అధ్యక్షులు పూల హేమాక్షి, మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు పేరం.నాగరాజ నాయుడు మరియు పార్టీ సీనియర్ నాయకులు పేరం.ధనంజయులు నాయుడు, నైనూరు. పున్నారావు, బాలాజీ నాయుడు, మోహన్ నాయుడు, గుడిమల్లం గుడి ఛైర్మన్ బత్తల.గిరి నాయుడు, బాబునాయుడు, చిరంజీవుల నాయుడు, భూపతి నాయుడు, సుందర బాబు, కేశవులు, జయరామయ్య, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు, జనార్ధన్, మురళి, మహేష్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు...



# నేత్రదేవత హుండీ ఆదాయం రూ.3.7 లక్షలు

ప్రజాభూమిప్రతినిధి – నగరి



నేత్రదేవత దేశమ్మ ఆలయ హుండీ లెక్కింపు బుధవారం నిర్వహించారు. సెప్టెంబరు 18వ తేదీ నుంచి హుండీలో పోగైన కానుకల లెక్కింపు ఇన్స్‌పెక్టర్ యువరాణి, ఈవో వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యుల సమక్షంలో జరిగింది. నోట్ల రూపంలో రూ.322820, నాణేల రూపంలో రూ.47990, మొత్తం రూ.370810 నగదుగా రాగా, 24.4 గ్రాముల బంగారు, 699 గ్రాముల వెండి కానుకగా వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు మణి, సభ్యులు మదన్‌కుమార్, సోమసుందరం, కృష్ణారెడ్డి, హేమలత, సుశీల, జయంతి, నీలకంఠం, సెక్యూరిటీ ఫైజుదీన్ పాల్గొన్నారు.

# నాకు మామిడి సబ్సీడీ ఇప్పించండి

ప్రజాభూమిప్రతినిధి – విజయపురం



నాకు మామిడి సబ్సీడి ఇప్పించండీ అంటూ మండలంలోని నారపరాజు కండ్రిగ కు చెందిన సుధాకర్ అధికారుల చుట్టూ ప్రదిక్షిణలు చేస్తున్నారు. ఈ యేడాది జూన్లో ప్రభుత్వంలో తోతాపురి మామిడికి టన్నుకు. 4వేలు సబ్సీడి అందిస్తామని ప్రకటించి అక్టోబరులో మామిడి రైతులకు వారి వారి ఖాతాలకు సబ్సీడి రొక్కము జమ అయినది, కానీ మామిడి రైతు సుధాకర్ ఐదు లోడ్లుకు రావాల్సిన రూ. 1.5 లక్షలు సాంకేతిక సమస్య అంటూ తిప్పిస్తున్నారని వాపోతున్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టరు కూడా పిర్యాదు చేయగా వారంలో జమ అవుతుందన్నారని, ఈ విషయమై చిత్తూరు కలెక్టరేట్లు అధికారుల చుట్టూ తిరుగుతున్నా కాలయాపన చేస్తున్నారని, అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని రైతు కోరుతున్నా

# మాకిచ్చిన డీకేటి పట్టాలకు భూములను చూపించండి

## సూరికాపురం ఆదిఆంధ్ర వాడు వాసులు డిమాండ్

ప్రజాభూమిప్రతినిధి – విజయపురం



మండలంలోని సూరికాపురం ఆదిఆంధ్రవాదవాసులకు అప్పటి ప్రభుత్వం 2010లో విజయపురం గ్రామ రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూములను ఐదో విడత భూ పంపిణీలో భాగంగా డీకేటి పట్టాలు జారీ చేశారు. ఈ భూములకు అప్పటినుండి లబ్ధిదారులు మండల రెవెన్యూ అధికారులను మాకిచ్చిన డీకేటీ భూములకు సర్వే చేసి హద్దులు చూపించాలని కోరుతున్నారు. ఇప్పటివరకు డీకేటి పట్టా భూములను సంబంధిత రెవెన్యూ అధికారులు చూపించిన దాఖలాలు లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందువల్ల ఆ భూములను తాము సాగులోకి తీసుకురాలేకపోతున్నామని తెలిపారు. బుధవారం జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కైలాసం యాదవ్, జనసేన జిల్లా నాయకుడు స్వామినాథన్ ఆధ్వర్యంలో డీకేటి భూములలబ్ధిదారులు మండల తహసిల్దార్ కిరణ్‌ను కలిసి వినతి పత్రం అందించి మాకు న్యాయం చేయాలని ఆది ఆంధ్ర వాడవాసులు విన్నవించారు. అంతేకాక తామంతా సెంటు భూములేని నిరుపేద దళితులమని పేర్కొన్నారు. మాకు రైతు భరోసా నగదు కూడా వస్తోందని, భూములను సాగులోకి తెచ్చుకొని వీలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు రాము, బిజెపి కార్యకర్తలు, పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# దళితుల పొలానికి వెళ్లే దారిని ఆక్రమించిన వారి పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి-కేవీపీస్ డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు:



సత్యవేడు నియోజకవర్గం పిచ్చాటూరు మండలం ఓబుల్ రాజు కండ్రిగ దళితుల బాటను ఆక్రమించిన వైస్సార్సీపీ నాయకుడు బాలాజీ నాయుడు పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దేశాండీ అరుణాచలం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గోవర్ధనగిరి రెవెన్యూలో సర్వేనెంబర్ 66 ,67 లో దళితులకు తమ సాగుభూముల్లో కి వెళ్ళడానికి బాట వేసి ప్రభుత్వం ఇచ్చిందని సదరు బాటను ఓబుల్ రాజు కండ్రిగ కు చెందిన అగ్రకులస్తుడు వైసీపీ నాయకుడు బాలాజీ నాయుడు దౌర్జన్యంగా ఫెన్సింగ్ వేసి దళితులను సాగుభూములు లోకి వెళ్ళకుండా అడ్డుకుంటూ బీభత్సం సృష్టిస్తున్నాడని విమర్శించారు. ఇదే బాలాజీ నాయుడు ఓబుల్ రాజు కండ్రిగ కు చెందిన జానకిరామశెట్టి పట్టా భూమి ఒకటిన్నర ఎకరాను కూడా తమ భూమిలో కలుపుకొని ఫెన్సింగ్ వేసి భూముల్లోకి వారిని ప్రవేశించుకు%శీ% డా దౌర్జన్యంగా ఆక్రమిస్తున్నాడని తెలిపారు. ఇన్ని ఆక్రమణలు చేసి పేదలను భయపెడుతున్న బాలాజీ నాయుడు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అటు పోలీసులకు ఇటు రెవెన్యూ అధికారులకు పదేపదే విజ్ఞప్తి చేస్తున్న సమస్య ఇంతవరకు పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించకపోతే చలో ఓబుల్ రాజు కండ్రిగ పిలుపుతో నియోజకవర్గంలోని దళిత సంఘాలు ఇతర ప్రజా సంఘాలను కలుపుకొని బాటను ఆక్రమణల నుండి విడుదల చేస్తామని హెచ్చరిక చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకుని దళితులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు

# కౌమార బాలికలు పౌష్టి'కాహారం తీసుకోవాలి

ప్రజాభూమిప్రతినిధి –నగరి



కౌమార బాలికలు శరీరంలో జరిగే మార్పులకు తగిన విధంగా పౌష్టికాహారాన్ని తీసుకోవలని, వ్యక్తిగత పరిరక్షణ పాటించాలని డాక్టర్ ధనలక్ష్మి తెలిపారు. బుధవారం మండలంలోని నెత్తం కండ్రిగ ఉన్నత పాఠశాలలో హెచ్ జి ఫౌండేషన్ సహకారంతో కౌమార బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత ఆరోగ్య పరిరక్షణ, జీవన నైపుణ్యాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. కౌమార బాలికలకు ఆరోగ్యపరమైన సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉమాశంకర్, శ్రీదేవి, వైద్యులు రమ్య, శిరీష, సంస్థ ప్రతినిధులు ప్రమీల, గీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైయస్ షర్మిలా రెడ్డికి కాంగ్రెస్ నేతలు జన్మదిన శుభాకాంక్షలు

## వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి అన్నదానం



ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి

పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి జన్మదిన వేడుకలను తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడపేరు.చిట్టిబాబు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. తిమ్మినాయుడు పాళ్యంలోని మన తెలుగు తల్లి వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి పిసిసి అధ్యక్షురాలికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వృద్ధాశ్రమంలోని వారికి పండ్లు, బిస్కెట్లతో పాటు మధ్యాహ్నం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా తిరుపతి నగర అధ్యక్షుడు గౌడుపేరు.చిట్టిబాబు మాట్లాడుతూ..మాజీ



ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె వైఎస్ షర్మిల రెడ్డి తన తండ్రి ఆశయ సాధన కోసం అవిరాల కృషి చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళుతున్నారని అన్నారు ఒక మహిళగా పిసిసి అధ్యక్షురాలుగా వైఎస్ షర్మిల రెడ్డి నిబద్ధతతో ధృడ నిశ్చయంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి చేస్తున్న కృషికి ఆ దేవదేవుని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పిసిసి ప్రధాన కార్యదర్శి తమకం వెంకట నరసింహులు మాట్లాడుతూ..పిసిసి అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిల రెడ్డి ఎంతో బాధ్యతగా వ్యవహరిస్తున్నారని కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల పై ప్రజలను చైతన్యం చేస్తున్నారని చెప్పారు. ప్రజా సంక్షేమం కోసం ఆమె చేస్తున్న పోరాటానికి కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవెంకటేశ్వరుని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షుడు శివ బాలాజీ, తిరుపతి నగర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి మాట్లాడుతూ..పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రజా వ్యతిరేక విధానాల పై ఆమె చేస్తున్న పోరాటం విజయవంతం కావాలని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు స్వరూప్ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పర్వతాల శ్రీనివాస గౌడ్, ఎస్టి విభాగం రాష్ట్ర కన్వీనర్ బోయన నరేంద్రబాబు, కార్మిక విభాగం తిరుపతి చైర్మన్ దాసరి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా ఆశ్రమంలోని వృద్ధుల సైతం వైఎస్ షర్మిల రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు...

# జరుగుమల్లిలో రైతులకు సబ్సిడీ విత్తనాలు పంపిణీ

### రైతుల పక్షపాతి గూడూరు శాసన సభ్యులు సునీల్ కుమార్



ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి

తిరుపతి జిల్లా గూడూరు శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ రైతుల పక్షపాతి అని తెదేపా నాయకులు కొత్తపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఉచ్చూరు.రవీంద్రరెడ్డి మరియు పెన్నకి చెరువు సాగునీటి సంఘం అధ్యక్షులు నెల్లూరు. మోహన్ రెడ్డి అన్నారు. దిత్వా తుఫాను కారణంగా కురిసిన భారీవర్షాలకు వరి నారుమళ్లు మరియు అదివరకే నాటిన వరి నాట్లు వేసి నష్టపోయిన రైతులకు జరుగుమల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రభుత్వం రైతులకు అందించే సబ్సిడీ వరి విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందరరేగా ఇరువురు మాట్లాడుతూ..నెల్లూరుపల్లి కొత్తపాలెం మరియు జరుగుమల్లి గ్రామాలకు చెందిన రైతులు దిత్వా తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలు కారణంగా పలువురు రైతులు తమ పొలాల్లో నాటడానికి సిద్ధం చేసుకున్న వరి నారుమళ్లు మరియు అదివరకే నాటిన వరి పంటకి తీవ్ర నష్టం వాటిల్లిందని అధికారులు నష్ట తీవ్రతను అంచనా వేసిన తరువాత గూడూరు శాసన సభ్యులు సునీల్ కుమార్ సహకారంతో రైతులకు 75 శాతం సబ్సిడీ వరి విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని వారు అన్నారు. ఇందులో భాగంగా రెండు రెవెన్యూ గ్రామాల పరిధిలో నష్టపోయిన రైతులు యొక్క అంచనాల ఆధారంగా 750 బస్తాలు వరి విత్తనాలు ప్రభుత్వం నుండి మంజూరు చేయించడం జరిగిందని, రైతులకు అవసరమైన మేరకు యూరియా కూడా అందిస్తున్నామని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతుల ఇబ్బందులు ఎప్పటికప్పుడు గమనిస్తూ రైతులకు అన్ని విధాల సహకరిస్తున్న శాసన సభ్యులు సునీల్ కుమార్ రైతుల పక్షపాతి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు కాసల.శ్రీనివాసులు, గుండాల. సుబ్రమణ్యం, సొసైటీ సి.ఇ.ఓ.అవధానం, గోపి, స్థానిక ఎంపీటీసీ నారాయణ, సచివాలయం అగ్రికల్చర్ అసిస్టెంట్ భూషణ్, స్థానిక రైతులు పెనుబోలు.ప్రభాకర్ రెడ్డి, కందల.రాధాకృష్ణారెడ్డి, గూడూరు రమేష్ రెడ్డి, నేదురుమల్లి. హరిప్రసాద్ రెడ్డి, సుధీర్ రెడ్డి, నక్కా.శ్రీనివాసులు పలువురు రైతులు పాల్గొన్నారు...

# ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలు..!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

చంద్రగిరి ప్రభుత్వ బాలుర పాఠశాల లో బుధవారం ఉదయం 10 గంటలకు మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంఈఓ లు ఎస్. లలిత కుమారి,కె. భాస్కర్ బాబు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ ఎగ్జిబిషన్ తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి వారి ఆదేశాల మేరకు మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ 2025-26 పోటీలు చంద్రగిరి మండలంలోని స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నందు ఘనంగా నిర్వహించడం జరిగినది .ఈ పోటీలలో చంద్రగిరి మండలంలోని అన్ని ఉన్నత పాఠశాల నుండి విద్యార్థులు తయారు చేసినటువంటి విజ్ఞాన శాస్త్ర , నూతన ఆవిష్కరణలతో తయారుచేసిన నమూనాలను ప్రదర్శింప చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎంఈఓ ఎస్ లలిత కుమారి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచి విజ్ఞానశాస్త్రం పట్ల అవగాహన కలిగి ఉండాలని



మరియు వారిలో ఆసక్తిని పెంపొందించేలా ఉపాధ్యాయులు బోధించాలని సూచించారు. అనంతరం కె .భాస్కర్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు పోటీ ప్రపంచంలో పోటీ పడాలంటే విజ్ఞాన శాస్త్రం నూతన ఆవిష్కరణ మరియు సృజనాత్మక పరిశీలన కలిగి ఉండాలని, విజ్ఞాన శాస్త్రాన్ని తమ నిత్యజీవితంలో అన్వయించేలా ఆలోచన శక్తిని ఉపాధ్యాయులు విద్యార్థులకు అందించాలని సూచించారు. అదేవిధంగా ఉత్తమ విజ్ఞాన శాస్త్ర నమూనాలను ప్రదర్శింపజేసిన విద్యార్థులను జిల్లా స్థాయికి పంపుటకు ఎంపిక చేయడం జరిగినది. వారికి విద్యాశాఖ అధికారులు చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద మరియు మండలంలోని అన్ని పాఠశాలల విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

# మా సమస్యను చుడండి మహాప్రభో..అంటున్న గోవర్ధన పురం గ్రామస్థులు పట్టించుకోని కొని అధికారులు



ప్రజాభూమి ప్రతినిధి – వరదయ్యపాలెం

తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం లోని గోవర్ధనం పురం గ్రామంలో గడిచిన 10 సంవత్సరాలుగా గోవర్ధన్ పురం గ్రామం తూర్పు వీధి వర్షాకాల సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షపు నీరు మొత్తం రోడ్లో నిలిచి ఆ నీరు మొరుగు నీరుగా మారి ఆ వీధిలో నివసిస్తున్నటువంటి ప్రజలు పిల్లలు అనేక రకాల వ్యాధులకు గురవుతున్నారు. గత పది సంవత్సరాలుగా ప్రజా ప్రతినిధులకు, ప్రభుత్వ అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు. ప్రజా సమస్యలను తీర్చాల్సిన ప్రభుత్వ అధికారులే రాజకీయ నాయకులకు లోబడి పనిచేయడం ప్రశ్నార్థకం ఇటీవల గౌరవం పురం గ్రామస్తులు వరదయ్యపాలెం మండల గ్రామ పంచాయతీ ఈవో బసిరెడ్డికి వినతి పత్రం అందించారు. వారు కూడా తెలుగుదేశం పార్టీలో ఉన్నటువంటి ఒక ముఖ్య ప్రజా ప్రతినిధిని అడిగి పర్మిషన్ తీసుకోవడం ప్రశ్నార్థకం ప్రజల చేత ప్రజల కొరకు ప్రజల కోసం ఏర్పడని ప్రజా ప్రభుత్వం గోవర్ధపురం గ్రామస్తుల సమస్య తీర్చేయనా అని గ్రామస్తులు వా పోతున్నారు గ్రామస్తులకొరకు మండల బీజేపీ యువ మోర్చా అధ్యక్షులు కల్లూరు.మల్లికార్జున్ మరియు సిపిఎం నాయకులు చిన్నిరాజ్ మరియు గ్రామస్తులు మండల ఎంపిడిఓ కార్యాలయంలో వినతి పత్రం అందించారు...

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం : మేకల తిరుమల్ రెడ్డి

### ప్రతి మహిళ స్వయం ఉపాధి పరిశ్రమలు ఏర్పరుచుకోవాలి - ఎం ఎస్ ఎం ఇ డైరెక్టర్ చినబాబు





ప్రజాభూమి ప్రతినిధి, రామచంద్రపురం

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళాభివృద్ధి కోసం గత ఆయన పరిపాలన లోనే మహిళా సంఘాలు ప్రవేశపెట్టారని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే చిన్న చిన్న పరిశ్రమలు నెలకొల్పడానికే పెరటి కోళ్ళు పెంపకం ఎంతో దోహదపడుతుందని రాష్ట్ర సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి కమిటీ డైరెక్టర్ చిన్నబాబు అన్నారు బుధవారం స్థానిక రామచంద్రపురం మండలం మండల మహిళా సమాఖ్య ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పెరటి కోళ్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రతి ఒక్క మహిళ ఆరోగ్యంగా ఉంటేనే ప్రతి కుటుంబం ఆర్థిక పరిపుష్టి చెందుతుందని, ప్రభుత్వం మహిళల స్వావలంబన న కోసం అనేక పథకాలు తీసుకొచ్చిందని ఈ పథకాలన్నీ మహిళలు వినియోగించుకోవాలని కొనియాడారు. అనంతరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేకల తిరుమల రెడ్డి మాట్లాడుతూ మహిళలు రక్తహీనత లేకుండా ఉండాలంటే రోజుకు ఒక గుడ్డు తినాలని తద్వారా మహిళల ఆరోగ్యం మెరుగుపడుతుందని





మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఆకాంక్షించారు. మండలంలో పెరటి కోళ్లు 100 యూనిట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో మండల నాయకులు సింగల్ విండో చైర్మన్ చేకూరి జనార్ధన చౌదరి, ప్రధాన కార్యదర్శి రావిళ్ళ గిరిబాబు,సీనియర్ నాయకులు కొట్టే నర్సింహారెడ్డి, వెటర్నరీ డిపార్ట్మెంట్ జయ కిషోర్ రెడ్డి , భువనేశ్వరి , ఏపీఎం గురుమూర్తి సిసి లు పార్వతమ్మ, సుధాకర్, అకౌంటెంట్ స్వర?లత, మండల సమాఖ్య అధ్యక్షులు మహాలక్ష్మి, కార్యదర్శి అరుణ, కోశాధికారి హరిత, మరియు సంఘమిత్రలు పాల్గొన్నారు.

# రిటైర్డ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా పెన్షనర్ల దినోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి – కోట

ఉమ్మడి నెల్లూరు జిల్లా రిటైర్డ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెల్లూరు అన్నమయ్య సర్కిల్ వద్ద గల ఎన్టీఆర్ పార్కులో పెన్షనర్ల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేత.సుధాకర్ రెడ్డి, ఉమ్మడి నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కందాటి.రామిశెట్టి, ఉపాధ్యక్షులు నారాయణరావు ఆధ్వర్యంలో పెన్షనర్ల పితామహుడు డీఎస్ నకారా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. 50 మంది పెన్షన్ దారులను సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..1982లో డిఎస్ నకారా దాఖలు చేసిన కేసు పై సుప్రీంకోర్టు ఒక మైలురాయి తీర్పుకు దారితీసిందని పదవీ విరమణ తేదీ ఆధారంగా పెన్షన్ వివక్షత అన్యాయమని ప్రకటించిన తీర్పు పదవీ విరమణ చేసిన అన్ని ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ ప్రయోజనాలను కాపాడిందన్నారు. పదవీ విరమణ చేసిన వారి పెన్షన్ హక్కుల కోసం సంవత్సరాల తరబడి పోరాడిన స్వర్గీయ డీఎస్ నకరాను కృతజ్ఞతతో స్మరించుకోవడానికి డిసెంబర్ 17ను పెన్షనర్ల దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్స్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా శాఖ పెన్షన్ దారులు పాల్గొన్నారు...





# మార్కెట్ కమిటీ సీటు పై సురేంద్ర మార్క్

- పెత్తం దారుల కొమ్ములు విరిచిన గిరిజనుడు
- బి ఎన్ కండ్రిగ మార్కెట్ కమిటీ రిజర్వేషన్ కాపాడుకున్న వీరుడు.
- హక్కుతో పాటు, రాజ్యాంగాన్ని కాపాడిన గిరిజన బిడ్డ
- ఆర్థిక స్థోమతను సవాల్ చేస్తూ, జాతి హక్కుల కొసం పోరాడిన ధీరుడు.
- అగ్రవరా?లతో పాటు, బలవంతులను ఎధిరించి గెలిచిన సామాన్యుడు
- తిరిగి మార్కెట్ కమిటీ రిజర్వేషన్ ను దక్కించుకున్న కోవనూరు సురేంద్ర



ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

ఈ ఫొటోలో కనిపిస్తున్న వ్యక్తి పేరు సురేంద్ర. ఊరు కోవనూరు ఎస్ టి కాలనీ. ఊహ తెలిసిన నాటి నుండి టీడీపీ కి వీరాభిమాని అని చెప్పడం కన్నా, వీర విధేయుడు అని చెప్పొచ్చు. మొన్నటి వరకు ఈయన వాల్ల గ్రామం వరకు లారీ డ్రైవర్ గానే తెలుసు... ఈరోజు ఈయన ఒక వర్గానికి తిరుగులేని నాయకుడిగా కనిపిస్తున్నారు. వివరాల్లోకి వెళితే బుచ్చి నాయుడు కండ్రిగ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ పదవిని ఎస్టీ లకు కేటాయించా రు. అయితే సత్యవేడు ప్రోగ్రాం కో ఆర్డినే టర్ ఎస్టీ రిజర్వేష న్ ను తుంగలా తొక్కి ఆయన సొంత సామాజి క వర్గానికి అవ కాశం కల్పించి, సొంత రాజ్యాం గాన్ని అమలు చేసారు. వచ్చిన ఒకే ఒక్క అవ కాశాన్ని కుడా శంకర్ రెడ్డి పక్కదారి పట్టించడం తొ సురేంద్ర ఆవేదనకు గురయ్యాడు.తన సామాజిక వర్గానికి చెంది న నాయకులతో సమావేశమై కోర్టుకువెళ్లి వచ్చిన అవకాశాన్ని కాపాడుకోవాలని నిర్ణయిం చాడు. అనుకున్నదే తడువుగా హై కోర్టులో కేసు దాఖలాలు చేసా డు.కొంత జాప్యం జరిగినప్పటికీ, న్యాయం గెలిచింది.శంకర్ రెడ్డి అధికార మధంతొ రాజ్యాంగానికి పొడవాలనుకున్న తూట్లను హై కోర్టు తిప్పి కొడుతూ రిజర్వేషన్ ను మార్చేందు కు వీలు లేకుండా తిరిగి ఎస్టీ లకే కేటాయిస్తూ తిరుగులేని తీర్పు నిచ్చింది. ధీంతో కోవనూరు ఎస్టీ కాలనీలో సంబరాలు మిన్నంటాయి. తమ జాతి వరకు వస్తే తాము అగ్రవర్ణాలవారికి,వారి డబ్బుకు ఏమి తీసి పో మని కోవనూరుఎరుకుల కాలనీ వాసులుతేల్చిచెప్పారు.అంతే ఒక్కసారి గా నియోజ కవర్గంతో పాటు,జిల్లా మొత్తం "కోవనూరుసురేంద్ర" వైపు చూసింది.విషయం తెలుసుకున్న చాలా మంది సురేంద్రను ఒక సారి కలవమని రాయభారాలు మొదలుపెట్టా రట. ఇది ఇలా ఉంటే, అదే రిజర్వే షన్ ను ఉపయోగించి తమ అను కూల వ్యక్తుల ను ఛైర్మెన్ సీట్లో కూర్చో బెట్టెందుకు శంకర్ రెడ్డి వర్గం పావులు కధపడమే కాకుండా, ఒకమంత్రి వద్ద పంచాయతీ పెట్టనున్నట్లు సమాచారం. ఇదే వర్గం కేసు వెనక్కి తీసుకోవాలని బెధిరించినా,లక్షల రూపాయలు ఆఫర్ చేసినా సురేంద్ర ఎక్కడా వెనక్కి తగ్గకపోవడం విశేషం.

# విజిలెన్స్ అధికారుల స్పందన - భక్తుల భద్రత కోసం తక్షణ చర్యలు - టీటీడీ ఏ. వి. ఎస్. ఓ





ప్రజాభూమిప్రతినిధి – తిరుచానూరు

తిరుచానూరు అమ్మవారి ఆలయం వద్ద యాత్రికులను ఇబ్బంది పెట్టే వసూళ్ల దందాపై వచ్చిన ఫిర్యాదులను టీటీడీ సీరియస్‌గా తీసుకుంది. గేట్ నెంబర్-3 వద్ద 'నామాలు' పేరుతో జరుగుతున్న వేధింపులపై వచ్చిన వార్తలకు స్పందిస్తూ టీటీడీ ఎ.వి.యస్.ఓ ఆధ్వర్యంలో విజిలెన్స్ అధికారులు అత్యవసర చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు.ఈ సందరరేగా టీటీడీ విజిలెన్స్ అధికారులు వెల్లడిస్తూ ఆలయ పరిసరాల్లో భక్తులను వేధించే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమాభిక్ష లేదు. ఇప్పటికే ప్రాథమిక విచారణ ప్రారంభించాం. సంబంధిత వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. అలాగే, పరిస్థితిని అదుపులో పెట్టేందుకు గేట్ నెంబర్-3 వద్ద ప్రత్యేక విజిలెన్స్ సిబ్బంది, కాంటిన్యూస్ మానిటరింగ్, భక్తుల రక్షణ కోసం ప్రత్యేక పహారా ఏర్పాటు చేశారు. ప్రతీ భక్తుడు సురక్షితంగా దర్శనం చేసుకోవడం మా అత్యంత ప్రాధాన్యత. ఎవరైనా భక్తులపై బలవంతపు వసూళ్లు చేయడం, బెదిరించడం, అసౌకర్యం కలిగించడం జరిగితే కఠిన చర్యలు తీసుకుంటాం అని అధికారులు పేర్కొన్నారు. యాత్రికుల ఫిర్యాదులపై వెంటనే స్పందించిన టీటీడీ విజిలెన్స్ చర్యలను స్థానికులు, భక్తులు అభినందిస్తున్నారు.

# తిరుమల శ్రీవారి కానుకలను లెక్కించే విధానం పై ఏపీ హైకోర్టు అభ్యంతరం

## పదే పదే దొంగతనాలు జరుగుతున్నతీరు - కానుకలను లెక్కించే పురాతన మాన్యువల్ విధానం



ప్రజాభూమి ప్రతినిధి - తిరుమల

తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ కొనసాగించడం పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. మానవ ఆధారిత లెక్కింపును ముగించి, యంత్రాలు, కృత్రిమ మేధస్సుతో సహా సాంకేతికతను స్వీకరించడం ద్వారా మొత్తం ప్రక్రియను ఆధునీకరించడానికి ఇదే సరైన సమయం అని కోర్టు పేర్కొంది. తిరుమలలోని శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలోని పరకామణిలో జరిగిన దొంగతనాలను సాధారణ గృహ దొంగతనాలుగా పరిగణించలేమని ఇవి ప్రపంచవ్యాప్తంగా భక్తితో భగవంతుడికి కానుకలు సమర్పించే కోట్లాది మంది భక్తుల మనోభావాలను అవి తీవ్రంగా గాయ పరుస్తాయని జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ అభిప్రాయపడ్డారు. ఇలాంటి సందరాల్లో..సమస్య కానుకల ద్రవ్య విలువ కాదు, భక్తుల విశ్వాసం, భావోద్వేగాలు అని కోర్టు నొక్కి చెప్పింది. మానవ ఆధారిత లెక్కింపును ముగించి సాంకేతికతను స్వీకరించడం ద్వారా మొత్తం ప్రక్రియను ఆధునీకరించడానికి ఇదే సరైన సమయం అని కోర్టు పేర్కొంది. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించడం వల్ల మానవ జోక్యాన్ని గణనీయంగా తగ్గించవచ్చని కోర్టు అభిప్రాయపడింది, ఆటోమేటెడ్ అయితే దాదాపు 100 మంది అవసరమయ్యే పనిని కేవలం 10 మంది మాత్రమే నిర్వహించగలరని పేర్కొంది. మానవ ప్రమేయం తగ్గించడం నేరాలను అరికట్టడానికి సహాయపడుతుందని పేర్కొంది.భద్రతా చర్యలను బలోపేతం చేయడం, లెక్కింపు ప్రక్రియను పర్యవేక్షించే సీసీటీవీ వ్యవస్థలతో ఏఐ ని అనుసంధానించడం, హుండీ నుండి ప్రసాదాల ప్యాకింగ్, పరకామణికి రవాణా, వేరు చేయడం లెక్కింపును పూర్తిగా ఆటోమేట్ చేయాలని న్యాయమూర్తి సూచించారు. ఈ దశలలో దొంగతనాన్ని నివారించడానికి సరైన రక్షణ చర్యలు చేపట్టాలని తలుపులు తెరిచి ఉంచితే అత్యంత భక్తివంతులు కూడా ప్రలోభాలకు లోనయ్యే అవకాశం ఉందని కోర్టు వ్యాఖ్యానించింది. 2023 నాటి కేసులో నిందితుడు సివి రవి కుమార్ ఏప్రిల్ 29, 2023న తన లోదుస్తులలో విదేశీ కరెన్సీని దాచి అక్రమంగా తరలించాడు. 11,300 సుమారు రూ. 9 లక్షలుతో పట్టుబడినప్పటికీ ఎఫ్ఐఆర్ లో కేవలం 900 రికవరీ మాత్రమే నమోదైంది. నిందితులు గతంలో అనేకసార్లు విదేశీ కరెన్సీ నోట్లను దొంగిలించడం ద్వారా రూ.100 కోట్ల విలువైన ఆస్తులను కూడబెట్టారని టీటీడీ అధికారులు తరువాత కనుగొన్నారు. దీని తరువాత, ఇద్దరు టిటిడి ట్రస్ట్ బోర్డు సభ్యులు తిరుమల పరకామణి నుండి నిఘా ఫుటేజ్‌లను విడుదల చేశారు. అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు భూమన కరుణాకర్ రెడ్డి ఈ కుంభకోణాన్ని నిర్వహించారని బిజెపి నాయకుడు, ట్రస్ట్ బోర్డు సభ్యుడు జి.భానుప్రకాష్ రెడ్డి ఆరోపించారు. కేసు డిసెంబర్ 19కి వాయిదా వేశారు. దర్యాప్తుకు సహాయం చేస్తూ అనుమానాస్పద స్థితిలో మరణించిన అసిస్టెంట్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ సతీష్ కుమార్ పోస్ట్ మార్టం నివేదికను తమ ముందు ఉంచాలని కోర్టు రిజిస్ట్రార్ జ్యుడీషియల్ ను ఆదేశించింది. కోర్టు ఈ విషయాన్ని డిసెంబర్ 19కి వాయిదా వేసింది. పరకామణి దొంగతనం కేసులో కుదిరిన రాజీపై సీఐడీ దర్యాప్తు కోరుతూ..జర్నలిస్ట్ ఎం.శ్రీనివాసులు దాఖలు చేసిన పిటిషన్ విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. అక్టోబర్ 27న, టీటీడీ బోర్డు, అధికారులు, దర్యాప్తు అధికారి, ఫిర్యాదుదారుడు సతీష్ కుమార్ పాత్ర, నిందితుడు రవికుమార్, అతని కుటుంబ సభ్యుల స్థిర, చరాస్తులపై విచారణ జరపాలని సీఐడీ, ఏసీబీ డైరెక్టర్ జనరల్స్‌ను హైకోర్టు ఆదేశించింది. తదనంతరం నివేదికలు సమర్పించబడ్డాయి. సీఐడీ డీజీ ఇటీవల అదనపు నివేదికను దాఖలు చేశారు...

# 25న నెల్లూరులో అంబేద్కర్ భవన్లో అంబేద్కర్ ధర్మ స్వీకార కార్యక్రమం

## • ఏడిపిఎస్ 30 వసంతాల మహాసభను జయప్రదం చేయండి • ఏడిపిఎస్ వ్యవస్థాపకులు ఇంగిలాల రామచంద్రరావు



ప్రజాభూమిప్రతినిధి - వెంకటగిరిటౌన్

ఈనెల 25వ తేదీన నెల్లూరు నగరంలోని అంబేద్కర్ భవనం లో బౌద్ధ ధర్మ స్వీకారం మరియు అంబేద్కర్ ధర్మ పోరాట సమితి 30 సంవత్సరాల అయిన సందరరేగా మహాసభ జరుగుతాయని అందరూ పాల్గొని విజయవంతం చేయాలని అంబేద్కర్ ధర్మ పోరాట సమితి వ్యవస్థాపకులు మాస్టర్ ఇంగిలాల రామచంద్రరావు పేర్కొన్నారు. వెంకటగిరి పట్టణానికి విచ్చేసిన ఇంగిలాల రామచందర్రావు మీడియాతో మాట్లాడుతూ అంబేద్కరిజాన్ని, శిరోధార్యంగా దాల్చిన తాము అంబేద్కర్ ధర్మ పోరాట సమితిగా సంఘటితమై గత 30 సంవత్సరాలుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలకు చెందిన ప్రజల మొదలల్లోకి పంపడానికి ఎంతో కృషి చేశామన్నారు. ఉమ్మడి రాష్ట్రాలలోనూ ప్రస్తుతం ఉభయ తెలుగు రాష్ట్రాలలోనూ ఏడిపిఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రైటింగ్ అండ్ స్పీచెస్ పేరుతో వచ్చిన వాల్యూముల మీద అధ్యయన తరగతులను నిర్వహించడం జరిగిందన్నారు. అంబేద్కరిజం సదస్సు చర్చ, అంబేద్కర్ బౌద్ధం సదస్సు చర్చ, అంబేద్కరిజం మూడు రంగాల సదస్సు చర్చ ఈ మూడు అంశాల మీద జిల్లా కేంద్రాల్లో, ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ ప్రధాన నగరాలలోనూ సెమినార్లు నిర్వహించడం జరిగిందన్నారు. 1995 నుండి ఇప్పటివరకు అంటే మూడు దశాబ్దాలుగా మేము ఏడిపియస్ గా చేస్తున్న పనిని ఒక్క మాటలో చెప్పాలంటే భారతదేశ దోపిడీని తత్వ శాస్త్రమైన బ్రాహ్మణ వాదాన్ని భారత దేశ విముక్తి తత్వ శాస్త్రమైన అంబేద్కరిజంతో ఓడించడానికి తాత్విక యుద్ధాన్ని చేస్తున్నామన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ హిందూమతం అసమానతలకు, అంటరానితనానికి, అన్యాయానికి ప్రతిరూపమని ఈ సందరరేగా ఆయన స్పష్టం చేశారు. ఈనెల 25న ఏడిపిఎస్ ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు అంబేద్కర్ భవన్లో నిర్వహించు అంబేద్కర్ బౌద్ధ ధర్మ స్వీకరణ కార్యక్రమం మధ్యాహ్నం మూడు గంటలకు జరుగు ఏడిపిఎస్ 30 వసంతాల సభను విజయవంతం చేయాలని కోరుతూ దానికి సంబంధించిన కరపత్రాలను స్థానిక ఏడిపిఎస్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అంబెద్కర్ ధర్మ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఇంగిలాల. రామచంద్ర రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంగిటి. వెంకటయ్య, తిరుపతి జిల్లా అధ్యక్షులు గుండవోలు. గోపాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు నావురు. శంకర్, హరి, చందు, భాను, ప్రశాంత్,గంగయ్య, రామాంజనేయులు, వినయ్, సిదార్ధ, సంతోష్ పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పథకం రద్దుకు కేంద్రం కుట్ర

## - 19న నిరసనలకు సిపిఐఎం వందవాసి నాగరాజు పిలుపు

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్రం చేస్తున్న సవరణలకు నిరసనగా ఈనెల 19న జిల్లా పట్టణ కేంద్రాలలో గాంధీ విగ్రహాలవద్ద సత్యాగ్రహ మౌనదీక్షలతో నిరసన తెలియజేయాలని సిపిఐయం జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. చట్టబద్ధ హక్కుగా ఉన్న ఈ పథకాన్ని రద్దు చేసేందుకు కేంద్రం చేస్తున్న కుట్రలను సిపిఐయం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ ర్ అండ్ అజీవిక మిషన్ పేరుతో ఉపాధి హామీ పథకానికి "రాంరాం" పలకనున్నారు. పని హక్కుగా ఉన్న పాత చట్టాన్ని మార్చి ఇదొక సాధారణ పథకంగా అమలు చేయనున్నారు. ఇప్పటి వరకు వ్యవసాయ కార్మికులకు డిమాండ్ను బట్టి ఉపాధి కల్పించే విధానాన్ని మార్చివేసి అవసరాన్ని బట్టి పనులు పెట్టడం అంటే ఈ పథకం మౌలిక స్వభావాన్ని నిర్వీర్యం చేయడమే. గ్రామీణ కూలీలకు మోడీ ప్రభుత్వం చేస్తున్న ద్రోహాన్ని పక్కదారి పట్టించేందుకు ఈ పథకంలోని మహాత్మా గాంధీ పేరును తొలగించారు. పనిదినాలు 100 నుండి 125 రోజులకు పెంచనున్నట్లు చెప్పడం ప్రజలను మభ్యపెట్టేందుకే. ఉపాధి హామీ పథకం అమలులో కీలకమైన రాష్ట్రాల భాగస్వామ్యం కొత్త బిల్లు వల్ల నామమాత్రంగా మారుతుంది. మరోవైపు 10 నుండి 40 శాతానికి రాష్ట్రాలపై భారం పెంచారు. ఇప్పటికే యంత్రాలు కేటాయించి కూలీల డిమాండ్ తగ్గించారు. వ్యవసాయ పనుల పేరుతో 60 రోజుల ఉపాధిని సస్పెండ్ చేసి ఈ పథకాన్ని రైతులకు పోటీగా మారుస్తుంది. ఈ పథకం అమలుకు ఇప్పటి వరకు కేంద్రం ఇస్తున్న 90% నిధులను 60 శాతానికి తగ్గించి రాష్ట్రాలపై వేల కోట్ల అదనపు భారం వేస్తున్నారు. మన రాష్ట్రంపై ఏటా సుమారు నాలుగు వేల కోట్లు అదనపు భారం పడనుంది. ఇప్పటికే లక్షల కోట్లు అప్పుల్లో వున్న రాష్ట్రం ఈ అదనపు భారాన్ని ఎలా భరించగలదు? మోడీ ప్రభుత్వానికి కీలక మద్దతు గా వున్న తెలుగుదేశం. జనసేన పార్టీలు కొత్త ఉపాధి బిల్లును ఉపసంహరించుకునేటట్లు కేంద్రంపై ఒత్తిడి తేవాలి. మన రాష్ట్రానికి చెందిన అన్ని పార్టీల ఎంపీలు పార్లమెంటులో దీన్ని వ్యతిరేకించాలని విజ్ఞప్తి చేస్తున్నది. ఈ నెల 19వ తేదీ గాంధీజీ విగ్రహాల వద్ద సిపిఐయం చేస్తున్న నిరసనల్లో పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సిపిఐయం జిల్లా కమిటీ కోరుతుంది అన్నారు...

# ప్రజా దర్బార్‌తో సమస్యలకు పరిష్కారం

## -మంత్రి నారా లోకేష్ ఆలోచనతో ప్రజలకు చేరువైన కార్యక్రమం లి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

## - పిచ్చాటూరు లో ఎమ్మెల్యే ప్రజా దర్బార్ కు విశేష స్పందన లి ప్రజా దర్బార్ లో 73 అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే





ప్రజాభూమి ప్రతినిధి - పిచ్చాటూరు :

పిచ్చాటూరులో నిర్వహించిన ఎమ్మెల్యే ప్రజా దర్బార్‌కు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. యువనేత, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనతో ప్రారంభమైన ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించే సమర్థ వేదికగా మారిందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. బుధవారం ఉదయం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం నేతృత్వంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్‌కు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఈ కార్యక్రమం ప్రతి మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యేల ద్వారా నిర్వహిస్తూ, ప్రజలకు తక్షణ పరిష్కారం చూపే ఆయుధంలా మారిందని తెలిపారు. ఈ ప్రజా దర్బార్‌లో మొత్తం 73 అర్జీలు స్వీకరించినట్లు ఎంపీడీఓ వెల్లడించారు. వాటిలో 25 అర్జీలు ఇంటి పట్టాలు, 24 అర్జీలు రెవెన్యూ సమస్యలు 24 అర్జీలు పెన్షన్, స్మశాన సమస్యలు గా ఉన్నాయని వివరించారు.

**చిన్న సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం.. :**చిన్న సమస్యలను అక్కడే ఉన్న ఎంపీడీఓ, తహశీల్దారు సహా సంబంధిత శాఖల అధికారుల ద్వారా తక్షణ పరిష్కార మార్గం చూపగా, పెద్ద సమస్యలను జిల్లా ఉన్నతాధికారులతో చర్చించి వారం లోపల పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రజా దర్బార్ కార్యక్రమానికి ప్రజల నుంచి భారీ స్పందన లభించింది. అధిక సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను అర్జీల రూపంలో సమర్పించడం గమనార్హం. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మహమ్మద్ రఫీ, తహశీల్దారు సుబ్రమణ్యం, డిప్యూటీ ఎంపీడీఓ రవికుమార్, డీఈ గోపాల్, ఏఎంసీ మాజీ చైర్మన్ డి. ఇలంగోవన్ రెడ్డి, ఆయకట్ట చైర్మన్ రవి రెడ్డి, మండలంలోని వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# 60 సం. క్రితం పేదల కొన్న భూముల పై పెద్దల కన్ను

## హైకోర్టులో డివిజన్ బెంచ్ లో 32 మంది రైతులకు అనుకూలంగా వచ్చిన తీర్పు - హైకోర్టు, డివిజన్ బెంచ్ ల ఉత్తర్వులను బేఖాతార్ చేస్తున్న తాసిల్దార్, వీఆర్వో

ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం



తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం చిలమత్తూరు గ్రామంలో 60 సం" రిజిస్ట్రేషన్ చేసుకుని పట్టాదారు పాసుబుక్, ఖాతా నెంబరు, బ్యాంకు లోన్లు తీసుకొని సాగు చేసుకుంటున్న 32 మంది రైతుల భూమికి శేషప్రియ అను ఈమె వారసులమని తాసిల్దార్ వద్ద నుండి నోటీసులు ఇప్పించారని 32 మంది రైతులు కొన్న భూమి మాది అని శేషప్రియ హైకోర్టులో పిటిషన్ వేయగా జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో చిలమత్తూరు గ్రామంలో గ్రామ సభ ద్వారా నివేదిక హైకోర్టుకు పంపగా హైకోర్టులో రైతులకు అనుకూలంగా తీర్పునిచ్చిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. మళ్లీ డివిజన్ బెంచ్ లో పిటిషన్ వేయగా అక్కడ కూడా రైతులకు అనుకూలంగా ఉత్తర్వులు జారీ అయ్యాయని రైతులు తెలిపారు. వరదయ్యపాలెం మండలంలో తాసిల్దార్ మారిన ప్రతిసారి శేష ప్రియ 32 మంది రైతులకు వీఆర్వో ద్వార నోటీసులు ఇప్పుస్తుందని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత విషయంపై వరదయ్యపాలెం తాసిల్దార్ పై చిలమత్తూరు వీఆర్వో పై ప్రజా దర్బార్ కార్యక్రమంలో హెూం మంత్రి అనితకు మరియు తిరుపతి జిల్లా కలెక్టర్ కు 32 మంది రైతుల కలిసి వినత పత్రం అందజేశామని అధికారులు వెంటనే స్పందించి రైతులకు శాశ్వత పరిష్కారం చూపాలని తెలియజేశారు...

# నారా వారి పల్లి లో ప్రకృతివ్యవసాయంపై క్షేత్రస్థాయిలో అవగాహన..!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

నారాబాదివల్లిలో ప్రకృతి వ్యవసాయంపై 5 రోజులుశిక్షణలో భాగంగా బుధవారం 3వరోజు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ షణ్ముగం ఆధ్వర్యం లో నారావారిపల్లి క్లస్టర్ లోఫార్మర్ మాస్టర్ ట్రైనర్ మరియు ఇంటర్నెట్ కమ్యూనిటీ రీసెర్చ్ పర్సన్ లుఫీల్డ్ విజిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా నారావారిపల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయం అమలులో ఉన్న ఎనీ టైం మనీ,వరిలో ఏ గ్రేట్ మరియుకిచెన్ గార్డెన్స్,పిఎండిఎస్ మోడల్ పంటలు పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూర్య మండల మోడల్ ను సందర్శించారు. ఈ ఫీల్డ్ విజిట్ ద్వారాకృతి వ్యవసాయం అమలునుక్షేత్రస్థాయిలో అవగాహన చేసుకుని,శిక్షణలో పొందిన ధ్యానాన్ని ప్రాయోగికంగా అన్వాయించుకునేఅవకాశం కల్పించారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ ప్రాజెక్టు మేనేజర్ షణ్ముగం,అడిషనల్ డిస్టిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ పట్టాభిరెడ్డి,స్టేట్ ప్రాజెక్టు మేనేజ్మెంట్ యూనిట్ టీం రామకృష్ణ, డిస్టిక్ ట్రైనింగ్ టీం శ్రీదేవి,డిపిఎంయూ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతలు సహకరించండి: చిన్నబాబు





ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు వారి విద్యాభివృద్ధికి దాతలు సహకరించాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి కమిటీ డైరెక్టర్ చిన్నబాబు అన్నారు బుధవారం రామచంద్రపురం మండలం కమ్మకండ్రిగ చేకూరి నాగమ నాయుడు యర్రమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సొసైటీ ఫర్ సోషియల్ సర్వీస్ స్వచంద సంస్థ ఆధ్వర్యంలో 10 వ తరగతి విద్యార్థుల అవసరాలను గుర్తించి సొంత ఖర్చులతో పరీక్షలకు ఉపయోగపడే ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్సిల్స్, పెన్లు తదితర స్టేషనరీ సామగ్రిని ఉచితంగా వితరణ చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ విద్యే భవిష్యత్తుకు పునాది అనే నమ్మకంతో విద్యార్థులకు అవసరమైన మౌలిక సహాయం అందించడం ద్వారా వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచే ప్రయత్నం చేస్తున్నామని పిల్లల అభివృద్ధే లక్ష్యంగా, సేవా భావంతో ముందుకు సాగుతున్నామని దూర ప్రాంతాల నుండి తల్లితండ్రులను బంధువులను వదిలి విద్య కోసం ఇక్కడికి వచ్చి విద్యను అభ్యసిస్తున్న పిల్లలకు అవసరమైన విద్యా సామాగ్రిని అందించిన సొసైటీ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం అభినందించారు ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు తోడుగా ఉన్నామన్న ధైర్యం వాళ్లలో కలుగుతుందని ఇలాంటి కార్యక్రమాలు వాళ్లలో గుర్తింపుగా నిలిచిపోయి ప్రేమగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి,సింగిల్ విండో చైర్మన్ చేకూరి జనార్ధన్ చౌదరి, మండల విద్యాశాఖాధికారులు మార్కండేయ నాయుడు జయ వేలు, ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# మహిళా సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

## -మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి నదియా



ప్రజాభూమిప్రతినిధి - శ్రీకాళహస్తిటౌన్

శ్రీకాళహస్తి పట్టణంలోని స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో మహిళా సమాఖ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంకి జిల్లా కార్యదర్శి నదియా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందరరేగా మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు భద్రత లేకుండా పోయిందన్నారు ప్రభుత్వం ఎన్ని చట్టాలు తెచ్చినప్పటికీ వాటి అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి పల్లెలో, గల్లీలో బెల్ట్ షాపులు యదేచ్ఛగా కొనసాగిస్తూ పేద, మధ్యతరగతి కుటుంబాలను చిన్న భిన్నం చేస్తున్నారన్నారు. మద్యం ఏరులై పారుతున్నప్పటికీ ఎక్సైజ్ శాఖ అధికారులు కల్లుండి కబోదుల్లాగా, వ్యవహరిస్తున్నారన్నారు. రాబోయే కాలంలో బెల్ట్ షాపులకు వ్యతిరేకంగా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామన్నారు. సమావేశం అనంతరం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మంజులమ్మ ప్రజానాట్య మండల జిల్లా అధ్యక్షులు చారులత స్థానిక మహిళా నాయకులు గీత, గంగాభవాని, సుబ్బమ్మ, రోజా, లక్ష్మి, సుజాత, గంగమ్మ, మునమ్మ, రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తడ ఎంపీడీవో కార్యాలయం నందు అలంకరణ చేపల పెంపకం పై శిక్షణా కార్యక్రమం




ప్రజాభూమి ప్రతినిధి - తడ

తిరుపతి జిల్లా తడ మండలం ఎంపీడీవో కార్యాలయం నందు బుధవారం అలంకరణ చాపల పెంపకం పై మత్స్యశాఖ ఆధ్వర్యంలో సిజిఎఫ్ ఫ్ - ఈ.సి.ఆర్.ఐ.సి.కే ప్రాజెక్టు సహకారంతో మత్స్యశాఖ మహిళలకు ఎస్.జి.హెచ్ సభ్యులకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. భారతదేశ తీరప్రాంత వాసులలో ప్రతికూల వాతావరణ పరిస్థితులలో సామర్థ్యాన్ని పెంపొందించడం ముఖ్య ఉద్దేశ్యం. జి.సి.ఎఫ్ మరియు సర్ సమన్యం ద్వారా 100% గ్రాంటు మరియు మత్స్యశాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా అలంకరణ చేరుల పెంపకం పై శిక్షణా అశ్వరాయం తయారి పెంపకం మరియు మార్కెటింగ్ పై సంపూర అవగాహన కల్పించడం, మత్స్యశాఖ వారి ఆధ్వర్యంలో అలంకరణ చేపల పెంపకం పై ఈ నెల ఆఖరుకు ప్రాజెక్టు జిల్లా కలెక్టర్ కార్యరూపం దాల్చనుంది అని మత్స్యశాఖ వారి సైడ్లైన్స్ ప్రకారం ఒక్క యూనిట్ కి 3 కుటుంబాలను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బెస్త కార్పొరేషన్ చైర్మన్ బొమ్మన శ్రీధర్, ఎంపీడీవో శేఖర్ నాయక్, ఏడి రాజేష్, డిస్టిక్ కోఆర్డినేటర్ జస్వంత్, మండల మత్స్య శాఖ అభివృద్ధి మహీజ, ఏపీఎం రాజారెడ్డి, పొదుపు గ్రూపు సభ్యులు పాల్గొన్నారు...

## వైజ్ఞానిక ఆలోచనలకు వేదికగా మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్



ప్రజాభూమి తొండూరు: పుస్తకాల పులుకే పరిమితం కాకుండా, ప్రయోగాల రూపంలో విజ్ఞానాన్ని ఆవిష్కరించే వేదికగా తొండూరు మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ప్రదర్శన నిలిచింది. జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో బుధవారం ఘనంగా నిర్వహించిన ఈ ప్రదర్శనలో విద్యార్థుల ప్రతిభ, ఆలోచనా శక్తి, సృజనాత్మకత స్పష్టంగా దర్శనమిచ్చాయి. ఈ విజ్ఞానోత్సవాన్ని తొండూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బారెడ్డి, మండల విద్యాశాఖ అధికారి శివప్రసాద్ రాజు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శాస్త్రీయ దృక్పథమే సమాజాభివృద్ధికి పునాది అని పేర్కొని, విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు.మండలంలోని ఆరు ఉన్నత పాఠశాలల నుంచి వచ్చిన విద్యా ర్థులు తొమ్మిది థీమ్‌లలో తమ ఆలోచనలను ప్రాజెక్టులు గా మలిచారు. మొత్తం 30 స్టాల్స్‌లో ప్రదర్శించిన నమూనాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.



తొండూరు జూనియర్ కళాశాల అధ్యాపకులు ప్రవీణ్, వెంకట సుబ్బ య్యలు ప్రాజెక్టులను పరిశీలించి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.వ్యవసాయ రంగంలో నీటి వినియోగాన్ని తగ్గించే డ్రిప్ ఇరిగేషన్ విధానం, ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా రూపొందించిన వినూత్న నమూనాలు, పర్యావరణ హితమైన గ్రీన్ ఎనర్జీ ఆలోచనలు, ఆధునిక సాంకేతికతపై రూపొందిన ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అలాగే వినోద గణితం, ఆరోగ్యం–పరిశుభ్రత, నీటి సంరక్షణ అంశాలపై రూపొందించిన ప్రాజెక్టులు విద్యార్థుల సామాజిక బాధ్యతను ప్రతిబింబించాయి.

ఈ సైన్స్ ప్రదర్శన విద్యార్థుల్లో పరిశీలన శక్తిని పెంపొందించి, ప్రశ్నించే మనస్తత్వాన్ని అభివృద్ధి చేస్తుందని నిర్వా హకులు అభిప్రాయపడ్డారు. భవిష్యత్తు శాస్త్రవేత్తలకు ఇదే తొలి అడుగని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 27 మంది విద్యార్థులు ఈ నెల 20న కమలాపురంలో నిర్వహించనున్న జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శ న–2025కు ఎంపికైనట్లు మండల విద్యాశాఖ అధికారి శివప్రసాద్ తెలిపారు. విద్యార్థుల్లో శాస్త్రీ య దృక్పథం, సృజనాత్మకతను పెంపొందించడమే ఈ ప్రదర్శన ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు.

## తీర ప్రాంత భద్రతకు బలమైన చర్యలు నైపుణ్యాభివృద్ధికి ఊతం

### ఎంపీ సానా సతీష్ బాబు ప్రశ్నకు కేంద్రం శుభవార్త

ప్రజాభూమి ప్రతినిధి కాకినాడ




ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతాల భద్రతను మరింత బలోపేతం చేస్తూ, సామాజికంగా వెనుకబడిన వర్గాల నైపుణ్యాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టినట్లు రాజ్యసభలో స్పష్టమైంది. ఎంపీ సానా సతీష్ బాబు అడిగిన ప్రశ్నలకు స్పందిస్తూ కేంద్ర మంత్రులు తుఫాన్ సన్నద్ధత పి ఎం -డి ఏ కె ఎస్ హెచ్ నైపుణ్య శిక్షణపై వివరాలు వెల్లడించారు. జాతీయ తుఫాన్ ప్రమాద నివారణ ప్రాజెక్టు (ఎన్ సి ఆర్ ఎం పి )–దశ–I కింద ఆంధ్రప్రదేశ్‌లో 354.84 కోట్ల వ్యయంతో 219 బహుళోద్దేశ తుఫాన్ ఆశ్రయ కేంద్రాలు నిర్మించినట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ తెలిపారు. ఈ దశ 2018లో పూర్తయ్యిందని, అప్పటి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయకత్వంలో తీర భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చిన ట్లు పేర్కొన్నారు. కాకినాడలో 9 తుఫాన్ షెల్టర్లు ఉండగా, శ్రీకాకుళం, నెల్లూరు, కోనసీమ, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల్లోనూ విస్తృత కవరేజ్ ఉందన్నారు. ఈ కేంద్రాల్లో మౌలిక సదుపా యాలు, ప్రాథమిక వైద్య సేవలు, దివ్యాంగులకు అనుకూల ఏర్పాట్లు, విపత్తులను తట్టుకునే నిర్మాణం వంటి సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. ఇదే సమయంలో పి ఎం డి ఏ కె ఎస్ హెచ్ (ప్రధాన్ మంత్రి దక్షత ఔర్ కౌశల్ సంపన్న హిత(గ్రాహి) పథకం కింద ఆంధ్రప్రదేశ్‌లో 5,331 మందికి నైపుణ్య శిక్షణ అందించగా, అమలు సంస్థల ద్వారా 493.77 లక్షల నిధులు వినియోగించినట్లు కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి బి.ఎల్. వర్మ తెలిపారు.


## అనుమానిత ప్రాంతాలపై స్పెషల్ డ్రైవ్

- పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా
- చట్ట వ్యతిరేకతకు పాల్పడితే కఠిన చర్యలు: సీఐ టి.నరసింహులు



ప్రజాభూమి, వేంపల్లె: గంజాయి, నిషేధిత మత్తు పదార్థాలు సేవించే వారిపై, అసాంఘిక కార్యకలాపాలు, అనుమానిత ప్రాంతాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు సీఐ టి.నరసింహులు వెల్లడించారు. బుధవారం జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు వేంపల్లె సీఐ టి.నరసింహులు, సిబ్బంది డ్రోన్ టెక్నాలజీ ద్వారా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. అత్యాధునిక డ్రోన్ కెమెరాలతో పాటు పోలీస్ సిబ్బంది రంగంలోకి దిగి జల్లెడ పడుతూ దాడులు నిర్వహించి నిందితులను గుర్తించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ. నరసింహులు మాట్లాడుతూ అనుమానిత ప్రాంతాల నుండి పారిపోయిన నిందితులను డ్రోన్ కెమెరాల ద్వారా గుర్తించి, వీరిని పట్టుకుని కౌన్సిలింగ్, తదితర చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. నిరంతరం అనుమానిత ప్రాంతాల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా, జల్లెడ పట్టడం జరుగుతుందని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.






## విమర్శలకు బెదిరేదీ లేదు..

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: జిల్లాల కలెక్టర్లు ప్రభుత్వానికి అంబాసిడర్లుగా పనిచేయాలని, ప్రభుత్వంపై సానుకూలత రావాలంటే అధికారులదే కీలకపాత్రగా ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు ఏపీ గురించే చర్చించుకునేలా... ప్రభుత్వంపై ప్రజలకున్న విశ్వసనీయత కొనసాగించేలా చూడాలని అధికారులకు మార్గదర్శనం చేశారు. పొలిటికల్ గవర్నెన్సు అనేది కీలకమని... కలెక్టర్లు తమ ప్రతిభ ద్వారా కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా చూడాలని సీఎం చెప్పారు. ప్రతీ నిమిషం తనని తాను మరింత ఉన్నతంగా తీర్చిద్దుకుంటున్నాని అధికారులకు ముఖ్యమంత్రి వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇక నుంచి స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ ఉండాలని ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తరహా విధానాన్నే పరిపాలనలోనూ తెస్తున్నట్టు సీఎం ప్రకటించారు. రాష్ట్ర సచివాలయంలో రెండు రోజుల పాటు జరుగుతున్న 5వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో బుధవారం వివిధ అంశాలపై సీఎం జిల్లా కలెక్టర్లకు సూచనలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్లు, అధికారుల పనితీరును స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సే కొలమానంగా తీసుకుంటామని స్పష్టం చేశారు. కొన్ని జిల్లాలు అనుసరించే బెస్ట్ ప్రాక్టీసెస్ మిగతా జిల్లాల్లోనూ అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కొన్ని అంశాల్లో ప్రజాప్రతినిధుల సేవలను కూడా వినియోగించుకోవాలని సూచించారు. అధికా రులు, ప్రజాప్రతినిధులు ఎవరైనా నిత్య విద్యా ర్థి గానే ఉండాలని, నిరంతరం వివిధ అంశా లను తెలుసుకుంటూ అభివృద్ధిలో భాగస్వామి కావాలని చెప్పారు. కలెక్టర్ల సదస్సులో చర్చలు మొక్కుబడిగా సాగకుండా... అర్థవంతమైన సమీక్షలు, చర్చలు జరపాలన్నారు. ప్రజల్లో సంతృప్తిని పెంచేలా పౌరసేవలను అందించాలని కలెక్టర్లను కోరారు. ఫిర్యాదులన్నింటికీ పరిష్కారం చూపాలిముఖ్యమంత్రి మాట్లాడుతూ... 'ప్రజా పాలనలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు వీలుగా ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నాం. ప్రజల నుంచి వచ్చిన గ్రీవెన్సులను కూడా వేగంగా పరిష్కరించి పారదర్శకంగా ఆన్‌లైన్‌లో ఉంచండి. లిటిగేషన్లపై ప్రజల్లో చైతన్యం పెంచి వాటిని పరిష్కరించుకునేలా అవగాహన పెంచుదాం. నీటి సమస్యలు, మద్దతు ధరలు లేకపోవటం, భూ వివాదాలు, విద్యుత్ బిల్లులు ఎక్కువ రావటం లాంటి సమస్యలు కూడా గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా పెద్దఎత్తున వచ్చాయి. ఇప్పుడు మనం నీటి భద్రత తెచ్చాం, రైతులకు మెరుగైన ధరలు దక్కేలా చూస్తున్నాం. విద్యుత్ ఛార్జీలు పెంచకపోగా... తగ్గించాం. వ్యవస్థలో ఉండే లోపాలను అడ్డుగా పెట్టుకుని కొందరు పనిచేయకుండా తప్పించుకుంటున్నారు. రెవన్యూ శాఖలో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది. ఫైళ్లను పరిష్కరించుకుండా తమ వద్ద నుంచి వేరే వారికి పంపించేస్తున్నారు. ఇకపై ఫిర్యాదులన్నింటికీ పరిష్కారం చూపాలి. డేటా డ్రివెన్ గవర్నెన్స్ ద్వారా నిర్ణయాలు తీసుకోవాలి. ప్రతీ శాఖ ఆన్‌లైన్ ద్వారా ఫైళ్లు నడపాలి సేవలు అందించాలి. చేసిన పనిని సామాజిక మాధ్యమాల్లో అందరూ గొప్పగా చెప్పుకునే స్థాయిలో మన చర్యలు ఉండాలి.' అని అన్నారు. పరిపాలనలో పవన్, లోకేష్ భేష్ఇళ్లు లేని పేదలు, రైతులు, మహిళలు, చిన్నారులు, యువత ఇలా అన్ని వర్గాలకు మంచి చేయడం ద్వారా ప్రజల్లో సానుకూలత వస్తుందని ముఖ్యమంత్రి సూచించారు. జీఎస్డీపీ, కేపీఐ, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించేలా చర్చించాలన్నారు. నిర్దేశించిన లక్ష్యాల ద్వారా ఫలితాలు ఎలా వస్తున్నాయన్నదే ముఖ్యమని, మనం చక్కగా ప్రజలకు సేవలందిస్తున్నాం... కానీ మరింత సమర్థవంతంగా పని చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. లోటుపాట్లను సవరించుకుంటేనే ప్రజల్లో సంతృప్తి వస్తుందన్నారు. 5,757 మందికి కానిస్టేబుళ్లుగా నియామక పత్రాలు ఇవ్వడం చాలా సంతోషమనిపించిందని సీఎం అన్నారు. నియామకపత్రం తీసుకున్న ఓ కానిస్టేబుల్ తన ఊరికి రోడ్డు లేదని ఉప ముఖ్యమంత్రికి సమాచారం అందిస్తే... అదే వేదిక నుంచి ఆ రోడ్డుకు రూ. 3.90 కోట్లు మంజూరు చేయించామన్నారు. ఉప ముఖ్యమంత్రి వేరే రంగం నుంచి వచ్చినా... పరిపాలనలో చక్కటి పనితీరు కనబరుస్తున్నారని, మంత్రి లోకేష్ గూగుల్ డేటా సెంటర్ విశాఖకు తీసుకువచ్చారని ప్రశంసించారు. గత పాలకుల నిర్వాకం వల్ల నిర్వీర్యం అయిపోయిన కేంద్ర ప్రాయోజిత పథకాలన్నీ పునరుద్ధరించామని చెప్పారు. సూపర్ సిక్స్... సూపర్ సక్సెస్'సూపర్ సిక్స్‌ను సూపర్ సక్సెస్ చేశాం. పేదలకు ఆర్థికంగా అండగా ఉండేందుకే సూపర్ సిక్స్ పథకాలను తీసుకొచ్చాం. సామాజిక భద్రత పెన్షన్లను మొదటి తేదీనే అందిస్తున్నాం. తల్లికి వందనం ద్వారా ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ ఇస్తున్నాం. అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు రెండు విడతల్లో ఒక్కో రైతుకు రూ.14 వేలు ఇచ్చాం. దీపం-2.0, స్త్రీశక్తి, మెగా డీఎస్సీ, కానిస్టేబుల్ ఉద్యోగాలు కూడా భర్తీ చేశాం. డ్వాక్రా, మెప్మాను ఇంటిగ్రేట్ చేస్తున్నాం. పెద్ద ఎత్తున గృహ నిర్మాణాలు చేపడుతున్నాం... అందరికీ ఇళ్లు అందేలా చేస్తున్నాం. పీ4 ద్వారా పేదలకు చేయూత అందించటమే లక్ష్యం. ప్రివెంటివ్, క్యురేటివ్, కాస్ట్ ఎఫెక్టివ్ మేనేజ్మెంట్ ద్వారా వైద్యారోగ్యాన్ని ప్రజలకు అందించాలి.' అని ముఖ్యమంత్రి అన్నారు. వేగంగా అనుమతులు మన లక్ష్యంవిశాఖలో నిర్వహించిన భాగస్వామ్య సదస్సులో రూ.13.26 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, అలాగే ఇప్పటి వరకు రూ. 8.29 లక్షల కోట్ల పెట్టుబడులను ఎస్ఐపీబీ ద్వారా ఆమోదించామని ముఖ్య మంత్రి వివరించారు. ఈ పెట్టుబడులతో 23 లక్షలకు పైగా ఉద్యోగాలు రాష్ట్రానికి వస్తాయని చెప్పారు. స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, గ్రీన్ హైడ్రోజన్ సిటీల ద్వారా పెట్టుబడులు ఆకర్షిస్తున్నామని అన్నారు. వచ్చిన పెట్టుబడులకు అనుమతులు, భూ కేటాయింపుల విషయంలో కలెక్టర్లు కూడా వేగంగా స్పందించాలని సీఎం సూచించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానానికి వచ్చామని... పెట్టుబడులు పెట్టేవా రికి అండగా ఉండాల్సిన అవసరం ఉంద న్నారు. అన్నిరంగాల్లోనూ లక్ష్యాలకు అనుగు ణంగా కార్యాచరణ అమలైతే జీఎస్డీపీలో 15 శాతం వృద్ధి సాధ్యమేనని సీఎం స్పష్టం చేశారు. నీటి భద్రత, ఉద్యోగాల కల్పన, అగ్రిటెక్ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వ డం ద్వారా ఈ వృద్ధిని సులభంగా సాధించవచ్చన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ దేశానికి సుస్థిరమైన పాలన అందిస్తున్నారని, ఇప్పుడు ప్రపంచం అంతా భారత్ గురించి ఆలోచన చేయకుండా ముందుకు వెళ్లటం లేదని సీఎం తెలిపారు. నాలెడ్జ్ ఎకానమీకి వెన్నుముక ఐటీ రంగమని... ఇందుకు అవసరమైన ఐటీ నిపుణులకు రాష్ట్రంలో లోటు లేదన్నారు. పీపీపీలో నిర్మిస్తే ప్రైవేట్ పరం కాదుజిల్లాల కలెక్టర్ల సమావేశంలో పీపీపీ పద్ధతిలో మెడికల్ కాలేజీల నిర్మాణంపై సీఎం స్పష్టత ఇచ్చారు. పీపీపీ ద్వారా వైద్య సేవలు మరింత మెరగవుతాయని అన్నారు. వైద్య కళాశాలలు ప్రైవేటు పరం చేసేశారని కొందరు మాట్లాడుతున్నారని... అయితే పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణం చేపడుతున్నా... అవి ప్రభుత్వ కళాశాలల పేరుతోనే నడుస్తాయని చెప్పారు. మెడికల్ కాలేజీల నిబంధనలు కూడా రాష్ట్ర ప్రభుత్వమే నిర్దేశిస్తుందని స్పష్టం చేశారు. 70 శాతం మందికి ఎన్టీఆర్ వైద్య సేవలు ఆయా కళాశాలల్లోనే అందుతున్నాయని, సీట్లు కూడా పెరిగినట్టు వివరించారు. రూ.500 కోట్లతో రుషికొండ ప్యాలెస్ నిర్మించి డబ్బులు వృధా చేశారని, అవే డబ్బులతో రెండు మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తయి ఉండేదని చెప్పా రు. రుషికొండ ప్యాలెస్ నిర్వహణ ఇప్పుడు ప్రభుత్వానికి భారంగా మారింద న్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా పీపీపీ కింద ప్రాజెక్టు లు చేపడుతోందని అన్నారు. రోడ్లను పీపీపీ ద్వారానే నిర్మిస్తున్నారని... అలాగని అది ప్రైవేటు వ్యక్తులది అయిపో తుందా అని సీఎం ప్రశ్నించారు. విమర్శలు చేస్తే భయపడేది లేదని, వాస్తవాలన్నీ ప్రజలకు తెలియ చేయాలన్నారు. గత ప్రభుత్వంలో చేసిన తప్పు లు చాలా ఉన్నాయని, జీతాలు కూడా ఇవ్వలే ని పరిస్థితిలో ఉండేవారని సీఎం అన్నారు. 13, 14 శాతం మేర అత్య ధిక వడ్డీలతో అప్పులు తెచ్చి సమస్యలు సృష్టించారని, అనాలోచిత విధానాలతో అనవసరపు ఖర్చు పెరిగిందన్నారు. ఇప్పుడు స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికతో అప్పులు రీ-షెడ్యూలు చేస్తున్నా మని సీఎం అన్నారు. చివరికి గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా వచ్చిన 70 శాతం ధ్వంసమైన రోడ్లను కూటమి ప్రభుత్వంలో మరమ్మతులు చేసి, కొత్తగా రోడ్లు వేస్తున్నామని సీఎం వెల్లడించారు.

**జిల్లా కలెక్టర్లే ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లు 'స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్' మన విధానం నిత్య విద్యార్థుల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు**

**5వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

### పీపీపీతోనే మెరుగైన వైద్య సేవలు



## ఢిల్లీలో కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో ఏపీ బీజేపీ నేతల భేటి




### ఏపీలో 'అటల్-మోదీ సుపరిపాలన యాత్ర'కు విశేష స్పందన, అమిత్ షాకు వివరించిన బిజెపి ఎపి చీఫ్ పివిఎన్ మాధవ్

### రాష్ట్ర అభివృద్ధిపై పలువురు కేంద్ర మంత్రులతో చర్చలు

న్యూఢిల్లీ: ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, ఏపీ బీజేపీ అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అభివృద్ధి అంశాలపై వారు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రారంభించిన సంక్షేమ పథకాలు, సుపరిపాలన విధానాలను ప్రధాని నరేంద్ర మోదీ సమర్థవంతంగా పటిష్టంగా ముందుకు తీసుకువెళ్తున్న తీరు ప్రజలకు వివరిస్తూ ఏపీ బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న అటల్ మోడీ సుపరిపాలన యాత్ర కు ప్రజల నుంచి మంచి స్పందన వస్తున్నట్లు అమిత్ షా కు వివరించారు. దీనితో పాటు ఏపీకి సంబంధించి పలు కీలక అభివృద్ధి అంశాలతో అమిత్ షా తో వారు చర్చించారు. అనంతరం బిజెపి కేంద్ర కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బిజెపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నితిన్ నబిన్ ను ఎపి బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్, బిజెపి మంత్రులు మర్యాదపూర్వకంగా కలసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. పార్లమెంట్ భవనంలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలశాఖ మంత్రి హెచ్ డి కుమారస్వామి, కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కేంద్ర పౌర విమానయ శాఖామంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు లను శ్రీనివాస వర్మ, పివిఎన్ మాధవ్, సత్య కుమార్ యాదవ్ లు కలిసి రాష్ట్రానికి సంబంధించిన పలు పెండింగ్ ప్రాజెక్టులు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఏపీలోని పలు స్టేట్ హైవే లను నేషనల్ హైవేలుగా మార్పు చేయాలని కోరుతూ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కి వినతిపత్రం అందజేశారు. పార్లమెంట్ ఆవరణలో ప్రముఖ కథా రచయిత, రాజ్యసభ సభ్యులు విజయేంద్ర ప్రసాద్ ను కలిశారు. మొత్తం మీద ఉదయం నుండి సాయంత్రం వరకు ఏపీ బీజేపీ నేతలు కేంద్రమంత్రులతో వరుస బేటీలు అయ్యారు.

### పారా రైస్ షూటర్ ఎస్ హెచ్ టు కేటగిరీ పోటీలో

## కాకినాడ చెందిన సత్య జనార్ధన్ శ్రీధర్ రాయల్ గోల్డ్ సిల్వర్ బ్రొనజ్ కప్పులు..



ప్రజాభూమి ప్రతినిధి, కాకినాడ

కాకినాడకు చెందిన సత్య జానార్ధన శ్రీధర్ రాయల, పారా రైఫిల్ షూటర్ (కేటగిరి ఎస్ హెచ్-2) కాకినాడ 68వ నేషనల్ షూటింగ్ ఛాంపియన్‌షిప్ భోపాల్ లో 2025 డిసెంబర్ 12 నుంచి 16వ తేదీ వరకు జరిగిన ఛాంపియన్ షిప్ పోట్టీలలో పాల్గొని ఈ విజయాలను సాధించాను ఆయన ఆర్ 9 (50 మీ. (ప్రోన్) గోల్డ్ కప్ (10 మీ. (ప్రోన్) ఆర్ ఐదు లో సిల్వర్ కప్ (10 మీ స్ట్యాండింగ్) ఆర్ 4 లో బ్రోనజ్ కప్ సాధించారు. ఈ విజయం సాధించిన సత్య జనార్ధన్ శ్రీధర్ రాయల్ కి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## తెలుగుదేశం పార్టీ గెలుపుకు కలిసి కట్టుగా పని చేద్దాం

- పార్టీలకు అతీతంగా ప్రగతి వైపు అడుగులు వేద్దాం
- టిడిపి నియోజకవర్గ ఇంచార్జి బిటెక్ రవి
- పెద్దసంఖ్యలో టిడిపిలోకి చేరికలు



ప్రజాభూమి, వేంపల్లె

తెలుగుదేశం పార్టీ గెలుపుకు కలిసి కట్టుగా పని చేద్దామని, పార్టీలకు అతీతంగా అభివృద్ధి, ప్రగతి వైపు అడుగులు వేద్దామని ఆ పార్టీ పులివెందుల నియోజకవర్గం ఇంచార్జి ఎమ్.రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) పిలుపునిచ్చారు. బుధవారం వైఎస్ఆర్సీపి నుంచి పెద్ద సంఖ్యలో టిడిపిలోకి చేరికలతో క్యాడర్ తో పాటు పార్టీకీ పూర్వవైభవం, జోష్ నింపాయి. వైఎస్ఆర్సీపి నేత దేవర్ల చంద్రశేఖర్ రెడ్డి(దిల్మాంగే)తో పాటు పలు కుటుంబాలు, యువత టిడిపి కండువా ధరించారు. వీరిని కడప పోలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసులు రెడ్డి, ఇంఛార్జీ బిటెక్ రవి స్వాగతం పలికారు. అంతకు ముందు దిల్మాంగే అనుచ రులు, అభిమానులు బైక్ ర్యాలీ చేపట్టారు. అలాగే స్థానిక జడ్పీ బాలుర పాఠశాల నుంచి పూల వర్షం, డీజేలతో రోడ్డు షో నిర్వహించారు.



అడుగడుగున పూలవర్షం కురిపిస్తూ నాయకులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఇద్దరు సీఎంలు గా పరిపాలించిన ఈ నియోజకవర్గంలో త్రాగు, సాగునీరును అందించలేక పోయారన్నారు. పైడిపాళెం, చిత్రావతి రిజర్వా యర్ లను పూర్తి చేసి, నీళ్లు ఇచ్చిన ఘనత సిఎం చంద్రబాబు ది అని అన్నారు. రాష్ట్రంలో స్థిరమైన, సుస్థిరమైన పాలన కొనసాగుతుందని, రాష్ట్రాన్ని అప్పుల్లోంచి గట్టెక్కించేదానికీ వస్తున్న పెట్టుబడులను చూసి రాష్ట్ర ప్రజలు చంద్రబాబు కూటమి ప్రభుత్వాన్ని ఇంకా పదేహేను ఏళ్లు ఉండాలని కోరుతున్నారన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపిని ఖాళీ చేసి, టిడిపి కూటమి సుస్థిరమైన పాలన తీసుకొచ్చేందుకు మీ అందరి సహకారంతో ముందుకు వెళ్తామన్నారు. అనంతరం నియోజకవర్గ ఇంచార్జీ బిటెక్ రవి మాట్లాడుతూ నియోజకవర్గాన్ని ప్రత్యేక దృష్టి సారించి తాగు, సాగునీరు సమస్య తలెత్తకుండా శాస్వత పరిష్కారానికి చర్యలు తీసుకొంటామని, ఆ దిశగా ముఖ్య మంత్రి చేతుల మీదుగా వీటిని ప్రారంభిస్తామన్నారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, నియోజ కవర్గ పర్యటన ఉందని, ప్రతి ఒక్కరూ కలిసి కట్టుగా, పార్టీలకు అతీతంగా అందరూ అభివృద్ధి, ప్రగతి వైపు అడుగులు వేద్దామన్నారు. ఈ ప్రాంతంలో ఏమి అవసరమో దీనిపై ప్రత్యేక చొరవ చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పార్థసారధి రెడ్డి, తుంగభద్ర హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, మండల కన్వీనర్ రామముని రెడ్టి, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ జగన్నాథ రెడ్డి, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు బాలస్వామి రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు వీరభద్ర, పట్టణ అధ్యక్షుడు వేమకుమార్, శ్రీ లక్ష్మి వృషభాచలేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్ పివి. రమణ, టిఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు యాసిన్, క్లస్టర్ ఇంచార్జి మహమ్మద్, వేణుగోపాల్ రెడ్డి, డక్కా రమేష్, శివ, బాబు, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.




Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1220.cell:9502116677.